# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 304 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 18-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





క్రీడా ఆణిముత్యాలను గౌరవించడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది: నారా భువనేశ్వరి



శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది

---

బ్యాంకులు 6 శాతం వడ్డీకి ఇస్తామంటే.. ప్రైవేటుగా

## 9.3 శాతం వడ్డీకి తెస్తారా?



❖ఏపీలో కమీషన్ల కోసమే ప్రైవేటు అప్పులు

❖ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చెప్పారు.

❖ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వ తీరును, కేంద్రం చూసీచూడనట్లు వ్యవహరించడాన్ని ఎండగట్టారు.

ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మిగతా 2లో

---

18 నెలలుగా ఏపీలో మ్యాజిక్ జరుగుతోంది...ఆ రహస్యం ఏంటని

## సీఎంలు అడుగుతున్నారు

**శ్రీచరణికి రూ.2.5 కోట్ల బహుమతి**

**భోగాపురం వద్ద జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు**

**దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి వాజ్ పేయి**

**విజన్ ఉన్న నేతలను విజన్ లేనివారు ఎగతాళి చేస్తారు**

ప్రపంచ ఏవియేషన్ వర్క్ ఫోర్స్‌లో 25% తెలుగువారే ఉండాలన్నదే లక్ష్యం

ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్, జీపీఎస్‌గా పనిచేస్తున్నామని వ్యాఖ్య

ఉచితంగా 136 ఎకరాలు అందించిన మాన్సాస్ ట్రస్ట్

తనకు స్ఫూర్తినిచ్చిన నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయినే అని వెల్లడి

తెలుగు జాతి అటల్ జీకి ఎప్పటికీ రుణపడి ఉంటుందని ఉద్ఘాటన

వాజ్ పేయి మార్గంలోనే ప్రధాని మోదీ పాలన సాగుతోందన్న లోకేశ్

మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది.

ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది.

మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన మిగతా 2లో




---

స్విమ్స్ లో పనులు వేగవంతం

## చేయాలని నిర్ణయించాం



▶▶స్విమ్స్ లో పనులను వేగవంతం చేయాలని నిర్ణయించామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

▶▶తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి ఆవరణలో నూతన భవనాలకు ఆయన బుధవారం ప్రారంభించారు.

▶▶రూ. 10.65 కోట్ల నిర్మించన కేంద్రీయ ఔషధ గిడ్డంగి రూ. 4.40 కోట్లతో నిర్మించిన రోగుల సాయకుల వసతిని ఆయన అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగతా 2లో

---

## మరో 7 దేశాలపై అమెరికా పూర్తి నిషేధం.. జాబితాలో పాలస్తీనియన్లు



15 దేశాలపై పాక్షికంగా ప్రయాణ ఆంక్షలు

నిషేధిత దేశాల జాబితా 39కి పెంపు

జాతీయ భద్రత, వీసా ఉల్లంఘనలే కారణమన్న వైట్‌హౌస్

అమెరికా తన ప్రయాణ ఆంక్షల జాబితాను మరింత విస్తరించింది. జాతీయ భద్రత, వీసా నిబంధనల ఉల్లంఘనలను కారణంగా చూపుతూ మరో 7 దేశాలతో పాటు, పాలస్తీనియన్లపై పూర్తిస్థాయి ప్రయాణ నిషేధం విధించింది. మిగతా 2లో

---

## నాటోలో ఉక్రెయిన్ చేరికకు రష్యా ఓకే!

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెర దించే ప్రయత్నాల్లో అతి పెద్ద ముందడుగు. అమెరికా, యూరప్ దేశాలతో కుడిన నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరికను అనుమతించే విషయమై యోచిస్తున్నట్టు రష్యా పేర్కొంది.



బెర్లిన్: రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెర దించే ప్రయత్నాల్లో అతి పెద్ద ముందడుగు. అమెరికా, యూరప్ దేశాలతో కుడిన నాటో కూటమిలో మిగతా 2లో

---

### సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీ వాయిదా




❇బుధవారం తో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి.

❇తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది.

❇కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల మిగతా 2లో

---

విద్యపై చేస్తున్న వ్యయాన్ని అభివృద్ధికి చేస్తున్న

## పెట్టుబడిగా భావించాలి

**విద్యకు ఇవ్వండి మినహాయింపు**

**నవోదయ, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుపై నివేదన**

**రైజింగ్ విజన్ డాక్యుమెంట్ అందజేత**

**ఐఐఎం మంజూరు చేయండి**

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

విద్యాభివృద్ధి రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వండి

విద్యారంగం సమగ్రాభివృద్ధికి రూ. 30 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడి

రేవంత్ విద్యారంగంపై పెడుతున్న శ్రద్ధకు కేంద్ర మంత్రి ప్రశంసలు

రాష్ట్రానికి ఐఐఎం మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రిని కోరిన సీఎం

తెలంగాణ విద్యారంగ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో విద్యారంగం సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.30 వేల కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు.

ఈ నిధుల సమీకరణకు తాము ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీవీ)ను ఏర్పాటు చేయనున్నామని, దాని ద్వారా సేకరించే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు.



‘5 నుంచి 12 తరగతుల వరకు ఉండే ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో 2,560 మంది విద్యార్థులు ఉంటారు. మొత్తం 105 పాఠశాలల్లో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యాహబ్‌లుగా ఉండటంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది.

తెలిపారు.

తెలంగాణ విద్యారంగ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యారంగం సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.30 వేల కోట్లు వెచ్చించనున్నట్లు ఈ నిధుల సమీకరణకు తాము ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీవీ)ను ఏర్పాటు చేయనున్నామని, దాని ద్వారా సేకరించే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మిగతా 2లో

---

## వాళ్లు మెంటలోళ్లు..!

ప్రధానితో ఎంపీల మీటింగ్ వివరాలు

లీక్ చేసిన వారిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం

వాళ్లెవరో చెబితే చర్యలు తీసుకుంటాం

ప్రధాని మోదీతో చర్చించిన విషయాలు లీక్ కావడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తీ వ్రంగా మండిపడ్డారు. ఆ అంశాలు బయటకు చెప్పిన వాళ్లు మెంటలోళ్లు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



ప్రధాని మోదీతో చర్చించిన విషయాలు లీక్ కావడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తీ వ్రంగా మండిపడ్డారు. ఆ అంశాలు బయటకు చెప్పిన వాళ్లు మెంటలోళు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో తన నివాసంలో విలేకరులతో సమావేశం అనంతరం కిషన్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల పార్లమెంట్‌లో ప్రధాని తెలంగాణ బీజేపీ ఎంపీలతో జరిగిన సమావేశం, మిగతా 2లో

---

### మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు



⌘గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం

⌘రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య

⌘ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) మిగతా 2లో

---

4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ

## రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేశాం

**అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ల పాత్ర కీలకం**

రాష్ట్ర అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ల పాత్ర ఎంతో కీలకమని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారు చూపుతున్న చొరవ అభినందనీయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పాల్గొని కీలక ప్రసంగం చేశారు.



రాష్ట్ర అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ల పాత్ర ఎంతో కీలకమని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారు చూపుతున్న చొరవ అభినందనీయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.అమరావతిలో మిగతా 2లో

---

చంద్రబాబు ప్రభుత్వం

## స్వామివారికి తీరని ద్రోహం చేసింది

**టీటీడీ భూమి ఒబెరాయ్ గ్రూప్ కట్టబెట్టడం దారుణం**

లీజు మాఫీ చేసి ప్రైవేటు సంస్థకు దోచిపెట్టారని ఆరోపణ

ఎర్రచందనం చెట్లను మాయం చేశారని విమర్శ

కూటమి ప్రభుత్వంపైనా, టీటీడీ ఛైర్మన్ పైనా వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

ఇది పరకామణి దొంగతనం కన్నా వంద రెట్లు పెద్దదని ఆరోపించారు.



కూటమి ప్రభుత్వంపైనా, టీటీడీ ఛైర్మన్ పైనా వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తిరుపతిలో అత్యంత విలువైన రూ.3 వేల కోట్ల టీటీడీ భూమిని ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి మిగతా 2లో

అఖండ భూమి

గురువారం 18-12-2025

## మరో 7 దేశాలపై అమెరికా పూర్తి నిషేధం.. జాబితాలో పాలస్తీనియన్లు

మరో 15 దేశాలపై పాక్షిక ఆంక్షలు విధిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం కీలక ప్రకటనపై సంతకం చేశారు. ఈ కొత్త నిబంధనలు జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి.ఈ తాజా నిర్ణయంతో అమెరికా ప్రయాణ ఆంక్షలు విధించిన దేశాల సంఖ్య మొత్తం 39కి చేరింది. కొత్తగా పూర్తి నిషేధం ఎదుర్కొంటున్న దేశాల్లో బుర్కినా ఫాసో, మాలి, నైగర్, దక్షిణ సూడాన్, సిరియా ఉన్నాయి. వీటితో పాటు పాలస్తీనా అథారిటీ జారీ చేసిన ప్రయాణ పత్రాలు ఉన్నవారిని కూడా ఈ జాబితాలో చేర్చారు. గతంలో పాక్షిక ఆంక్షలు ఎదుర్కొన్న లావోస్, సియెర్రా లియోన్‌లపై ఇప్పుడు పూర్తి నిషేధం విధించారు.ఇటీవల వాషింగ్టన్ డీసీలో ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులను ఆఫ్ఘన్ జాతీయుడు హత్య చేయడం, సిరియాలో ఇస్లామిక్ స్టేట్ జరిపిన దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులు, ఒక పౌర ఉద్యోగి మరణించడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్ సర్కార్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వలస విధానాలను కఠినతరం చేయాలనే తమ వాదనకు ఈ ఘటనలు బలం చేకూర్చాయని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది.ఇక పాక్షిక ఆంక్షలు విధించిన 15 దేశాల జాబితాలో అంగోలా, నైజీరియా, సెనగల్, టాంజానియా, జింబాబ్వే వంటి దేశాలు ఉన్నాయి. క్రియాశీల ఉగ్రవాద ముప్పు, అంతర్గత ఘర్షణలు, వీసా గడువు ముగిసినా దేశం విడిచి వెళ్లని వారి సంఖ్య ఎక్కువగా ఉండటం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. అయితే, ఇప్పటికే చట్టబద్ధంగా అమెరికాలో నివసిస్తున్న వారికి, వీసాలు కలిగి ఉన్నవారికి, దౌత్యవేత్తలకు ఈ నిబంధనలు నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది.

## నాటోలో ఉక్రెయిన్ చేరికకు రష్యా ఓకే!

ఉక్రెయిన్ చేరికను అనుమతించే విషయమై యోచిస్తున్నట్లు రష్యా పేర్కొంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో జర్మనీలో చర్చలు జరుపుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూతల బృందం సోమవారం ఈ మేరకు పేర్కొంది. రష్యా వర్గాల నుంచి తమకు ఈ మేరకు వర్తమానం వచ్చినట్లు తెలిపింది. నాటోలో ఉక్రెయిన్ చేరికను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆది నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండటం తెలిసిందే. అలాంటి ప్రయత్నం చేస్తే మొత్తం యూరప్ నే తమ శత్రువుగా భావించి వారితో నేరుగా యుద్ధానికి దిగాల్సి వస్తుందని కూడా ఆయన హెచ్చరించారు. మరోవైపు, అమెరికా, యూరప్ దేశాలు ఉక్రెయిన్ భద్రతకు కట్టుబడినట్లు హామీనిస్తే నాటోలో చేరిక డిమాండ్ ను శాశ్వతంగా వదులుకుంటామని జెలెన్ స్కీ ఆదివారమే ప్రకటించారు కూడా. ఈ నేపథ్యంలో ఈ విషయమై రష్యా వైఖరి ఇలా అనూహ్యంగా మారడం విశేషం!

## సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీ వాయిదా

బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22వ వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు అసలు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు.ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

## బ్యాంకులు 6 శాతం వడ్డీకి ఇస్తామంటే.. ప్రైవేటుగా 9.3 శాతం వడ్డీకి తెస్తారా?

వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చెప్పారు. లోక్‌సభలో అనుబంధ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వ తీరును, కేంద్రం చూసీచూడనట్లు వ్యవహరించడాన్ని ఎండగట్టారు. బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని ముందుకొస్తున్నా.. కమీషన్ల కక్కుర్తితో అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పులు తెస్తున్నారని చెప్పారు.ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా తెచ్చే ఈ అప్పులకు ఏకంగా రాష్ట్ర ఖజానా (కన్సాలిడేటెడ్ ఫండ్) నుంచే నేరుగా చెల్లింపులు చేసేలా ఒప్పందాలు చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రూ.3.32 లక్షల కోట్లు అప్పు చేస్తే.. ఈ ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే విచ్చలవిడిగా అప్పులు చేస్తోందని మండిపడ్డారు. గతంలో అప్పుల వృద్ధి రేటు (సీఏజీఆర్) 13.5 శాతంగా ఉంటే, ప్రస్తుతం అది దేశంలోనే అత్యధికంగా 22 శాతానికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు.రూ.150 కోట్ల కమీషన్: ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, బేవరేజెస్ కార్పొరేషన్ల పేరుతో ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక వడ్డీలకు (9.3 శాతం) నిధులు సమీకరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వరంగ బ్యాంకులు 6 శాతానికే రుణాలు ఇస్తుంటే.. ప్రైవేటు వ్యక్తుల వద్ద ఎందుకు అప్పులు చేస్తున్నారని ప్రశ్నించారు. కేవలం 1.5 శాతం బ్రోకరేజ్ కమీషన్ కోసమే ఈ దందా నడుస్తోందని, దాదాపు రూ.150 కోట్ల ప్రజాధనాన్ని కమీషన్ల రూపంలో దోచుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై కేంద్రం పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.అంతేగాక ప్రైవేటు వ్యక్తుల నుంచి తెచ్చే అప్పులకు గ్యారెంటీగా రాష్ట్ర కన్సాలిడేటెడ్ ఫండ్‌ను చూపించడం, ప్రభుత్వ అనుమతి లేకుండానే అందులోంచి డబ్బులు డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించడం దుర్మార్గమని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల అప్పులను కూడా రాష్ట్ర అప్పులుగానే పరిగణిస్తామని లేఖలు రాసిన కేంద్ర ఆర్థికశాఖ.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు.ఇప్పుడు నిబంధనలు మారాయా? లేక కూటమి ప్రభుత్వానికి ఒక న్యాయం, మాకో న్యాయమా?.. అని ప్రశ్నించారు. మరోవైపు రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కూలీలకు గత ఏడు నెలలుగా డబ్బులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## స్విమ్స్ లో పనులు వేగవంతం చేయాలని నిర్ణయించాం

స్విమ్స్ లో పనులను వేగవంతం చేయాలని నిర్ణయించామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి ఆవరణలో నూతన భవనాలకు ఆయన బుధవారం ప్రారంభించారు.రూ.10.65 కోట్ల నిర్మించన కేంద్రీయ ఔషధ గిడ్డంగి రూ.4.40 కోట్లతో నిర్మించిన రోగుల సాయకుల వసతిని ఆయన అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ స్విమ్స్ ను అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నారన్నారు. సీఎం ఆదేశాలతో స్విమ్స్ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన గుత్తేదారులపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయన్నారు. తిరుపతి బర్డ్ హాస్పిటల్లో వసతులు సరిగ్గా లేవని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. అందులో ఎటువంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు.అదే విధంగా సిల్వర్ మాక్స్ సంస్థ టీటీడీకి బ్లేడులు విరాళంగా ఇచ్చిందన్నారు. హైదరాబాద్ కు చెందిన సంస్థ ఏడాదికి సరిపడ బ్లేడ్లను అందించిందన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో సిల్వర్ మాక్స్ సంస్థ డైరెక్టర్ శ్రీధర్ వాటిని అందజేశారన్నారు. కల్యాణకట్టలో రోజుకు సుమారు 40వేల బ్లేడులు వాడుతున్నామని వెల్లడించారు. ఏడాదికి సరిపడ బ్లేడులను విరాళంగా ఇచ్చిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. సిల్వర్ మాక్స్ సంస్థ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఎవరి వద్దా లేని విధంగా సింగిల్ బ్లేడ్ ను తాము తీసుకొచ్చామని తెలిపారు.

## క్రీడా ఆణిముత్యాలను గౌరవించడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది: నారా భువనేశ్వరి

మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన క్రికెటర్ శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలవడంపై సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇవాళ మంత్రి నారా లోకేశ్ తెలుగు క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల చెక్ అందించారు. దీనిపై నారా భువనేశ్వరి స్పందించారు. క్రీడల్లో రాణిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఆమె ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆమె, "రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ ముందుంటుంది. శ్రీచరణికి ప్రభుత్వం అందిస్తున్న ఈ గుర్తింపు, మద్దతు హర్షణీయం. ఇలాంటి ప్రోత్సాహకాలు భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయి" అని పేర్కొన్నారు.కష్టపడి రాణించే క్రీడాకారులకు ప్రభుత్వం అండగా నిలవడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని అభిప్రాయపడ్డారు. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గొప్ప విజయాలు సాధించాలని నారా భువనేశ్వరి ఆకాంక్షించారు.

## శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది

శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు హైదరాబాద్ కు చేరుకున్నారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది.

## విద్యపై చేస్తున్న వ్యయాన్ని అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలి

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు. నిర్మలా సీతారామన్‌తో పార్లమెంట్ ఆవరణలోని ఆమె చాంబర్‌లో రేవంత్‌రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ప్రాధాన్యతను రేవంత్ వివరించారు. '5 నుంచి 12 తరగతుల వరకు ఉండే ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో 2,560 మంది విద్యార్థులు ఉంటారు. మొత్తం 105 పాఠశాలల్లో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యాహబ్‌లుగా ఉండటంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. అత్యాధునిక వసతులు, లేరేటరీలు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుంది. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నాం'అని రేవంత్ కేంద్రమంత్రికి వివరించారు. విద్యారంగంపై తమ ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని విజ్ఞప్తి చేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, విద్యారంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపుతున్న చొరవను నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల మోడల్ బాగుందన్న కేంద్ర మంత్రి.. ఎస్పీసీకి సంబంధించిన వివరాలను అందజేయాలని సూచించారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) విద్యాసంస్థను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్ ఆవరణలోని ఆయన చాంబర్‌లో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ లోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. 'ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించాం. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉంది. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేస్తే.. అవసరమైన వసతుల కల్పనకు మేం సిద్ధంగా ఉన్నాం. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీతోపాటు అనుకూల వాతావరణం ఉంది'అని ధర్మేంద్ర ప్రధాన్‌కు వివరించారు. పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని రేవంత్ కోరారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలుబీ హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలాలు, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం చెప్పారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీతోనూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఇటీవల ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్%-%2047 విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందజేశారు. ప్రజాపాలనలో రెండేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సోనియా ఆకాంక్షించారు.

## 18 నెలలుగా ఏపీలో మ్యాజిక్ జరుగుతోంది...ఆ రహస్యం ఏంటని సీఎంలు అడుగుతున్నారు

శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే.రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఒక చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని, భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలోని వర్క్ ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో జీఎంఆర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మంత్రి లోకేశ్ సమక్షంలో జరిగింది. భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని అభివృద్ధి చేయనున్నారు.ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీలో 18 నెలలుగా ఏదో మ్యాజిక్ జరుగుతోందని, దాని రహస్యం ఏంటని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అడుగుతున్నారు. వారికి నేను చెప్పిన సమాధానం ఒక్కటే. మా దగ్గర మిస్సైల్స్, జీపీఎస్ ఉన్నాయి. అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతిరాజు వంటి అనుభవజ్ఞులైన పెద్దలు మాకు జీపీఎస్‌లా మార్గనిర్దేశం చేస్తుంటే, రామ్మోహన్ నాయుడు, అదితి గజపతిరాజు వంటి యువ నాయకులం మిస్సైల్స్‌లా దూసుకుపోతున్నాం. మేం చరిత్ర సృష్టిస్తున్నాం" అని అన్నారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు.

ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ జీఎంఆర్ అధినేత

జీఎంఆర్ సంస్థల అధినేతను 'ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ'గా అభివర్ణించిన లోకేశ్, ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. "శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు అవసరమా అని ఆనాడు కొందరు ఎగతాళి చేశారు. కానీ చంద్రబాబు గారి దూరదృష్టి వల్లే నేడు హైదరాబాద్‌కు రెండో విమానాశ్రయం అవసరం లేకుండా పోయింది. ఆ ఎయిర్‌పోర్ట్ తెలంగాణ జీడీపీలో 12 శాతం వాటాను అందిస్తోంది. విజన్ ఉన్న నాయకులను, విజన్ లేని వారు ఎప్పుడూ ఎగతాళి చేస్తారు" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

మాన్సాస్ ట్రస్ట్ గొప్ప మనసు

ఈ ప్రాజెక్టుకు మాన్సాస్ ట్రస్ట్ ఉచితంగా భూమిని అందించడాన్ని లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాన్సాస్ భూముల మ్యాప్‌తో ముందుకు వచ్చారు. ప్రపంచ స్థాయి సంస్థ వస్తే ఉచితంగా భూమి ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం రూపాయి అయినా తీసుకోవాలని నేను సూచించినా, వారు అంగీకరించలేదు. తమ రక్తంలోనే ఏవియేషన్ ఉందని, సంస్థకు మాన్సాస్ పేరు పెడితే చాలని గొప్ప మనసు చాటుకున్నారు. పూసపాటి వంశీయులు వేలాది ఎకరాలను ప్రజల కోసం దానం చేసిన గొప్ప చరిత్ర వారిది" అని అశోక్ గజపతిరాజు, అదితిలకు కృతజ్ఞతలు తెలిపారు.కూటమి ప్రభుత్వం 'ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' విధానంతో పనిచేస్తుందని లోకేశ్ పునరుద్ఘాటించారు. "చైనా తరహాలో క్లస్టర్ ఆధారిత అభివృద్ధి నమూనాను ఏపీలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా క్లస్టర్లను అభివృద్ధి చేసి, విద్యను పరిశ్రమలతో అనుసంధానిస్తాం. తద్వారా రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం" అని వివరించారు. 99 పైసలకే భూములు ఇవ్వడం వల్లే విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు వచ్చాయని, రాబోయే 100 రోజుల్లో మరో రెండు పెద్ద ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు.

## 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేశాం

జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సాధించిన ప్రగతిని వివరిస్తూ.. సుమారు 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేశామని వెల్లడించారు. అలాగే నీటి సంరక్షణలో భాగంగా లక్ష్యానికి అనుగుణంగా 1.20 లక్షల ఫాం పాండ్స్ (పంటకుంటలు) తవ్వడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా సుమారు 4,330 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో నేరుగా లబ్ధిదారులకు చెల్లించామని అన్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలు కేవలం నిధుల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధి సాధించేలా రెవెన్యూ ఆర్జన మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లకు సూచించారు. గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధిని విస్మరించకూడదని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన జిల్లాలు కూడా ముందడుగు వేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ప్రజల మానప్రాణాల సంరక్షణకు, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కొత్తగా ఎంపికైన 6,100 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు పవన్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి తరతమ భేదాలకు తావుండదని, కొత్త కానిస్టేబుళ్లు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పవన్ తన తండ్రిని గుర్తుచేసుకుంటూ భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. "నా తండ్రి కూడా కానిస్టేబుల్‌గానే ఉద్యోగ జీవితం ప్రారంభించారు. పనిలో నిబద్ధత, ఎదగాలన్న బలమైన కాంక్షతో ప్రమోషన్లు పొంది ఏఎస్ఐ స్థాయికి చేరుకున్నారు. ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మాకు జీవితాన్నిచ్చారు, చదివించారు. ఆయన విలువలతో కూడిన ప్రస్థానమే మాకు స్ఫూర్తి. మీలా ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభమైన మా నాన్నగారు ఇచ్చిన స్ఫూర్తే నన్ను ఈరోజు మీ ముందు నిలబెట్టింది" అని తెలిపారు. కానిస్టేబుళ్లే పోలీస్ శాఖకు మూల స్తంభాలని, వారి ధైర్యమే శాఖకు జీవమని కొనియాడారు.రాష్ట్ర ఆర్థికాభివృద్ధి శాంతిభద్రతలతోనే ముడిపడి ఉందని పవన్ కల్యాణ్ అన్నారు. "ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తమ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి పటిష్ఠమైన శాంతిభద్రతలే కారణమని చెప్పారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చెప్పేది కూడా ఇదే. శాంతిభద్రతలు కల్పించడంలో మీరే కీలక పాత్ర పోషించాలి" అని సూచించారు. పోలీసులు ధరించే ఖాకీ చొక్కా సమాజానికి రక్షణ కవచం లాంటిదని, దాని గౌరవాన్ని కాపాడాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని పవన్ విమర్శించారు. క్రికెట్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ వంటివి గ్రామ స్థాయికి చేరాయని, సైబర్ మోసాలు పెరిగిపోయి అమాయకులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటిత నేరాల నియంత్రణపై కొత్త కానిస్టేబుళ్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల కొన్ని తీవ్రవాద జాడలు కూడా బయటపడుతున్నాయని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.2022లో నోటిఫికేషన్ ఇచ్చి, న్యాయపరమైన చిక్కులు వస్తే గత ప్రభుత్వం పట్టించుకోలేదని, దీనివల్ల అర్హత సాధించిన అభ్యర్థులు మూడేళ్ల విలువైన సమయాన్ని కోల్పోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, హోంమంత్రి వంగలపూడి అనిత పట్టుదలతో న్యాయపరమైన అడ్డంకులను తొలగించి, నియామక ప్రక్రియను వేగంగా పూర్తి చేశామని తెలిపారు. "మీరు ప్రజలకు అండగా ఉండండి, మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. ఈసారి ఎంపికైన వారిలో 4051 మంది ఉన్నత విద్యావంతులు, 810 మంది సాంకేతిక కోర్సులు పూర్తి చేసిన వారు ఉన్నారని, వారి నైపుణ్యాన్ని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించాలని సూచించారు. ఎంపికైన 5,757 మందిలో 1,062 మంది మహిళలు ఉండటం సంతోషకరమని అన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం స్వామివారికి తీరని ద్రోహం చేసిందన్న భూమన

కట్టబెట్టి, శ్రీ వేంకటేశ్వర స్వామికి తీరని ద్రోహం చేశారని ఆయన విమర్శించారు. ఇది పరకామణి దొంగతనం కన్నా వంద రెట్లు పెద్దదని ఆరోపించారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వంద గదుల హోటల్ కోసం అలిపిరి రోడ్డులోని అత్యంత విలువైన భూమిని ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పర్యాటక శాఖ భూమికి బదులుగా టీటీడీ భూమిని బదిలీ చేయడమే కాకుండా, లీజును కూడా మాఫీ చేసి చంద్రబాబు ప్రైవేటు సంస్థకు దోచిపెట్టారని ఆరోపించారు. ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ, అది ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్)లో కనిపించకుండా ఎందుకు దాస్తున్నారని భూమన నిలదీశారు. దీని వెనుక వేల కోట్ల అవినీతి దాగి ఉందని, చంద్రబాబు, పవన్ కలిసి ఈ భూమిని ప్రైవేటు సంస్థకు అప్పగించారని విమర్శించారు.టీటీడీ భూములను ప్రైవేటుపరం చేయడాన్ని స్వాములు, పీఠాధిపతులు, మఠాధిపతులు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన కోరారు. తిరుమల భక్తులను చంద్రబాబు ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోందని భూమన కరుణాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికి మాయం చేశారని ఆరోపించారు. ఈ అక్రమంపై అటవీశాఖ మంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదని భూమన ప్రశ్నించారు. టూరిజం భూమి తీసుకొని టీటీడీ ఆ భూమిని ఒబెరాయ్ గ్రూప్ కు కట్టబెట్టడం దారుణం అని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణకార రెడ్డి ఆరోపించారు.కేటాయింపు జరిగిన భూమిని సందర్శించిన ఆయన మాట్లాడుతూ.. అలిపిరికి అతి సమీపంలో భూములను కేటాయించడం జరిగిందన్నారు. డిసెంబర్ 11న క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొని.. అత్యంత వేగంగా 13న జీవో జారీ చేశారన్నారు. టూరిజం స్థలానికి ఎకరం 90 లక్షల రూపాయల విలువ ఉందన్నారు. గజం రూ.49 వేలు, ఎకరాకు 26కోట్ల రూపాయలు విలువ చేసే 20 ఎకరాలు రూ.460 కోట్ల విలువైన భూములను ఒబెరాయ్ గ్రూప్ కు టీటీడీ దోచిపెట్టిందన విమర్శించారు. బహిరంగ మార్కెట్లో వాటి విలువ రూ.3వేల కోట్లకు పైగానే ఉంటుందన్నారు. కోహినూరు వజ్రం కంటే టీటీడీ స్థలానిక విలువ ఎక్కువన్నారు. దానిన వెల కట్టలేమని భూమన స్పష్టం చేశారు. టూరిజం శాఖ నుంచి టీటీడీ కేవలం రేరీ.18 కోట్లకే స్థలాన్ని తీసుకుందని పేర్కొన్నారు.ఒబెరాయ్ హోటల్ లీజు డీన్ మనీని ఎందుకు మాఫీ చేశారని ప్రశ్నించారు. దాని వల్ల భగవంతుడికి ఇచ్చిన ఇనామ్ భూమి ప్రైవేట్ వ్యక్తులపరమైందని తెలిపారు. శంకరయ్య సులేమాన్ అయినట్లు, ఒబెరాయ్ ముంతాజ్ హోటల్ స్వర గా మారిందన టద్దేవా చేశారు. మూడు వేల కోట్ల విలువైన భూమిని ఒబెరాయ్ గ్రూప్ కు తక్కువ ధరకే కట్టబెట్టారని ఆరోపించారు. 13న జీఓ జారీ చేస్తే ఇప్పటి వరకు అది ఆన్లైన్ కాకపోవడంపై అనుమానాలను వ్యక్తం చేశారు. భూమిని డిసెంబర్ 5న రిజిస్ట్రేషన్ చేశారని.. అది కూడా ఆన్లైన్ లో చూపించడం లేదన్నారు. ఒబెరాయ్ గ్రూప్ కు కేటాయించిన భూమిలో ఎర్ర చందనం చెట్లు ఉన్న విషయాన్ని తాను స్వయంగా పరిశీలించానని వెల్లడించారు.100 రూమ్స్ తో ఒబెరాయ్ హోటల్ నిర్మిస్తే 1500ల మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం ప్రజలకు చెప్తోందన్నారు. అది ఎలా సాధ్యమో తనకు తెలియడం లేదన్నారు. కేవలం హోటల్ పేరు మార్చి అనుమతులు మంజూరు చేయడాన్ని తప్పుబట్టారు. పరకామణి దోపిడీ కంటే అతిపెద్ద దోపిడీగా అభివర్ణించారు. ప్రైవేట్ హోటల్స్ కు టీటీడీ స్థలం దారాదత్తం చేయడం దారుణమని తెలిపారు. దాని వల్ల టీటీడీకి రూపాయి లాభం లేదని విమర్శల వర్షం కురిపించారు. ఎవరికి మేలు చేయడానికి రూ.2 కోట్ల బిల్డింగ్ ఫీజు సర్దుబాటు చేశారని, 26 కోట్ల స్టాంప్ డ్యూటీ మాఫీ చేశారని ప్రశ్నించారు.

## వాళ్లు మెంటలోళ్లు..!

అక్కడ చర్చించిన అంశాలు బయటకు రావడం చర్చకు వచ్చింది. దీనిపై కిషన్‌రెడ్డి స్పందిస్తూ.. 'అక్కడ జరిగింది వేరు.. మీడియాలో వచ్చింది వేరు. పార్టీని, సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేయడం తదితర అంశాలపై ప్రధాని పలు సూచనలు చేశారు. అక్కడ చర్చించిన విషయాలు బయటకు చెప్పొద్దని ప్రధాని స్వయంగా ఆదేశించారు. అయినా.. ఎవరో మెంటలోళ్లు అక్కడ జరిగింది వేరైతే మీకు చెప్పింది వేరు. వాళ్లెవరో చెబితే చర్యలు తీసుకుంటాం' అని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ ఉండటం దురదృష్టకరం: మోదీపై ఏఐసీసీ అగ్రనేత రా హుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఢి ల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో కాంగ్రెస్ నిర్వహించిన ఓట్‌చోర్‌గద్దీ ఛోడ్ మహాధర్నాలో ప్రధానిపై రాహుల్ తీవ్ర వ్యా ఖ్యలు చేయడం సరికాదు. ప్రధాని స్థాయిని తగ్గించేలా రా హుల్ వ్యాఖ్యలున్నాయి. రాహుల్ లాంటి ప్రతిపక్ష నేత మన కు ఉండటం దురదృష్టకరం' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై చర్చించా...

'తెలంగాణలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సోమవారం చర్చించాను. 42 రైల్వేస్టేషన్ల పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయడంపై చర్చించాం. రూ. 400కోట్లతో హైదరాబాద్ నుంచి యాదగి రిగుట్ట వరకు పొడిగించాల్సిన ఎంఎంటీఎస్ రెండో దశపైనా మాట్లాడాం. కొమురవెల్లి మల్లన్న రైల్వేస్టేషన్ నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని కోరాను' అని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఓటు చోరీ సభలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అనైతికమని, ప్రధానమంత్రి స్థాయిని తగ్గించే విధంగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండటం దేశానికి దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.తెలంగాణ బీజేపీ ఎంపీలతో ప్రధానమంత్రి సమావేశం జరిగిన విషయాన్ని కిషన్ రెడ్డి వివరించారు. ఆ సమావేశం మర్యాదపూర్వక భేటీ అని, అన్ని రాష్ట్రాల ఎంపీలను పిలిచినట్లే తెలంగాణ ఎంపీలను కూడా పిలిచారని తెలిపారు. పార్టీని బలోపేతం చేయాలని, సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా ఉండాలని ప్రధానమంత్రి సూచించారని చెప్పారు.ప్రధానితో జరిగిన సమావేశ వివరాలను బయట పెట్టడం మంచిది కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మీటింగ్ వివరాలు ఎవరైనా లీక్ చేస్తారా? లీక్ చేసినోడు మెంటలోడు. ఎవరో తెలిస్తే వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అంతర్గత విషయాలను బయటకు చెప్పడం పార్టీ ఐకమత్యానికి విఘాతం కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష.




**అమరావతి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్) :**

**ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...**

వాట్సప్ గవర్నెన్సు సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలి. డిజి వెరిఫై - ఏపీ ద్వారా ధృవపత్రాలను స్టోర్ చేసుకునే అవకాశం. ఏపీపీఎస్సీకి కూడా లింక్ చేశాం. గ్రామవార్డు సచివాలయాల ఉద్యోగులు, క్షేత్రస్థాయి ఉద్యోగుల పనితీరుపై సమీక్షించుకోండి. క్షేత్ర స్థాయిలో పాలనా యంత్రాంగం రోజు వారీ విధులకు హాజరు కావాల్సిందే... నిర్లక్ష్యం చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటాం. 4జి టవర్లు మారు మూల ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టు మార్చి నాటికి పూర్తి కావాలి. బీఎస్ఎన్ఎల్, జియో టవర్లను ఏర్పాటు చేసేందుకు కలెక్టర్లు సహకరించాలి. మారుమూల గ్రామాల్లో బ్యాండ్ విడ్త్ కనెక్టివిటీ త్వరితగతిన పూర్తి కావాలి. ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు ఆన్ లైన్ కోర్సులు అందిస్తున్నాం. ఇప్పటికే 4 లక్షల మందికి పైగా ఉద్యోగులకు సామర్థ్యం పెంపుదల కోసం కోర్సులను నిర్వహిస్తున్నాం. స్కిల్ డెవలప్మెంట్, కెపాసిటీ బిల్డింగ్ లో ఉద్యోగులకు మరిన్ని కోర్సులు అందుబాటులోకి తెస్తాం.

## ముగిసిన తొలి రోజు కలెక్టర్ల సమావేశం

### సంక్షేమ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష... జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి...



**అమరావతి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** సూపర్ సిక్స్, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి ఓ క్యాలెండర్ రూపొందించాలి. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలు సంతృప్తి చెందాలి. పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతోన్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయండి. హాస్టళ్లలో విద్యార్థులకు ఏం జరిగినా సస్పెండ్ చేస్తాం... ఆ తర్వాత మాట్లాడతాను. జిల్లా కలెక్టర్లు సంక్షేమ హాస్టళ్లలో నిద్రచేయాలి. విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయండి. రక్త హీనత సహా వేర్వేరు ఇబ్బందులు గుర్తించండి. 7,8,9,10, ఇంటర్ విద్యార్థులకు వారిలో ఒత్తిడిని తగ్గించేందుకు వీలుగా యోగా, ధ్యానం వంటి వాటిని అమలు చేయండి. పాఠశాలల్లో క్రీడలు తప్పనిసరి. రోజూ వారిని ఆడించేలా చర్యలు తీసుకోవాలి. గిరిజన విద్యార్థుల ఐఐటీ, ఎన్ఐటీలకు ఎంపికయ్యారు. సంక్షేమ శాఖల ద్వారా వెనుకబడిన విద్యార్థుల కెరీర్ ప్లానింగ్ చేస్తే విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. ఏజెన్సీలోని ఆర్గానిక్ ఉత్పత్తులను ఫుడ్ పార్కు ద్వారా ప్రాసెసింగ్ చేసి ఇతర మార్కెట్లకు తరలించేలా చూడండి. గిరిజన కార్పోరేషన్ ద్వారా కొన్ని హోటళ్లు కట్టి.. వాటి మెయింటెనెన్సును కార్పోరేట్లకు ఇస్తే పర్యాటకులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంటుంది. ప్రకృతితో మమేకం కావడానికి గిరిజన సంప్రదాయాలను చూసేందుకు పర్యాటకం పెరిగే అవకాశం. బ్రాహ్మణ కార్పోరేషన్ లోనూ మంచి ప్రయోగం చేశారు. ప్రభుత్వ నిధులతో పాటు కమ్యూనిటీ నిధులతో ఆదుకునే ప్రయత్నం చేశారు ఫార్మర్స్ ప్రోడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్ పెద్ద ఎత్తున జరగాలి. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో అటవీ, ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్, మార్కెటింగ్ కోసం 250 ఎకరాలను కేటాయిస్తాం... ఇది ఫుడ్ పార్కుగా అభివృద్ధి కావాలి. పీ4 కింద సంక్షేమ హాస్టళ్లను అడాప్ట్ చేసుకునే అంశాన్ని పరిశీలించండి.

## ఆళ్లగడ్డలో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెడ్ సామర్థ్యం పెంపు అవసరం

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి








**ఆళ్లగడ్డ(నంద్యాల), డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రజా ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఆళ్లగడ్డ పట్టణంలో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో ఆరు కోట్ల రూపాయలతో అధునాతన వైద్య పరికరాలతో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీమతి భూమా అఖిలప్రియతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 6 కోట్ల రూపాయలతో అధునాతన వైద్య పరికరాలతో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించామని... రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను సూచించారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా సుమారు 11 స్పెషలిస్టులకు సంబంధించిన వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. గతంలో కూడా ఈ ఆసుపత్రిలో నెలకు సుమారు 80 నుంచి 100 వరకు ప్రసవాలు జరిగేవని, ముఖ్యంగా సాధారణ కాన్పులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం 56 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీలు), 19 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్సీలు), 11 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 2 ఏరియా ఆసుపత్రులు ప్రజలకు సేవలందిస్తున్నాయని తెలిపారు. ఆధునిక జీవనశైలి కారణంగా అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెడ్ కెపాసిటీ పెంపు అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా వైద్య సదుపాయాలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా భువన నాగరాజు నియామకం



**మార్కాపురం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా భువన నాగరాజు ను నియమిస్తున్నట్లు రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %c% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలాలి శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు. భువన నాగరాజు మాట్లాడుతూ విద్యా పరమైన విషయాలపట్ల నాకు సమగ్ర అవగాహన ఉంది కాబట్టి మన రజక పేద విద్యార్థినిలకు అవసరమైన మేరకు సహాయపడాలి అనే మంచి ఉద్దేశంతో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ హైస్కూల్స్ లో చదువుతూ మంచి ప్రతిభ కలిగిన విద్యార్థినిలు , పేద విద్యార్థినిలు, తల్లి దండ్రులు లేని విద్యార్థినిలు వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని భువన నాగరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న రజక కమ్యూనిటీకి చెందిన విద్యార్థినిలకు వారికి అవసరమైన ఉచిత గైడెన్స్ నీ అందిస్తాను అని భువన నాగరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గా నాకు అవకాశం ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు భువన నాగరాజు తెలిపారు.

## సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కొనసాగుతోన్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం

### వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష







**అమరావతి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ప్రజంటేషన్లు ఇచ్చిన ఉన్నతాధికారులు

**ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...**

వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తాను. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలి..లక్ష్యాలను చేరుకోవాలి. గడచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగాం. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం. మొత్తం 17 వర్టికల్స్ లో మనం ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుంది. లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలి. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్ గా ఉండాలి. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకం. జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలి. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు ఫోకస్ చేయాల్సి ఇస్తున్నాం. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరుకు క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలి. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయండి. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లం. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరింది. దీన్ని తిరిగి గేరప్ చేయాలి... అగ్ర స్థానానికి చేరాలి. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగు అయ్యింది వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలి. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుంది. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలి. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలి. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉంది. రబీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలి. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలి హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నాం. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నాం. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి. ఏ ఒక్కరు వెనుకబడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుంది. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవల్ని వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోండి. దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలి. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలి. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకం. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్ ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడండి

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...**

విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలి. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నాం.

## జర్నలిస్టులంటే చులకనా..! నిర్లక్ష్యమా..?: ఏపీఐజేపీ అధ్యక్షులు యం.రాజా



**పల్నాడు డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఎంఆర్ఆర్ న్యూస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీఐజేపీ అధ్యక్షులు యం. రాజా మాట్లాడుతూ ... జర్నలిస్ట్ అక్రిడేషన్ పేరు వింటేనే విరక్తి కలిగించేలా పాలకుల పనితీరు మనసుని కలచి వేస్తుందని, నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని నిరంతరం కష్టపడే జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, ఎండనక వానదనక కలం శ్రామికుడిగా ఎన్నో ఈడిదుడుకులు ఎదుర్కొని తాను సేకరించిన వాస్తవ కథనాలు ఎంతో బాధ్యతగా వ్యవహరించి సమాజాన్ని మేల్కొల్పే దిశగా అడుగులు వేస్తూ కొనసాగుతున్నప్పటికీ జర్నలిస్టులను గుర్తించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా ఆవేదన వ్యక్తం చేశారు చిన్న పత్రికలు, వార పత్రికలు మాస పత్రికలు, అనుమతి ఉన్న కేబుల్ ఛానెల్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అన్ని గుర్తింపులు ఉన్నప్పటికీ కేవలం యూట్యూబ్ ఛానెల్స్, పరిమితం అయ్యారని, అక్రిడేషన్ సమయంలో ఎం.ఎస్.ఓలు పూటకు రేటు నిర్ణయించడాన్ని మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు, పోటాపోటీగా ప్రతి అంశాన్ని అధ్యయనం చేస్తూ శాటిలైట్ ఛానెల్స్ కి ధీటుగా ప్రసారాలు చేస్తున్న, విశ్వ విఖ్యాత ఏంటని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా సూటిగా ప్రశ్నించారు కేబుల్ చానల్స్, యూట్యూబ్ ఛానల్స్ కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా, సిఫారసు లెటర్స్ చెల్లుబాటులోకి అనుమతించరాదని విజ్ఞప్తి చేశారు, ఎవరో స్వార్థాల కోసం ఎవరో మెప్పు పొందడం కోసం అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా కొనసాగితే చూస్తూ ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా పేర్కొన్నారు ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ జర్నలిస్టుల బ్రతుకుల్లో ఎటువంటి మార్పు లేదు, జిల్లా అక్రిడేషన్ కమిటీలో సభ్యుడుగా కొనసాగాలంటే, ఈ జిల్లా స్థానికుడై ఉండాలి, రాష్ట్ర స్థాయిలో తప్ప జిల్లా స్థాయిలో ఏ నియోజకవర్గంలో అక్రిడేషన్ పొందకూడదని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం. రాజా సూచించారు కనుసైన్ పదవులు కట్టబెట్టడం ఒంటి చర్యలకు పాల్పడకూడదని ఎటువంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్, భూ పంచాయతీల్లో సివిల్ ఆరోపణలు ఉండకూడదని, ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు, మీడియా సంస్థ నిర్వాహకర్తలకు సైతం ఎడిటర్లకు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఇన్ పుట్ ఎడిటర్, అవుట్ పుట్ ఎడిటర్లకు, స్టేట్ బ్యూరో చీఫ్, రీజనల్ కోఆర్డినేటర్స్ కు, జర్నలిస్టు అక్రిడేషన్ లేని పరిస్థితి ఏర్పడిందంటే, ఇది మీడియా స్వేచ్ఛపై పరోక్షంగా దాడి చేశారని భావించాలని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా అభిప్రాయపడ్డారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార ప్రజాసంబంధాల శాఖ అమలు చేస్తున్న జర్నలిస్టుల అక్రిడేషన్ విధానాలు రాజ్యాంగ విరుద్ధంగా, న్యాయ సూత్రాలకు భిన్నంగా ఉన్నాయని ఏపీఐజేపీ అధ్యక్షులు యం. రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, కేబుల్ చానెల్స్, చిన్న పత్రికలు, గ్రామీణ జర్నలిస్టులపై జరుగుతున్న ఈ వివక్ష కొనసాగితే హైకోర్టును ఆశ్రయించక తప్పదని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## క్రీడల ప్రోత్సాహం ద్వారా విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు ... డి.ఎస్.పి శ్రీకాంత్





**రాజమండ్రి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** స్థానిక తిలక్ రోడ్ లోని గుంటూరు అక్స్ ఫర్డ్ విద్యాసంస్థల రాజమండ్రి మరియు కాకినాడ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 27వ క్రీడా దినోత్సవం రాజమండ్రి రైల్వే క్వార్టర్స్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వై శ్రీకాంత్ పాల్గొన్నారు క్రీడా జ్యోతి ని వెలిగించి స్పోర్ట్ మీట్ ను లాంఛనంగా ప్రారంభించారు అనంతరం శాంతికి ప్రతిరూపంగా పావురాలను అందరూ కలిసి ఎగురవేశారు క్రీడాకారులను ఉద్దేశించి డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో శారీరక బలాన్ని మానసిక ఉత్తేజాన్ని పెంచుతాయని తెలియజేశారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని కోరారు. క్రీడల కు ప్రభుత్వాలు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఎటువంటి దుర్వ్యసనాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ క్రీడాభిమాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల రీజనల్ ఇంచార్జ్ శ్రీమతి తోట ఉమారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రీడోత్సవం నిర్వహించడం వల్ల విద్యార్థులలో దాగివున్న క్రీడా స్ఫూర్తిని, పటిమను వెలికి తీసి వారిని భావి భారతదేశానికి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడమే మా పాఠశాల చైర్మన్ శ్రీ ఫ్రాన్సిస్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. విద్యాబోధన తో పాటు క్రీడల కు సమున్నత ప్రాధాన్యత కల్పిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించి పిల్లల ను ప్రోత్సాహం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, శ్రీ జోసెఫ్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. క్రీడోత్సవాల కు రాజమండ్రి ప్రిన్సిపల్ శ్రీమతి జి. నాగమణి స్వాగతం ఉపన్యాసం చేస్తూ పాఠశాల స్థాయిలో పిల్లలకు క్రీడల పట్ల అభిరుచి పెంచేందుకు పాఠశాల యాజమాన్యం అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని దానివల్ల విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యంగా ఎదిగేందుకు, మంచి చదువులలో ఉత్సాహంగా పాల్గొంటారని ఆమె అన్నారు ప్రస్తుత కాలంలో క్రీడలకు మంచి వాతావరణం కల్పిస్తున్న ప్రభుత్వాలకు మరియు పాఠశాల యాజమాన్యానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. తమ పిల్లలు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు పేరెంట్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దాని ద్వారా వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని నాగమణి అన్నారు. రాజమండ్రి ఒలింపియాడ్ ప్రిన్సిపల్ శ్రీమతి పి. ఉషా మాధు రీ, కాకినాడ ప్రిన్సిపల్ శ్రీమతి బి.యల్. వేణి మరియు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులు...

### స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం

### కర్నూలు రక్తదాత శివ చౌదరిని సత్కరించిన డోన్ డీ.యస్.పి శ్రీనివాస్






**డోన్ డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** స్ఫూర్తి సేవా సమితి డోన్ నంద్యాల జిల్లా ఈ నెల 13,14 తేదీల్లో బాపట్లలో జరిగిన స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్స్- 2025 అండర్-55 పోటీల్లో పాల్గొని గెలుపొంది ఉమ్మడి కర్నూలు జిల్లాకు పేరు తెచ్చిన క్రీడాకారులకు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో అతిథులు చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది. ఈ పోటీల్లో పోల్ వాల్ట్, హై జంప్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన డోన్ మండలం కోదండు నారాయణ స్వామిని డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కర్నూలుకు చెందిన పెద్దాసుపత్రి ఉద్యోగిని మంజులవాణి, కర్నూలు మహిళా కానిస్టేబుల్ లలిత లు పరుగు పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచి పతకాలు సాధించినందుకు గాను వారిని అభినందిస్తూ పెద్దాసుపత్రి ఉన్నతాధికారులు, కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ విజయలక్ష్మి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డోన్ డి.ఎస్.పి మాట్లాడుతూ క్రీడాకారులకు మానవతా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, ఇలాంటి క్రీడాకారులు ఎందరికో స్ఫూర్తి అని అన్నారు. అదేవిధంగా 71 సార్లు రక్తదానం చేసిన కర్నూలు రక్తదాత శివ చౌదరిని డోన్ డి.ఎస్.పి అభినందిస్తూ మెమెంటో అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు సంస్థ సభ్యులు భాస్కర్, చంద్ర, మోహన రెడ్డి, శేషయ్య, వసంత్, ఖాదర్ శివ, ఖాదర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా మన్నించు ! నిన్ను హత్య చేసినవారే అధికారం లో ఉన్నారు అందుకే పేరు మార్చారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేయడంపై కాకినాడలో

బి కె ఎం యు నిరసన

22 న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు






**కాకినాడ రూరల్, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** 2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకొచ్చిదని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు విమర్శించారు. మహాత్మా గాంధీ బాపూజీ మమ్మల్ని క్షమించు నాడు నిన్ను హత్య వారే నేడు అధికారంలో ఉండి నీ పేరు ను తొలగిస్తున్నారని మధు అన్నారు బుధవారం ఉదయం కాకినాడ రూరల్ తిమ్మాపురం, నేమం, పండూరు మండలాల ప్రాంతాలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో పనుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు 22 న కాకినాడ కలెక్టరేట్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ కొత్త బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు. గ్రామీణ కూలీలకు కొద్దిమేరకైన అండగా వున్న ఈ చట్టాన్ని కేంద్రం రద్దు చెయ్యబోతుందా? అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఏ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని విమర్శించారు. ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా జరుగుతాయని ప్రభుత్య లెక్కలు చెబుతున్నాయని, ఈ నెలల్లో వ్యవసాయ పనులు పెద్దగా వుండవని అలాంటప్పుడు 60 రోజుల పని కుందింపు ఎందుకన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కలిపించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమన్నారు. పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చనున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే, అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నారు. ఇప్పుడు కొత్త బిల్లులో దాన్ని రద్దు చేశారన్నారు. ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధన కూడా తొలగించారు. పేర్కొన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేదలు నేటి నుండి వారం 22 వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని, బిల్లు కాగితాలను దగ్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరు వింటుంటే మోడీ కు నిద్ర పట్టడం లేదని అన్నారు ఈ చట్టాని మొత్తం రద్దు చేసేందుకే ఈ కొత్త బిల్లు అని అన్నారు మేమే చేపట్టే కార్యక్రమనకి అన్ని వర్గాల వారు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనువాస్ రావు, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు అప్పలరాజు, కార్యదర్శి పప్పు ఆదినారాయణ, సరస్వతి మోహన్ వీరబాబూ, కావాలమ్మ, చిట్టిమ్మ తదితరులు పాల్గొన్నారు

# భూమిని... మహిళలను బాగా చూసుకోవాలి



- అప్పుడే భవిష్యత్ తరాలు ఆనందంగా ఉంటాయి
- కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోంది
- అంగన్ వాడి వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చర్యలు
- డివిజన్ టిడిపి ఇంచార్జి కానేటి ప్రభుదాస్, కృపామణి దంపతులకు అభినందన
- 48వార్డులో సామూహిక సీమంతం



వేడుకలో ఎమ్మెల్యే వాసు

**రాజమహేంద్రవరం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** భూమిని, మహిళలను ఆనందంగా ఉండేలా బాగా చూసుకుంటేనే భవిష్యత్ తరాలు ఆనందంగా ఉంటాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టంచేసారు. ఇది విమర్శించి హింసిస్తే, వ్యవస్థలో అల్లకల్లోలం తప్పదని ఆయన అన్నారు. స్థానిక 48వ డివిజన్ సంజీవనగర్ లో 25మంది గర్భిణీలకు డివిజన్ టిడిపి ఇంచార్జి కానేటి ప్రభుదాస్, కృపామణి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం సామూహిక సీమంతం వేడుక నిర్వహించారు. ఎమ్మెల్యే వాసు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఇంతపెద్ద కార్యక్రమం తలపెట్టిన ప్రభుదాస్ దంపతులకు, సహకరించినవారికి అభినందనలు తెలిపారు. భూమిని, మహిళలను గౌరవ ప్రదంగా చూసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వాసు అన్నారు. కూటమి ప్రభుత్వం ఆ దిశగా కార్యక్రమాలు చేస్తోందన్నారు. పాతికమందికి సీమంతం చేయడం అంటే చాలా అదృష్టమన్నారు. ఇందుకు అంగీకరించినందుకు తెలుగుదేశం కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇక్కడ ఇచ్చే కిట్ లోని పోషక పదార్ధాలన్నీ తప్పనిసరిగా తీసుకోవాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. అంగన్ వాడి వ్యవస్థను బలోపేతం చేసే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఇల్లు ధైర్యంగా అద్దెకు ఇచ్చే పరిస్థితి వచ్చిందని ఆయన హర్షద్వానాల మధ్య ప్రకటించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు ఇబ్బంది లేకుండా ఉండాలంటే ఇచ్చిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మీరు బాగుంటే, బిడ్డ బాగుంటుందని, మీ కుటుంబ సభ్యులు ఆనందంగా ఉంటారని ఆయన అన్నారు. కానేటి ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి యూత్ కమిటీ సభ్యులు సాయపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చిన్నదిగా చేద్దామని అనుకుంటే జనసేన, టిడిపి, బిజెపి నాయకుల కలయికతో ఈ కార్యక్రమం అఖండ విజయం సాధించిందని ఆయన ఆనందం వ్యక్తంచేసారు. కానేటి కృపామణి మాట్లాడుతూ వారానికొకసారి అంగన్ వాడి కేంద్రాలను సందర్శించి అక్కడ కార్యక్రమాలను పరిశీలిస్తున్నానని తెలిపారు. గతంలో ఒక లెక్క, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వచ్చాక మరోలెక్క అన్నట్లుగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, సాయి చౌదరి, బుడ్డిగ రవి, బేసరి చిన్ని, మాలే విజయలక్ష్మి, తురకల నిర్మల, చాపల చిన్న రాజు, సలాది ఆనంద్, అప్సరి, లీలా, దొంగ నాగమణి, మీసాల నాగమణి, కర్ణం లక్ష్మీ నాయుడు, బూరా కల్పన, కానేటి మాధవ, లత, నాగమణి, చింత రమ్య, కుమారి, పావని, అనంతలక్ష్మి, సూర్యావతి, బచ్చు లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# షర్మిళ నాయకత్వంలో కాంగ్రెస్ కు పూర్వవైభవం..

-బాలేపల్లి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు





**రాజమహేంద్రవరం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ, పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో త్వరలోనే పూర్వ వైభవం వస్తుందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. షర్మిళారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తుమ్మలావలో ఉన్న నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బాలేపల్లితో పాటు పిసిసి మెంబర్ బెజవాడ రంగారావు, నగర కాంగ్రెస్ సెక్రటరీ పట్నాల శ్రీనివాస్ మాట్లాడారు. ఆమె నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వైఎస్ఆర్ ఎప్పుడూ కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని కలలు కనేవారని, షర్మిలమ్మ ఆ కలను నేరవేర్చేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నారన్నారు. ఆమె స్ఫూర్తితో కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకుని వచ్చేందుకు కృషిచేస్తామన్నారు. త్వరలోనే దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చితే ఆందోళన. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేయడాన్ని నిరసిస్తూ స్థానిక గోకవరం బస్ స్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద రాజమండ్రి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టగా అనేకమంది గ్రామీణలు లబ్ది పొందటమే కాకుండా గ్రామాలు అభివృద్ధి చేద్నాయని బీజేపీ దుష్ట ఆలోచన తో గాంధీ పేరు మార్చాలని చూడటం సాహించారని నేరమన్నారు. బీజేపీ ప్రభుత్వం వెంటనే పేరు మార్పు ఆలోచనను విరమించుకోకపోతే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిన చంద్రరావు, కిశోర్ కుమార్ జైన్, డాక్టర్ రాజశేఖర్, యిజ్జరౌతు సత్యనారాయణ, బర్రే సుబ్రహ్మణ్యం, తాడి సూరిబాబు, కాటం రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్లాల్లో ఆనందం.. 48 గంటల్లోనే ఖాతాల్లో ధాన్యం డబ్బులు: గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

- ?ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ.
- ?దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది.
- ?గతంతో పోలిస్తే క్వింటాకు రూ. 69 అదనపు మద్దతు ధర.
- ?నాతవరం మండలంలో 8 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.





**నాతవరం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతును రాజుగా చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి, గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గౌరవ స్పీకర్ గారు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా జరిగిన సభలో గౌరవ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ.. గతంలో రైతులు మిల్లర్లకు, దళారులకు ధాన్యం అమ్ముకుని, డబ్బుల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం రైతుల కోసం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**?నర్సీపట్నం నియోజకవర్గంలో 15 క్లస్టర్లు:** నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కోసం 15 క్లస్టర్లను ఏర్పాటు చేశామని, అత్యధికంగా పంట పండే నాతవరం మండలంలోనే 8 కొనుగోలు కేంద్రాలను (ఎం.బి.పట్నం, గన్నవరం, వై.డి.పేట, గునుపూడి, గుమ్మడిగొండ, చెర్లోపాలెం, శృంగవరం, గోల్గొండపేట) ఏర్పాటు చేసినట్లు స్పీకర్ గారు వివరించారు. రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లుకు ధాన్యాన్ని తరలించే వెసులుబాటు కల్పించామన్నారు. రైతులు నేరుగా 73373 59375 అనే వాట్సాప్ నంబర్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. నియోజకవర్గంలో 32 వేల ఎకరాల్లో వరి సాగు జరగగా, సుమారు 70 వేల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నాతవరంలో 15 వేల టన్నుల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతుల అవసరార్థం మరో 10 వేల టన్నులైనా కొంటామని భరోసా ఇచ్చారు. గత ఏడాదితో పోలిస్తే క్వింటాకు రూ. 69 పెంచి, 'ఏ' గ్రేడ్ రకానికి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రవాణాకు ఇబ్బంది లేకుండా నాతవరం మండలానికి 44 ట్రాక్టర్లను, 60 వేల గోనె సంచులను సిద్ధం చేశామన్నారు. అలాగే ఎరువుల కొరత రాకుండా 1500 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ ఉంచామన్నారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. తాండవ రిజర్వాయర్ గేట్ల మరమ్మతులు పూర్తి చేయడం వల్ల నీరు వృథా కాకుండా పంటలకు సమృద్ధిగా నీరందిందని సంతోషం వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మరిడయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగ కృష్ణ రావు, ఇతర అధికారులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలో మూడో స్థానంలో సత్తా చాటిన చిన్నారి షేక్ జోయా సిద్ధికి.




**మార్కాపురం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పోరాట విద్యలలో పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా, ఆడకూతురంటే తల్లిదండ్రులకు బరువు కాదు వారి పరువు అని నిరూపిస్తూ అండర్14లో,50కేజి విభాగం లో తన సత్తాను చాటి రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో మూడవ స్థానం సాధించిన జోయా సిద్ధికి మార్కాపురం పట్టణానికి వన్నె తెచ్చింది.పేదకుటుంబానికి చెందిన జోయా మార్కాపురం పట్టణంలో ఒక ఏసి మెకానిక్ కూతురు కావటం విశేషం.పేదరికాన్ని అడ్డంకిగా భావించకుండా తన కూతురులోని కరాటే పట్ల ఆసక్తిని గుర్తించి,తర్ఫీదు ఇప్పించి ఆ చిన్నారి విజయానికి కారణమైన ఆ పేద తండ్రి అందరికి స్ఫూర్తి.ఎమ్ ఎస్ కరాటే స్కూల్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని జోయాసిద్ధికి 69వ జాతీయ పాఠశాల కరాటే ఆటల పోటీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లోని డాలి కాలేజీలో డిసెంబర్15 2025 తేదీన జరిగిన 69 వ నేషనల్ స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో బాలికల అండర్ 14 సంవత్సరాల 50 కేజీల విభాగంలో షేక్ జోయాసిద్ధికి ఆంధ్రప్రదేశ్ తరపున మూడవ స్థానం సాధించారు.జోయా సిద్ధికి విజయం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆడకూతురు గుండెలపై బరువు అనుకునే ఈ రోజుల్లో జోయా విజయం ఆదర్శం కావాలి.మార్కాపురం పట్టణాన్ని దేశ పుటలలో నిలిపిన చిన్నారి జోయా సిద్ధికి ని మార్కాపురం ఎమ్ ఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ చీఫ్ ఎగ్జామినర్ మారం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు తోట సత్యనారాయణ ప్రసాద్ చిన్నారికి అభినందనలు తెలియజేసారు.

## కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా నియమితులైన జ్యోతుల నవీన్ కు వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించిన ముసిరెడ్డి నాగేశ్వరరావు



**కాకినాడ జిల్లాజగ్గంపేట డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ ను పలువురు అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అందులో భాగంగా కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు కలిసి ఆయనను ఘనంగా సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమ తిరుపతి డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన జ్యోతుల నవీన్ ఒక పెద్ద నాయకుడి కొడుకు అయినా సరే తన రాజకీయ ప్రస్తానాన్ని ఇర్రిపాక సర్పంచిగా ప్రారంభించి జగ్గంపేట జడ్పిటిసి సభ్యుడిగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా టిడిపికి కాకుండా అనేక పాదయాత్రలు చేసి తెలుగుదేశం పార్టీని కాకినాడ జిల్లాలో బలీమైన శక్తిగా పూర్వ వైభవం తెచ్చుకుందని చిన్న కార్యకర్త నుంచి అసెంబ్లీ ఇన్చార్జి వరకు జిల్లాలో అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తిగా జ్యోతుల నవీన్ పేరు తెచ్చుకున్నారని మళ్లీ అధిష్టానం ఆయన గుర్తించి ఆయనకు రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి నారా లోకేష్ కి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి మా అందరి ఆరాధ్య దైవం జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నాగేశ్వరరావు అన్నారు. మళ్లీ జ్యోతుల నవీన్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయదుంబిబి మోగించి టిడిపి జెండా రెపరెపలాడే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తామని ముసిరెడ్డి నాగేశ్వరావు తెలియజేశారు. ఆయన వెంట గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కవలకుంట్ల R&B రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం కవలకుంట్ల గ్రామంలోని ప్రధాన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పూజాకార్యక్రమం గావించి శంకుస్థాపన చేశారు.కొన్ని సంవత్సరాలనుండి గ్రామంలో సమస్యగా మారిన రహదారిని గత ప్రభుత్వంలో పట్టించుకున్న నాథుడే లేకుండా పోయింది.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని,ప్రధాన రహదారికి 80 లక్షల నిధులను కూటమి ప్రభుత్వం మంజూరు చేయడంతో వెంటనే ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పయ్యవల ప్రసాద్, పోట్ల గోవిందు, టిడిపి సీనియర్ నాయకులు శనగ నారాయణరెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్ల మరియు రైతులు తో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాచవరం మండలం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో రైతు సేవా కేంద్రంలో బుధవారం రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు మిల్లర్లు సమక్షంలో ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతవరం మండలంలో 15 వేల టన్నులు టన్నులు ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని నర్సీపట్నం నియోజవర్గంలో 32 వేల ఎకరాల్లో వరి పంట పండించడం రైతులు జరిగిందని నాతవరం మండలంలో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు నచ్చిన మిల్లర్ల వద్ద గాని రైతు సేవా కేంద్రంలో ద్వారా గాని వెక్కిరించుకోవడానికి అనువుగా ట్రాన్స్పోర్ట్ నిమిత్తం 42 ట్రాక్టర్లను నియమించడం జరిగిందని తద్వారా రైతు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు మిల్లర్లు పాల్గొని రైతులకు బాసటగా నిలిచారు ఈ కార్యక్రమంలో మండలంలో గల మిల్లర్స్ వరి పండించిన రైతులు మండలంలో గల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తాండవ రిజర్వాయర్ శాశ్వత అభివృద్ధికి కృషి - నాతవరం రోడ్ల నిర్మాణానికి నిధుల వెల్లువ: గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు



**?నాతవరం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రైతుల సంక్షేమం మరియు గ్రామీణ రహదారుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు స్పష్టం చేశారు. నాతవరం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ రైతాంగానికి జీవనాడిగా ఉన్న తాండవ రిజర్వాయర్ పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గౌరవ స్పీకర్ గారు తెలిపారు. గతంలో చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయలేకపోయారని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సుమారు రూ. 8 కోట్లతో మరమ్మతులు చేపట్టి, పంటను కాపాడేందుకు నీటిని విడుదల చేశామన్నారు. ఈ ఏడాది బడ్జెట్ లో తాండవ రిజర్వాయర్ కు శాశ్వత పరిష్కారం చూపి, నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న నాతవరం - తాండవ రోడ్డును ఇరిగేషన్ శాఖ నుండి ఆర్ అండ్ బి (%=ఒదీ%) శాఖకు మార్చి, రోడ్డు నిర్మాణం కోసం రూ. 3.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, వారం రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నర్సీపట్నం నియోజకవర్గంలోని లింక్ రోడ్ల అభివృద్ధికి రూ. 24 కోట్లు మంజూరు చేశారని గౌరవ స్పీకర్ గారు వెల్లడించారు. ఇందులో భాగంగా:?కేవలం నాతవరం మండలానికి సంబంధించి 7 లింక్ రోడ్ల పనులకు రూ. 8.42 కోట్లు కేటాయించారు. ?గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్ల కోసం ఉపాధి హామీ పథకం (%చీ=జు+రూ%) ద్వారా మరో రూ. 5.20 కోట్లు మంజూరు చేశారు. ?గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిధుల కొరత లేకుండా పనులు పూర్తి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి 4 కార్యాలయం : ఎమ్మెల్యే గిత్త జయసూర్య..




**నందికొట్కూరు డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో బుధవారం పి%-%4 కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంభించగా, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్రా శివానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పి%-%4 కార్యాలయం ద్వారా సమర్థవంతమైన సేవలు అందిస్తామని అన్నారు.అనంతరం మాండ్రా శివానందరెడ్డి మాట్లాడుతూ పి%-%4 కార్యాలయం ప్రజలకు సేవా కేంద్రంగా పనిచేస్తుందని, ప్రభుత్వం%-%ప్రజల మధ్య అనుసంధానంగా నిలుస్తుందని చెప్పారు. నందికొట్కూరు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.కార్యక్రమం లో అధికారులు టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గుణ్ణం వారి ఓణిల వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు, డిసెంబర్ 17(అఖండ భూమి న్యూస్):**మండపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో జరిగిన గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ముద్దుల మనవరాలు చిరంజీవి ఆసాధ్య చౌదరి ఓణిల వేడుకలో పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు చిన్నారి ని ఆశీర్వదించి దీవించారు.ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి బూరయ్య,శ్రీపతి వీర్రాజు,లంకే వెంకటరెడ్డి,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లానోఫిక్స్ మందును 0.5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి



**యర్రగొండపాలెం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలోని వాదంపల్లి అమ్మనిగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ ఈ రబీ లో పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది. పంటలకు సరిపడా యూరియా నిల్వలు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయి. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు అని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు గమనించడం జరిగింది.దీని నివారణకు ఫోరేట్ 3%+% గుళికలను ఎకరానికి 5 కిలోలు మొక్క సుడులలో వేయాలి. కంది పంట పూత దశలో ఉంది. ఈ సంవత్సరం అనుకూల వర్షపాతం వలన కంది పంట ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంది. కంది పంటలో పూతరాలడం గమనించడం జరిగింది. దీని నివారణకు ప్లానోఫిక్స్ అనే మందును 0.5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. నీటి ఎద్దడికి గురైనట్లయితే యూరియా 20 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. ప్రభుత్వం వారు ఈ సంవత్సరం కూడా కందులు కొనుగోలు చేస్తారని తెలియజేశారు. విత్తన కంపెనీల ద్వారా సాగు చేసే మొక్కజొన్న రైతులు తప్పనిసరిగా కంపెనీ వారి దగ్గర నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఈ నెల 20న భగత్ సింగ్,చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణ

విజయవంతం చేయాలన్న సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొసిరెడ్డి గణేష్




**ఏలేశ్వరం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 20 వ తేది శనివారం ఏలేశ్వరంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న షహీద్ భగత్ సింగ్,కామ్రేడ్ చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవానికి భారీ సంఖ్యలో ప్రజానీకం హాజరై విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు మీడియా ద్వారా ప్రజలకు తెలియచేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన షహీద్ భగత్ సింగ్ మరియు భూమికోసం,భుక్తి కోసం,విముక్తి కోసం అమరుడైన కామ్రేడ్ చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణకు మేలుకో ఆంధ్రప్రదేశ్ కో కన్వీనర్ రమేష్ పట్నాయక్,ఏపీ,ఒరిస్సా ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు చండా భూషణం ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని కొసిరెడ్డి గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ఏలేశ్వరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పలు రకాల గిరిజన నృత్యాలు,వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ ర్యాలీగా వినోద్ మిశ్రా నగర్ కి చేరికొని,ఆ మహనీయుల విగ్రహావిష్కరణ జరిగిన అనంతరం చారు మజుందార్ భవనంలో జరిగే మహాసభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఏలేశ్వరం నుండి జడ్డంగి అన్నవరం వరకు ఉన్న గిరిజన రహదారి సమస్యతో పాటు ఏలేశ్వరం రూరల్, నగర పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని కొసిరెడ్డి గణేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గంటేడి నాగమణి,కందుల వరలక్ష్మి,మసిరపు రాజారావు, కందుల కృపా ప్రసాద్,పలపా సుందరి,కందుల క్రాంతి కుమార్,అనకాపల్లి సూర్య కుమారి,కందుల సునీత,ఎలమర్తి మణి,గుర్రం రాజేశ్వరి,పచ్చిమల్ల సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చోరీ సొత్తు రికవరీ చేసిన పోలీస్ అధికారులను సన్మానించిన గొంతిన సురేష్

సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మికాంతంలకు కృతజ్ఞతాభినందన



**ప్రత్తిపాడు, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సురేష్ జ్యువలరీలో సెప్టెంబర్ 23 అర్ధరాత్రి జరిగిన చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి,సుమారు రూ.15 లక్షల విలువైన చోరీ సొత్తును రికవరీ చేశారు.ఈ సందర్భంగా సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మికాంతం మరియు సిబ్బందిని షాపు యజమాని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియచేశారు.ప్రత్తిపాడులోని సురేష్ జ్యువలరీలో సెప్టెంబర్ 23 అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.ఘటనపై ఫిర్యాదు అందుకున్న వెంటనే సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌లు,సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి,చోరీకి గురైన సుమారు రూ.15 లక్షల విలువైన వెండి ఆభరణాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల అప్రమత్తత, అంకితభావం వల్ల తనకు జరిగిన నష్టం తప్పిందని షాపు యజమాని గొంతిన సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని,ఇలాంటి ఘటనలు పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతాయని వారు పేర్కొన్నారు.

## శ్రీశైల దేవస్థానం పరిపాలన భవనంలో ఆన్‌లైన్ టికెట్ల జారీ సమీక్ష





**శ్రీశైలం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం అమలు చేస్తున్న ఆన్‌లైన్ విధానాన్ని కార్యనిర్వహణాధికారి . యం శ్రీనివాసరావు (17.12.2025) సమీక్షించారు. అన్ని శాఖల అధిపతులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానం ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ ఆన్‌లైన్ ద్వారా భక్తులు శ్రీస్వామివారి స్పర్శదర్శనం, అతిశీఘ్రదర్శనం రూ. 300ల , శీఘ్రదర్శనం రూ. 150/-ల టికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అలాగే శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకం, ఆర్జిత సామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన 14 ఆర్జితసేవలకు సంబంధించిన సేవాటిక్కెట్లను ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునని పేర్కొన్నారు. అదేవిధంగా వసతిని కూడా ముందస్తుగా ఆన్‌లైన్‌లో రిజర్వు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. ఇందుకోసం భక్తులు,రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ **www.aptemples.ap.gov.in** లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ **www.srisailadevasthanam.org** ల,ను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009ద్వారా కూడా 14 సేవలను అందుబాటులో ఉన్నాయని, శ్రీస్వామి వారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను మరియు ఆర్జితసేవాటిక్కెట్లను పొందవచ్చునని అన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి కూడా ఈ విషయమై భక్తులలో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. దీనివలన భక్తులందరు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానంలో వసతిని పొంది సౌకర్యవంతంగా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనాన్ని చేసుకునే వీలుకలుగుతుందన్నారు. ఉద్యోగులందరు కూడా ఆన్‌లైన్ టికెట్ వివరాలను, చరవాణిలో స్టేటస్‌గా ఉంచాలన్నారు. దీనివలన విస్తృత ప్రచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ వివరాలను దేవస్థానంలో స్వచ్ఛందసేవలు అందించే శివసేవకులకు కూడా తెలియజెప్పాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ భక్తులు ఆన్‌లైన్ నందు టికెట్ బుక్ చేసుకున్నవారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కాగా భక్తులలో కల్పించేందుకు ఇప్పటికే పలుచోట్ల ఆన్‌లైన్ విధానాన్ని క్యూ.ఆర్.కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని చెబుతూ మరిన్ని బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రచార మరియు ఇంజనీరింగ్ విభాగాలను ఆదేశించారు. క్షేత్ర పవిత్రతను కాపాడే చర్యలను మరింత పకడ్బందీగా చేపట్టాలని ముఖ్య భద్రతా అధికారిని ఆదేశించారు. దేవస్థానం టోల్‌గేట్ వద్ద కట్టుదిట్టంగా తనిఖీలను నిర్వహించాలని ముఖ్యభద్రతాధికారిని ఆదేశించారు. అదేవిధంగా సాధారణ రోజులలో కూడా ఆన్‌లైన్ టికెట్ల సంఖ్యను పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థానం అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను భక్తులు విరివిగా వినియోగించుకోవాలని, అ నీ ౖ ఆర్జితసేవలను మరియు శ్రీస్వామివారి స్పర్శదర్శన టిక్కెట్లను ఆన్‌లైన్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. కాగా ఆర్జితసేవా కర్తలు మరియు స్పర్శదర్శనం టిక్కెట్ పొందిన వారు విధిగా ఆన్‌లైన్ ద్వారా పొందిన టిక్కెట్ ప్రింట్ కాపీని (హార్డ్‌కాపీని) మరియు ఆధార్‌కార్డు నకలును తమవెంట తెచ్చుకోవలసివుంటుంది. ఆన్‌లైన్ ద్వారా పొందిన ఆయా టిక్కెట్లను స్కానింగ్ జరిపిన తదుపరి మాత్రమే ఆర్జితసేవాకర్తలను మరియు స్పర్శదర్శనం టిక్కెట్లు పొందిన వారిని అనుమతించడం జరుగుతుంది. కాబట్టి భక్తులు టిక్కెట్టు / ప్రింటు కాపీని మరియు ఆధార్ కార్డ్ ప్రతిని ఒరిజినల్ ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవలసి ఉంటుందన్నారు. కాగా సామాన్య భక్తుల సర్వదర్శనానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను అర్జితసేవలు నిర్దిష్టవేళలలో జరిపించబడుతున్నాయన్నారు. అదేవిధంగా శ్రీ స్వామివారి స్పర్శదర్శనం కూడా నిర్దిష్ట వేళల్లోనే కల్పించబడుతుంది. కాబట్టి ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందిన ఆర్జితసేవాకర్తలకు టిక్కెట్ పై సూచించిన సమయములో మాత్రమే ఆయా ఆర్జితసేవలు జరిపించబడుతాయని పేర్కొన్నారు. సేవాకర్తలు వారిసేవా సమయం కంటే కనీసం 15 నిమిషాలు ముందుగా ఆర్జితసేవా క్యూలైన్ ప్రవేశద్వారం వద్ద రిపోర్టు చేయవలసి వుంటుందన్నారు. అదేవిధంగా స్పర్శదర్శనం టిక్కెట్ పొందిన భక్తులకు కూడా టిక్కెట్టుపై పొందుపర్చబడిన సమయములో మాత్రమే స్పర్శదర్శనం కల్పించబడుతుందన్నారు. భక్తులందరు కూడా దేవస్థానం అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను వీలైనంత ఎక్కువగా వినియోగించుకోవాలని కార్యనిర్వహణాధికారి యం శ్రీనివాసులు భక్తులకు సూచించినట్లు ప్రకటనలోతెలిపారు

## కూటమి ప్రభుత్వం అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ లేక విమర్శలు!

రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ "కూడా కృష్ణారావు"

**డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** గత ఐదేళ్ల పాలన గాలికొదిలేసిన వైసిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని విమర్శలు, ర్యాలీలు చేయడం సమంజసం కాదని పాడేరు నియోజకవర్గం బిజెపి పార్టీ కన్వీనర్ రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం స్థానిక విలేకరులతో కూడా కృష్ణారావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లను, ప్రభుత్వ హాస్పటల్ ఎక్కడ ప్రైవేటీకరణ అనేది జరగలేదని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతంలో ప్రైవేటీకరణ అనేది కూటమి ప్రభుత్వంలో ఎప్పటికీ జరగదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ వైద్య సేవలు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సక్రమంగా అద్దుతున్నాయని తెలిపారు. తల్లి కడుపున పుట్టిన బిడ్డ నుండి మరణించేవరకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రజల ఆరోగ్యం సక్రమంగా ఉండే విధంగా గ్రామస్థాయిలో ఆశా వర్కర్ల మొదలుకొని డాక్టర్ల వరకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందని గ్రహించాలన్నారు. ఇంతటి బహుత్రమైన కార్యక్రమాలు చేపడుతుంటే వైసిపి పార్టీ షనాయకులు చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లి మాట్లాడాలని సూచించారు. మూడు లక్షల ఓటర్ల ప్రతినిధులుగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఊర్ల మీద పడి రోడ్లమీద కేకలు వేస్తే నమ్మే స్థితిలో అమాయక ప్రజలు లేరని ఇటువంటి అసత్య ప్రసారాలు ప్రజలు నమ్మవద్దని అన్నారు. ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పేదల పక్షాన నిలిచినటువంటి మహోన్నత వ్యక్తులని ఆయన అన్నారు. గిరిజనుల అభివృద్ధే సంక్షేమ ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమిల రాజు, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రిములు చంద్ర రావు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సంపరి శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి ధన్యంరాజు పద్మరాజు, చక్ర రావు గాలి దేముడు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు



## ఒక బాలింత ప్రాణాలు తీసి పసికందుని అనాథను చేసిన ప్రభుత్వ నిర్లక్ష్యం

ఇదే రోజున ఒక ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి కోడలు....

ఫ్లై ఓవర్ కు లైట్లు ఆమోదం చంకలు గుద్దుకుంటున్న ప్రజాప్రతినిధులు...

పేకాట క్లబ్బులు నిర్వహించే ఒక వ్యక్తి కి కోటి లింగాల గుడికి చైర్మన్ పదవి కట్టబెట్టిన స్థానిక ఎమ్మెల్యే....

కేంద్రప్రభుత్వంలో ఇండిగో విమానయాన సమస్య వస్తే లోకేష్ మానిటర్ చేస్తున్నారని కేంద్రమంత్రి చెప్పడంలో అర్థం ఏమిటి?

పాత్రికేయుల సమావేశం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్

సిటీ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్.





**రాజమహేంద్రవరం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక బాలింత సరి అయిన వైద్య పరీక్షలు అందక ప్రాణాలు విడిచిన సంగతి తెలిసిందే దీని మీద ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గారు ఇచ్చిన నివేదిక వివరాలు ప్రసూతి సమయంలో డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆమె ప్రాణాలు పోయేంత పరిస్థితి ఏర్పడితే, ప్రసవం అనంతరం మరొక డాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆమె ప్రాణాలే పోయాయి అసలు ప్రభుత్వం ఉన్నది ప్రజల ప్రాణాలు కాపాడానికా లేక తీయడానికా !! విచిత్రం ఏంటంటే ఇప్పుడు ఇదే ప్రెస్ మీట్ సమయంలో రాజమండ్రి నగరంలో ఒక ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన సాక్షాత్తు ముఖ్యమంత్రి గారి కోడలు అంటే ప్రైవేట్ ఆసుపత్రి మీద ఉన్న మక్కువ ప్రభుత్వ ఆసుపత్రుల మీద ఈ ప్రభుత్వానికి లేదు పేద ప్రజల ప్రాణాలు పోయినా కూడా పెద్దలు జేబుల్లోకి డబ్బులు వెళ్లడమే వీళ్ళ ప్రధాన లక్ష్యంగా కనపడుతుంది. తల్లిని కోల్పోయి అనాధ అయిన ఈ పసికందుకు నష్టపరిహారం కింద కోటి రూపాయలు ఈ పాప పేరు మీద ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి తక్షణమే చెల్లించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. దొంగలు పడ్డ ఆరు నెలలకి కుక్కలు మొరిగాయంట అన్న చందాన మొరంపూడి ఫ్లై ఓవర్ కు లైట్లను మంజూరు అయ్యింది అని ప్రకటన వచ్చిన వెంటనే ప్రజా ప్రతినిధుల సోషల్ మీడియా రీల్స్ పోస్టులు ఒకటేంటి రకరకాల విచిత్రాలు గత రాత్రి నుంచి చూస్తూనే ఉన్నాం ఏమైనా ఫ్లైఓవర్ మొదలు అయి రెండు సంవత్సరాలు పూర్తికా వస్తున్న సందర్భంగా లైట్లు శాంక్షన్ చేయించిన తూర్పుగోదావరి జిల్లాలో ఐదుగురు ప్రజాప్రతినిధులకు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ధన్యవాదాలు తెలుపుతుంది. మోరంపూడి ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు ప్యాచ్లు వేయిస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే ఒక ప్రకటనలో చెప్పారు అంతేకాదు రాజమండ్రి నగరంలో సుమారుగా 2800 ప్యాచ్ లు ఉన్నాయని చెప్పడం జరిగింది. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే నా లేక రోడ్డు ప్యాచ్ ఎమ్మెల్యే నో అర్థం అవ్వలేదు. వినడానికే చాలా విడ్డూరంగా ఉంది. మన స్థానిక ఎమ్మెల్యే నిన్న గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ రివ్యూ కి వెళ్లడం జరిగింది అక్కడ ఆయన మాట్లాడుతూ పి పి మోడ్ ద్వారా వీటిని నిర్మాణం జరుగుతుందని ఇదే పద్ధతిలో మన దేశంలో వడోదర అనే రాష్ట్రంలో జరిగిందని ఈయన వెల్లడించారు కొంత విషయపరిజ్ఞానం అంటూ ఉండాలి అది లేదు మన ఎమ్మెల్యే గారికి. ఎందుకంటే వడోదర అన్నది స్టేట్ కాదు ఒక సిటీ అది కూడా తెలియదు పాపం ఈయనకి మన నగరం చేసుకున్న కర్మ ఇది. ఇటీవల కాలంలో ఒక చిన్న గొడవ రాద్ధాంతం చేసి అది మా పార్టీ వల్లే జరిగింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అసలు వివరాలు ఏమిటంటే ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ రికవరీ కోసం ఒక ఇంటికి వెళ్లిన ఏజెంట్ ను అక్కడ వాళ్ళు కొట్టడం జరిగింది ఇంట్లో కొట్టడమే కాకుండా బయటకు తీసుకువచ్చి కూడా కొట్టడం జరిగిందని వివరాల్లోకి వెళితే తెలిసింది తదనంతరం వీరు ఈ రికవరీ ఏజెంట్ తాలూకా మనుషులు వెళ్లి తిరిగి వాళ్ళ మళ్ళీ తిరిగి కొట్టడం జరిగింది. ఏది ఏమైనా ఈ సంస్కృతిని ఎప్పుడూ కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షమించదు కానీ నగరంలో ఉన్న ఎమ్మెల్యే దీనిని వక్రీకరించి నా మీద రుద్దాలన్న దుర్బుద్ధితో నా వెంట ఉండే సుభాని అనే వ్యక్తి మీద ఎఫ్ఐఆర్ లో పేరు లేకపోయినా మరల ఎఫ్ఐఆర్ లో అతని పేరు రాయించి రిమాండ్ కి పంపించే ప్రయత్నం చేశారు. ఈ సుభాని అన్న వ్యక్తి మీద అతను నా కూడా ఉంటాడన్న ఒకే ఒక్క కక్షతో ఈ కేసులో ఇరికించడానికి ప్రయత్నాలు జరిగాయని తెలుస్తోంది. తదనంతరం పలువురు మహిళలతో ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం అందులో ప్రత్యక్షంగా అక్కడ ఉన్న ఒక మహిళ ఏడవండి గట్టిగా ఏడవండి అనడం తెలుగుదేశం పార్టీ యొక్క నీచ సంస్కృతిని బయటపెడుతుంది... దొండపాటి సత్యం బాబు గారు ప్రెస్ మీట్ మార్వాడీలు గో బ్యాక్ అంటూ దొంగ సామాన్లు అమ్మేవాళ్లు అంటూ ఇదివరకు చాలా రకాల విన్యాసాలు చేసిన వ్యక్తి , అప్పుడు మా ప్రభుత్వంలో అతని అల్లుడుగారు బలవన్మరణం చెందితే ఎంక్వయిరీలు చేసి ఉంటే అది ఇంకో రకంగా ఉండును ఎందుకంటే దీని మీద ఇంత కన్నా ఎక్కువ మాట్లాడడం అనవసరం..రాజమండ్రి నగరానికి ఎంతో ప్రసిద్ధి ఖ్యాతి తెచ్చిన కోటిలింగాల దేవస్థానం ఒకటి. దీనిని దక్షిణ కాశి అని కూడా అంటారు.అటువంటి పుణ్యక్షేత్రమైన ఈ దేవస్థానానికి పేకాట క్లబ్లు నిర్వహించే ఒక మాజీ కార్పొరేటర్ అయిన వ్యక్తిని చైర్మన్ గా నియమించడంలో ఆంతర్యం ఏమిటి ఈ నియామకం పవిత్రమైన హిందూ సాంప్రదాయాన్ని ఇటువంటి నియామకంతో మంటకలిపైన వ్యక్తి ఈ ఎమ్మెల్యే.. ఈ సమావేశంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా పెన్షనర్స్ వేడుకలు



**చెరుకుపల్లి ,డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సభ్యులందరూ సమైక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రధానోపాధ్యాయులు ఎం ఆర్ కే మూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చెరుకుపల్లి లోని పెన్షనర్స్ హెూం లో పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు అలపర్తి ఆంజనేయులు అధ్యక్షత వహించగా , ప్రధాన కార్యదర్శి ఉల్లంగుంట శ్రీరామమూర్తి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో అన్ని శాఖల రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా సంఘానికి సహాయ సహకారాలు అందించిన పలువురు విశ్రాంత ఉద్యోగులను ఈ సందర్భంగా దృశ్యాలు వాళ్లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేసి సంఘంలోని సభ్యుల కుటుంబ అవసరాలకు అండగా నిలబడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, గ్రామస్తులు, స్థానికులు ,ప్రజాప్రతినిదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యానాదుల ( గిరిజన) యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా నూతన అధ్యక్షులుగా చౌటూరి రమేష్




**చెరుకుపల్లి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని యానాదులకు, ఆధార్ కార్డులు,సంక్షేమ పథకాలు,యానాది కాలనీలలో సమస్యలు లాంటివి పరిష్కరిస్తూ, యానాదులకు ఇబ్బంది ఉన్న చోట అన్ని తానై నిలబడుతున్న చెరుకుపల్లి మండలం కావూరు గ్రామానికి చెందిన చౌటూరి రమేష్ ని నూతన బాపట్ల జిల్లా కార్యవర్గసమావేశములో జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ నియమించటం జరిగినది.... అలాగే రమేష్ మాట్లాడుతూ ఇంకొంచెం ఉత్సాహంతో జాతికి సేవ చేస్తాను అని, జిల్లా అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు...

# భవిష్యత్ ప్రణాళికకు మానసిక ఆరోగ్యకార్యక్రమం

యంజిఓ ఆంజనేయులు

**యర్రగొండపాలెం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** యంజిఓ శ్రీ ఆంజనేయులు , మెంటల్ హెల్త్ కౌన్సిలర్ శ్రీమతి లావణ్య తో కలిసి మండలంలోని జిహెచ్ఎస్, కేజీబీవీ జెడ్పీహెచ్ఎస్ , ఉర్దూ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు "కెరీర్ వీక్ లో భాగంగా మెంటల్ హెల్త్ (మానసిక ఆరోగ్యం)" పై అవగాహన కల్పించారు. విద్యార్థులు 10 వ తరగతి పూర్తయిన తర్వాత ఏవిద్యనభ్యసించాలి , జీవిత లక్ష్యాలు ఎలా వుండాలి ? ఎటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలి? భవిష్యత్తు బాగుండాలంటే ఏంచేయాలి? లక్ష్యాల సాధనకు విద్యార్థులు ఏంచేయాలి? అనే అంశాలపై వారితో చర్చించి పరీక్షలు అంటే భయపడకుండా వుండేలా అవగాహన కల్పించారు.విద్యార్థులు మొదటగా మంచి లక్ష్యాలు ఏర్పరచుకున్నప్పటికీ ఎన్నో అవాంతరాలు ఎదురై లక్ష్యాలకు చేరుకోలేక బాధపడుతుంటారని , వీటన్నిటికీ , సరైన సహకారం , మార్గదర్శకత్వం లేకపోవటమే నని , వీటిని ఉపాధ్యాయులు గమనించి సరిచేయాలన్నారు.మాజీ రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాం చెప్పినట్లు "చిన్నలక్ష్యం ఒకనేరమని " అందరూ మానసికంగా దృఢంగా వుండి పెద్ద లక్ష్యాలు ఏర్పరచుకోవాలన్నారు.15 వ తేదీ నుండి 18/12/25 వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుపబడుతున్నదనీ ,వివిధ రకాల కృత్యాలలో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపిస్తారని తెలియచేశారు. మెంటల్ హెల్త్ కౌన్సిలర్ లావణ్య మాట్లాడుతూ నేటి కాలంలో స్మిల్ డెవలప్ మెంట్ చాలా అవసరమని , విద్యార్థులు వ్యక్తిగతంగా వారి ఉద్దేశాలకనుగుణంగా చదువుకోవాలని , తల్లిదండ్రులు బలవంతాన వారిపై రుద్దకూడదనీ,అవిధంగా కృషిచేయాలన్నారు. పిల్లలు శారీరకంగా దృఢంగా వున్నప్పటికీ మానసికంగా దృఢంగా వుండటం లేదని ప్రతీ చిన్నదానికి ఆందోళనకు గురికావటం , భయపడటంతో పాటు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనీ , వీటన్నింటికీ మానసిక బలహీనతలే కారణమనీ , ఉపాధ్యాయులు విద్యార్థులను దృఢంగా తయారు చేయాలనీ యోగా ,ధ్యానం వంటివి ఉపయోగించాలన్నారు. యంజిఓ ఆంజనేయులు%ఁ% మెంటల్ హెల్త్ కౌన్సిలర్ లావణ్యతో కలిసి



కెరీర్ వీక్ సందర్భంగా స్థానిక యర్రగొండపాలెం మండలంలోని గవర్నమెంట్ హై స్కూల్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు, కేజీబీవీ యెర్రగొండపాలెం నందు విద్యార్థులకు కెరియర్ పై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమం లో భాగంగా (మీ గురించి తెలుసుకో)అనే అంశంపై వివరణ, మరియు పై చదువులు చదివిన ఎటువంటి కొలువులు సంపాదించొచ్చు, పై చదువులు ఏ విధంగా ఎంచుకోవాలి, ఫీల్డ్ ట్రిప్ అంశంలో భాగంగా పిల్లల్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్ళి ఎన్ని విభాగాలు, ఎవరెవరు ఏమి చేస్తారు, ఏమేమి అందుబాటులో ఉన్నాయి మరియు ఉర్దూ ఉన్నత పాఠశాల పిల్లలు పోలీసు అధికారులు ఎలా వారు ఈ స్థానానికి వచ్చారు అనే అంశాలపై తెలుసుకున్నారు. కేజీబీవీ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు వెళ్లి ఏమేమి కోర్సులు అందుబాటులో ఉన్నాయి అని ప్రిన్సిపల్ శ్రీధర్ నాయుడు ద్వారా తెలుసుకున్నారు. మరియు కెరియర్ క్విజ్ లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, తిరుమల దేవి, నాగరాణి, బాలయ్య, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు ప్రదీప్, గోపి, రామ కోటయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కెరియర్ పై అవగాహన







**యర్రగొండపాలెం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కెరీర్ వీక్ సందర్భంగా స్థానిక యర్రగొండపాలెం మండలం లోని గవర్నమెంట్ హై స్కూల్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు, కేజీబీవీ యెర్రగొండపాలెం నందు విద్యార్థులకు కెరియర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా అనే అంశంపై వివరణ, మరియు పై చదువులు చదివిన ఎటువంటి కొలువులు సంపాదించొచ్చు, పై చదువులు ఏ విధంగా ఎంచుకోవాలి, ఫీల్డ్ ట్రిప్ అంశంలో భాగంగా పిల్లల్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్ళి ఎన్ని విభాగాలు, ఎవరెవరు ఏమి చేస్తారు, ఏమేమి అందుబాటులో ఉన్నాయి మరియు ఉర్దూ ఉన్నత పాఠశాల పిల్లలు పోలీసు అధికారులు ఎలా వారు ఈ స్థానానికి వచ్చారు అనే అంశాలపై తెలుసుకున్నారు. కేజీబీవీ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల కు వెళ్లి ఏమేమి కోర్సులు అందుబాటులో ఉన్నాయి అని తెలుసుకున్నారు. మరియు కెరియర్ క్విజ్ లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పిల్లలకు అవసరమైన ఆలోచనా ధోరణి పెరుగుతుంది అని ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు.

# ఉపాధి హామీ చట్టాన్ని సాధారణ సంక్షేమ పథకంగా మార్చవద్దు





**జి.మాడుగుల, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగాన్ని ఎదుర్కొనేందుకు, వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని గ్యారంటీ చేసే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎమ్‌జీఎన్ఆర్ఈజీఏ)ను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగార్చే కుట్రలను ప్రతిఘటించాలని సి.పి.ఎం. అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస పిలుపునిచ్చారు. జి. మాడుగుల మండల కమిటీ సమావేశం సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా ఆదివాసీ ప్రజలు, పేదలకు జరుగుతున్న అన్యాయాలపై సమగ్రమైన వివరాలతో విమర్శలు గుప్పించారు. 2005లో వామపక్ష ఉద్యమాల ఒత్తిడితో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని కేంద్రం సాధారణ సంక్షేమ పథకంగా మార్చే ప్రయత్నాలు చేస్తోందని, దీన్ని సి.పి.ఎం. జిల్లా కమిటీ ఇప్పటికే ఖండించిందని ఆయన తెలిపారు. నేటి వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నవరణ బిల్లు కేవలం పేరు మార్పుదానికే మాత్రమే కాదు, "పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన" పేరుతో చేసిన సవరణలు ప్రమాదకరమైనవని వివరించారు. ముఖ్యంగా ఆదివాసీ ప్రాంతాల్లో ఈ చట్టం అమలు లోపాలను ఎత్తిచూపుతూ, అల్లూరి జిల్లాలోని ఆదివాసీలు, పేద వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న అన్యాయాలను వివరించారు. "మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగా తొలగించడమే కాకుండా, ఈ చట్టాన్ని పథకంగా మార్చడం వల్ల గ్రామీణ పేదలకు హక్కుగా ఉన్న ఉపాధి రద్దవుతుంది. పథకం అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది, కానీ చట్టం హక్కును కల్పిస్తుంది" అని ఆయన అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన పేదలకు ఈ చట్టం జీవనాధారమని, కానీ మోదీ ప్రభుత్వం భూస్వాములు, పెత్తందార్ల ఒత్తిళ్లకు తలొగ్గి దీన్ని నిర్వీర్యంచేస్తోందని విమర్శించారు. జాతీయ స్థాయిలో కుటుంబానికి 100 పనిదినాలు గ్యారంటీ ఉండగా, నిజానికి సగటున 50 రోజులు కూడా కల్పించలేదని, ఆంధ్ర లో కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, బీహార్ లాంటి రాష్ట్రాల్లో 35 రోజులు కూడా లేదని పేర్కొన్నారు. ఆదివాసీలకు పని కల్పించాల్సిన రోజులకు నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, చట్టాన్ని అమలు చేయకపోవడం వల్ల వలసలు పెరుగుతున్నాయని, వ్యవసాయ వేతనాలు స్థిరీకరణకు ఈ చట్టం తోడ్పడుతుందని వివరించారు. ముఖ్యంగా ఆదివాసీ మహిళలు, యువత ఈ చట్టం వల్ల లబ్ధి పొందుతున్నారని, కానీ సవరణలతో ఇది ఎత్తివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని హెచ్చరించారు. 100 రోజులను 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి మోసం చేస్తున్నారని, నిజానికి ఇది పథకాన్ని ఎత్తివేయడానికి తురుపు ముక్క మాత్రమేనని తెలిపారు. పట్టణాలకు కూడా ఈ పథకాన్ని విస్తరించాలని వామపక్షాలు డిమాండ్ చేశారు.ఆదివాసీ ప్రజలు, పేదలు, వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి రైతులు, పట్టణ శ్రామికులు అందరూ ఈ కుట్రలను ప్రతిఘటించి చట్టాన్ని కాపాడుకోవాలని పి. అప్పల నరస విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి. దాస్, మండల కమిటీ కార్యదర్శి ఎస్. ధర్మన్న పడాల్, జిల్లా నాయకులు ఎస్. చిట్టి బాబు తోపాటు మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సినీ నటి వాసుకీ (పాకీజా) ను ఆదుకుంటాం, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆలమూరు, డిసెంబర్ 17(అఖండ భూమి న్యూస్):**బొబ్బర్లంక వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న పాకీజా ను పరామర్శించి, ఆర్థికసాయం చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.తెలుగు సినిమాలో వెలుగు వెలిగి నేడు దీన స్థితిలో ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామంలోని శ్రీరామ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న నటి వాసుకీ (పాకీజా) ఆదుకుంటామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బొబ్బర్లంక లోని ఆశ్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు వెళ్లి ఆమెను పరామర్శించారు.ఒకప్పుడు 608 పైగా తెలుగు సినిమాల్లో నటించి, తన కామెడీతో ప్రేక్షకులను అలరించిన ఆ మహానటి, నేడు వృద్ధాశ్రమంలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తంచేశారు, అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రస్తుతం తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు.ఆమె పరిస్థితి తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి కుటుంబం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనకు అండగా నిలిచారని ఆమె తెలిపారన్నారు.ప్రస్తుతం నటి వాసుకీ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, బొబ్బర్లంకలోని శ్రీరామ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కలిసి, ఇక్కడ జీవించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వయంగా పాకీజా ఉంటున్న వృద్ధాశ్రమానికి వెళ్లి ఆమెను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కొంత ఆర్థిక సహాయం అందించి, శాలువాతో సత్కరించారు. అలాగే పాకీజాకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు.

# స్వయంపాలన రాష్ట్ర సాధన పోరాటలకు ప్రజలను సిద్ధం చేయాలి



**జి.మాడుగుల, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ..సమరెడ్డి మాణిక్యం దండకారణ్య ఉద్యోగ సమితి జాతీయ కార్యదర్శి పిలుపు! స్వయంపాలన దిశగా కొనసాగించడానికి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని మాణిక్యం పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ ప్రకారం 5, 6 వ షెడ్యూల్స్ అనుసరించి ఆయా ప్రాంతాల ఆదివాసులను పరిపాలన దక్షకులుగా తయారు చేసే సర్వత్రా ఆదివాసులను చెయ్యాలని లేని పక్షంలో ఆ ప్రాంతాలను స్వయంపాలన పాలిత ప్రాంతాలుగా ప్రకటించి రాజ్యాధికారం ఆదివాసులకు అప్పగించాలని భారత రాజ్యాంగంలో రాజ్యాంగం 5వ షెడ్యూల్ స్పష్టం చేస్తుందని మాణిక్యం అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి సుమారు 80సంవత్సరాలు దాటినప్పటికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోక పోగ, దేశ పాలక వర్గాల చేతుల్లో హత్యలకు గురవుతున్నారని, తీవ్రమైన దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. భారత రాజ్యాంగపర ఆదివాసీ హక్కులు, చట్టాలు భారత పాలకులు అమలు చేయటంలో భారత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యింది కనుక ఆదివాసులకు స్వయంపాలన అధికారం అప్పగించాలని దండకారణ్య విమోచన సమితి సలహా దారులు, దండకారణ్య ఉద్యోగ సమితి జాతీయ కార్యదర్శి సమరెడ్డి మాణిక్యం డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం%ఁ% అనుసరించి 5వ షెడ్యూల్ భూభాగ ప్రాంతాన్ని స్వయంపాలన రాష్ట్రాలుగా ప్రకటించాలనే ఏకైక డిమాండ్ తో దేశావ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలలో కొనసాగుతున్న ఆదివాసి రాజకీయ ప్రతినిధులు స్వయంపాలన ఉద్యమాలకు ప్రజలను సిద్ధం చేయాలని మాణిక్యం కోరారు. ఆ దిశలో ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాల మేధావులు కూడ ఆలోచన చేయాలని కోరారు. భూమి ప్రత్యక్షలైన ఆదివాసీలను పరిపాలించే హక్కును వలస పాలకులు ఏనాడు స్వాతంత్ర భారతావనిలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోక కటిక పేదరికంతో కన్నీల్లు విడుస్తూ పాలకులతో జీవన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ దేశాన్ని రెండు వందలేళ్లుగా పాలించిన బ్రిటిష్ సామ్రాజ్యంతో వీసిగి స్వాతంత్ర పోరాటానికి పురుడు పోసి దేశానికి స్వతంత్రం అందించటానికి మార్గదర్శకులైన ఆదివాసులు నేడు దోపిడీ దారులతో కుమ్మక్కవుతున్న భారత పాలకుల ఆగడాలను భరించలేక దేశ సంపదను కాపాడుటకు సహకారం అందించే మేధావులతో, మానవత్వ వాదులతో మమేకమై స్వయంపాలన పోరాటాలు చేస్తున్నారని అన్నారు. దేశ సంపదను కాపాడుటకు ప్రయత్నం చేస్తున్న ఆదివాసులను భూమీద లేకుండా చేయుటకు దోపిడీ దారులు నేటి పాలకులతో కుమ్మక్కై భారత దేశ ఆదివాసులను అంతం చేస్తున్నారని మాణిక్యం ఆవేదన వ్యక్తం చేసారు. ఇదిలా ఉండగా భారత పాలక వర్గంలో కొంతమంది దోపిడీ దారులు ఆదివాసులలో కొంత మందిని ఎంచుకొని ఆదివాసులను కూడా దోపిడీ దారులుగా మలుస్తూ ఆదివాసులే ఆదివాసీలపై దాడులు చేసే విశ సంస్కృతిని పెంచి పోషిస్తున్నారని అన్నారు. ఆదివాసులే తమ ఆదివాసీ హక్కులకోసం పోరాటం చేసే ఆదివాసీ బిడ్డలపై, సంఘ నాయకులపై దాడులు చేసి చంపడమనేది తన పిల్లను తానే మింగినట్లని ఇది చాలా తీవ్రమైన విచారించ దగ్గ విషయమని అన్నారు. ఇంత నీచమైన పద్ధతులను పరాయి పాలకులు బ్రిటిష్ వాళ్ళుకూడా అవలంభించిన పాపాన పోలేదని మాణిక్యం అన్నారు. ఈ పరిస్థితులలో భారత ఆదివాసీలు దేశంలో వివిధ పార్టీల్లో ఉన్న ఆదివాసీ నాయకులు, ఆదివాసేతరా సంఘాల్లో ఉన్న ఆదివాసీ ఉద్యమ కారులు, ఆదివాసీ ప్రజా సంఘాలు నేడు మనం దేని కోసం పోరాటం చెయ్యాలో తాము ఆలోచన చెయ్యాలని ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని మాణిక్యం విజ్ఞప్తి చేస్తూ దేశ ఆదివాసులెదుర్కొంటున్న సకల సమస్యలకు ఏకైక మార్గం స్వయంపాలన రాష్ట్రాధికారంతో కూడిన స్వయంపాలిత రాష్ట్రాలుగా 5వ షెడ్యూల్ భూభాగాన్ని ప్రకటించాలని డిమాండ్ తో మనమంతా ఉద్యమం ఉధృతం చెయ్యాలని అన్ని సంఘాలకు ఆయన చూపించారు.

# కూటమి పాలనలో రహదారుల అభివృద్ధి వేగవంతం.



**ఆలమూరు, డిసెంబర్ 17(అఖండ భూమి న్యూస్):**ఎమ్మెల్యే బండారు కృషితో రహదారుల నిర్మాణం,ఆలమూరు మండల తెదేపా నాయకులు.బుధవారం రహదారి నిర్మాణాన్ని పరిశీలించిన నాయకులు.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో ఆలమూరు మండలంలో రహదారుల అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, వైట్ల శేషుబాబు, రాంబాబు తదితరులు పేర్కొన్నారు.బుధవారం వారు కొత్తూరు సెంటర్లో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఇక్కడ్డ వర్షాలు పడ్డ సర్వీసుకు, పెనికేరు, జొన్నాడ,కొత్తూరు సెంటర్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారి నిర్మాణం జరిగిందని వారు తెలియజేశారు. కొత్తూరు సెంటర్ నుంచి చింతలూరు సెంటర్ వరకు రహదారి మరమ్మత్తు జరుగుతుందన్నారు. చింతలూరు సెంటర్ నుంచి వెదురుమూడి వరకు రహదారి నిర్మాణానికి త్వరలో ప్రణాళికలు పూర్తవుతాయన్నారు. పినపళ్ల నుంచి వరల కాలువ రహదారి వరకు రూ.1.21 కోట్లతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. గత వైసిపి పాలనలో ఒక్క రహదారిని నిర్మించడం కానీ కనీసం రోడ్లపై గుంతలు పూడ్చడం కానీ జరగలేదన్నారు. దానితో ప్రధాన రహదారులతో పాటు గ్రామాల్లోని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటన్నిటిని నిర్మించాల్సిన, మరమ్మత్తు చేయాల్సిన పూర్తి భారం అంతా కూటమి ప్రభుత్వం పైనే పడిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి రహదారిని అభివృద్ధి చేసే బాధ్యత కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తీసుకున్నారని, నిధుల మంజూరుకు కృషి చేస్తున్నారని వారు తెలియజేశారు. రహదారుల నిర్మాణంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై ఆదరాభిమానాలు మరింత పెరిగాయని వారు వ్యాఖ్యానించారు. బండారు అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే బండారు అని, కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా జరుగుతున్నాయని వారు తెలియజేశారు.

## మల్లిపూడి నాగేశ్వరరావు దశదినకర్మ లో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సోదరి భర్త మల్లిపూడి నాగేశ్వరరావు ఇటీవలే మృతి చెందారు. కాకినాడలోని నాగేశ్వరరావు స్వగృహంలో బుధవారం దశదినకర్మలో పాల్గొని తన మేనమామ నాగేశ్వరరావుకు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. ఆయన వెంట కాకినాడ టౌన్ టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు, కాకినాడ జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఉండవల్లి వీర్రాజు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుద్ధ సత్తిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, కిర్లంపూడి మండల టిడిపి నాయకులు తూముకుమార్, యర్ర మిల్లి సీఎం, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి, కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షులు గండే శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణూతల కాటమరాజు గంగాభవాని స్వామి వార్లను దర్శించుకున్న ఎరిక్షన్ బాబు.



**యర్రగొండపాలెం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పెద్దారవీడు మండలం గుండంచెర్ల గ్రామం లోని శ్రీ వేణూతల కాటమరాజు గంగాభవాని స్వామివార్ల దేవస్థానం నందు బుధవారం నాడు యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవస్థానంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం ప్రారంభించారు.స్వచ్ఛ భారత్ పథకం కింద 10 యూనిట్ల మరుగుదొడ్లు (వ్యయం ?30 లక్షలు) నిర్మాణానికి స్థల పరిశీలన నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు,అధికారులు,టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యు ఎఫ్ ఎస్ సర్వేను ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలి

ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని



**చెరుకుపల్లి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యుఎఫ్ఎస్ సర్వేను ప్రతి ఒక్క అధికారి సిబ్బంది చిత్తశుద్ధితో త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో షేక్ మెహబూబ్ సుభాని అన్నారు. బుధవారం చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీ గోపాల్ మాట్లాడుతూ సర్వే యొక్క విధానం, ఫీల్డ్ స్థాయి అమలు, డేటా సేకరణ, సేకరించిన డేటాను అప్లోడ్ చేసే ప్రక్రియ ,సర్వేలోఎదురయ్యే సమస్యలను అధిగమించే విధానం తదితర విషయాల గురించి సమగ్రంగా శిక్షణ కార్యక్రమం ద్వారా సిబ్బందికి వివరించారు. ఈ సర్వే ను ఈనెల 18వ తేదీ నుండి జనవరి/ 12 /2026 లోపు పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. సర్వే చేసే విధానంలో సిబ్బంది అలసత్వంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎం జి ఓ రహమాన్, డిప్యూటీ ఎంపీడీవో కేవీఏ శ్రీనివాసన్, సచివాలయ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ,సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన్య ప్రాణులను చంపితే కఠిన చర్యలు. మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఐ ఎఫ్ ఎస్.



**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటికి హాని కలిగిస్తే కఠిన శిక్షలు తప్పవని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఐ ఎఫ్ ఎస్ అన్నారు.ఈ రోజు డిప్యూటీ డైరెక్టర్,ప్రాజెక్ట్ టైగర్ మార్కాపూర్ వారు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం సర్కిల్ లో వున్న ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్కో చెందిన ఏ ఈ లు,లైన్ ఇన్స్పెక్టర్,జూనియర్ లైన్మెన్ లతో సమావేశం ఏర్పాటు చేసారు.అడవులకు సమీపముల వున్న గ్రామాలలో మరియు వన్యప్రాణులు తిరిగే రెవిన్యూ కొండలు,తుప్పలు కలిగి వున్న గ్రామాలలోని పొలాలలో అక్రమ విద్యుత్ తీగల వల్ల అడవి జంతువులను కొందరు చంపుతున్నారని, ఇది చట్టరీత్యా నేరమని అన్నారు.ఫారెస్ట్ డి డి ,విద్యుత్ శాఖ జాయింట్ యాక్షన్ తో గ్రామాలలో ప్రజలకు వన్యప్రాణులకు కరెంటు పెట్టి వాటికి హాని కలిగిస్తే వారిపై వన్యప్రాణి సంరక్షణచట్టం 1972 సెక్షన్ 9 ప్రకారం మరియు కరెంటు తరుపున పోలీస్ కేసులు వారిపై ప్రయోగించి వన్యప్రాణుల కరెంటు పెట్టి చంపుటను రెండు డిపార్ట్మెంట్ లు ఉమ్మడిగా గ్రామాలలో తిరిగి వేటను పూర్తిగా ఆపి ప్రజలకు వన్యప్రాణి సంరక్షణ కలిగించి సంరక్షణలో అందరిని భాగస్వాములను చేద్దాం అన్నారు.వన్యప్రాణులకు కరెంటు పెడితే వారిపై ఫారెస్ట్, పోలీస్,ఎలక్ట్రికల్ కేసులు నమోదు చేయటం జరుగుతుంది అని డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ షేక్ ఐ ఎఫ్ ఎస్ హెచ్చరిక జారిచేసారు.

# సమీకృత కుటుంబ సర్వే విజయవంతం చేయాలి.

సచివాలయ సిబ్బందికి శిక్షణ.



**జి.మాడుగుల డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బందికి సమీకృత కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ నిర్వహించారు సర్వే ఉద్దేశ్యం, విధానం, భవిష్యత్ ఉపయోగాలపై విస్తృతంగా వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన వారికే చేరేలా చేయడమే లక్ష్యంగా సమీకృత కుటుంబ సర్వేను చేపట్టిందని తెలిపారు. ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా విడివిడిగా ఉన్న కుటుంబ సమాచారాన్ని ఒకే సర్వేలో నమోదు చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన కుటుంబ సభ్యుల సంఖ్య, ఆధార్ వివరాలు, విద్య, వృత్తి, ఆదాయం, భూమి, ఇల్లు, రేషన్ కార్డు, పెన్షన్, ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధి, ఆరోగ్య, సామాజిక స్థితి వంటి సమగ్ర సమాచారాన్ని నమోదు చేస్తారని వివరించారు. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం భవిష్యత్తులో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సమీకృత కుటుంబ సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేయడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీఓ తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసే సమయంలో ఈ కార్డే ప్రధాన ఆధారంగా ఉపయోగ పడుతుందని, వేర్వేరు సర్టిఫికెట్లు తీసుకురావాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ఈ సర్వే ఆధారంగా సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని సులభంగా గుర్తించడం, అనర్హులు లబ్ధి పొందకుండా అడ్డుకోవడం, నిజమైన పేదలకు పథకాల లబ్ధి చేరేలా చేయడం, పారదర్శకత పెంచడం, సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. సర్వే నిర్వహించేందుకు ఇంటింటికి వచ్చే సచివాలయ సిబ్బందికి ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని డిప్యూటీ ఎంపీడీఓ విజ్ఞప్తి చేశారు. సరైన సమాచారం ఇవ్వడం ద్వారా తమకు వచ్చే సంక్షేమ పథకాల లబ్ధి కోల్పోకుండా చూసుకోవచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ఎస్.టి కమిషన్ చైర్మన్ సుడిగాలి పర్యటన నాణ్యతలేని సరఫరాలపై కఠిన చర్యలు




**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి బుధవారం నాడు వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని గిరిజన ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా బోడిగూడెం, ఇటుకులకోట, రాజానగరం, చేగొండిపాలెం, కె.ఆర్.పురం తదితర ప్రాంతాల్లోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో ఆశ్రమ పాఠశాలలకు కూరగాయలు సకాలంలో సరఫరా కావడం లేదని, సరఫరా అవుతున్న కూరగాయలు కుళ్లిపోయినవిగా, నాణ్యతలేనివిగా ఉన్నాయని గుర్తించారు. అలాగే మెనూ ప్రకారం ఒక్కో కోడి గుడ్డు కనీసం 50 గ్రాములు ఉండాల్సి ఉండగా, సరఫరా అవుతున్న గుడ్లు కేవలం 30 నుంచి 35 గ్రాముల బరువు మాత్రమే ఉండడం పట్ల చైర్మన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ లోపాలపై స్పందించిన చైర్మన్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ అధికారులకు తక్షణమే కూరగాయలు, కోడి గుడ్ల సరఫరా చేస్తున్న కాంట్రాక్టును రద్దు చేసి, స్థానిక వెండర్ల ద్వారా నాణ్యమైన సరఫరా చేపట్టాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. అదేవిధంగా బోడిగూడెం గర్ల్స్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొత్తంగా గిరిజన విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎస్.టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించి, లోపాలపై కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు.

## కొయ్యూరు బాయ్స్ 1 తరగతి గదులు వసతి భవనాలు

4.7 కోట్లు నిధులు, 200 బెడ్లు మంజూరు

ఏ టి డబ్ల్యూ క్రాంతి కుమార్



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు బాలుర (1) ఆశ్రమ పాఠశాల కు తరగతి గదులు సిబ్బంది క్వాటర్స్ నిర్మాణానికి 4.7 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని ఏ టీ డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొయ్యూరు బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కొరకు తరగతి గదులు ఉపాధ్యాయులకు క్వార్టర్స్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి అన్నారు. అలాగే రాజేంద్రపాలెం, కొమ్మిక, రామనాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలకు 200 బెడ్లు ను అధికారులు మంజూరు చేశారని తెలియజేశారు. భవన నిర్మాణాలు నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు

## కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ కుమార్ నియామకం

హర్షం వ్యక్తం చేసిన కీర్తి వెంకట సుభాష్



**ప్రత్తిపాడు, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ కుమార్ ను పార్టీ అధిష్టానం రెండోసారి నియమించడంతో ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట సుభాష్ మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన జ్యోతుల నవీన్ రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుండి వచ్చినా సరే తన రాజకీయ ప్రస్థానాన్ని ఇర్రిపాక సర్పంచిగా ప్రారంభించి జగ్గంపేట జడ్పిటిసి సభ్యుడిగా,జిల్లా పరిషత్ చైర్మన్ గా,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా పనిచేసి తెలుగుదేశం పార్టీకి కాకినాడ జిల్లాలో పూర్వ వైభవం తెచ్చిన నాయకుడు నవీన్ అని కొనియాడారు.చిన్న కార్యకర్త నుంచి మొదలుకొని నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు జిల్లాలో అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తిగా జ్యోతుల నవీన్ పేరు తెచ్చుకున్నారని,ఆయన సేవలను గుర్తించి మళ్లీ అధిష్టానం ఆయనకు రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి,సహకరించిన జిల్లా నేతలతో పాటు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సుభాష్ అన్నారు.మళ్లీ నూతన జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయదంకా మోగించాలని ఆశాభావం వ్యక్తం చేసారు

## బూధ రాళ్ల లో పంచాయతీల పునర్విభజన గ్రామ సభ

సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** బూధ రాళ్ల పంచాయతీని గరిమండ, బాలరేవుల, బూధరాళ్ల పంచాయతీలుగా పునర్విభజన చేయాలంటూ గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం సచివాలయంలో పంచాయతీల పునర్విభజన గ్రామసభ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తమ పంచాయతీ నుండి మండల కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 40 కిలోమీటర్ల దూరం కావడంతో పని భారంతో పాటు సమయం వృధా అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలు పునర్విభజన చేయడం ద్వారా ప్రజలకు మేలైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బూధ రాళ్ల, బాలరేవులు, గరిమండ పంచాయతీలుగా పునర్విభజన చేయాలంటూ ఏకగ్రీవంగా ప్రజలందరూ తీర్మానం చేశారు. ఇంతటి సదవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి పంచాయతీ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే లీలా కృష్ణ, ఎంపిటీసీ వంకల కుమారి పెసా కమిటీ సభ్యులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీశైలం దేవస్థానం ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణం లోని వీరభద్ర స్వామీ ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.
శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## జువ్వల జగ్గయ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మురళీరాజు




**ప్రత్తిపాడు డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో లిమాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ తల్లి జగ్గయ్యమ్మ ఇటీవల కాలంలో మరణించారు వారి కుటుంబాన్ని పరామర్శించి జగ్గయ్యమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు దెందుకూరి హరిరాజు ,జువ్వల దొరబాబు తూపాటి బాబ్జి సిద్ద అప్పలరాజు ,గళ్ళ నాగరాజు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేట రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే నిర్వహణ

హాజరైన ప్రముఖులు 75 సంవత్సరాలు పైబడిన పెన్షనర్స్ కు ఘన సన్మానం








**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులో గల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ భవనము నందు అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ అధ్యక్షతన పెన్షనర్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, ఎమ్మార్వో రమేష్ , ఎండిఓ చంద్రశేఖర్, జగ్గంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెంట్ డాక్టర్ ప్రణీత్, ఎంఈఓ సుబ్రహ్మణ్యం, ఎస్బిఐ మేనేజర్ నవీన్ కుమార్, ఉప ఖజానా సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. ఎమ్మార్వో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెన్షన్ రావడానికి ముఖ్య వ్యక్తి డీఎస్ నకారా అని ఆయన పెన్షనర్స్కు చేసిన సేవలను కొనియాడారు. ఎంతో వ్యయ ప్రయాసలతో సుప్రీంకోర్టులో కేసు వేసి వాదించిరి నాటి చీఫ్ జస్టిస్ వై.వి చంద్రచూడు పెన్షన్ బిక్ష కాదు హక్కు అని చారిత్రక మైన తీర్పు ఇచ్చారని ఆనాటి నుండి నేటి వరకు పెన్షనర్ల కు వెలుగు నింపిన మహానుభావులను స్మరించుకోవడం సాంప్రదాయక వస్తుందని తెలిపిరి. మరొక ముఖ్య అతిథి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ , ఎంపీడీవో చంద్రశేఖర్ , ఎస్బిఐ సీనియర్ మేనేజర్ నవీన్ కుమార్ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ ప్రణీత్ మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, ట్రెజరీ అధికారి సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షనర్ల కు ఎప్పుడు ఏ విధమైన సహాయ సహకారాల ను కోరిన అందిస్తామని మా వద్దకు నేరుగా వచ్చి కలవాలని తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపిరి . సమావేశంలో 75 సంవత్సరాలు నిండిన సీనియర్ పెన్షనర్స్ సిహెచ్ సత్యనారాయణ, జి పాపారాజు, తమటం నాగేశ్వరరావు , సిహెచ్ సుబ్రమణ్యం, సిహెచ్ నారాయణ శర్మ, సిహెచ్ జోసెఫ్ లను ఆహుతులు ఘనంగా సన్మానించిరి. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మల్లేశ్వర రావు గారు మాట్లాడుతూ పెన్షనర్ ఈరోజున పండగ జరుపుకుంటు న్నామంటే అది నకారా వై.వి చంద్ర శూడ్ విశేషమైన కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చంద్రమౌళివెంకట శాస్త్రి , కోన బాబు , హెచ్ వి ఆర్ జోషి , రెడ్డి సుబ్బారాయుడు , ఇళ్ళ బుద్ధాజీ వెంకటేశ్వరరావు, సిహెచ్ సూర్యప్రకాశరావు పడాల వీర వెంకట సత్యనారాయణ , ఉమామహేశ్వరి జేఈఎం కుమారి ఐసిడిఎస్ మేడం తదితరులు పాల్గొన్నారు

## గండి పోచమ్మ ఆలయ రక్షణకు జీఓలు కూటమి ప్రభుత్వానికి పాలాభిషేకంతో కృతజ్ఞతలు




**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పోలవరం ప్రాజెక్టు ముంపు బారిన పడే ప్రమాదంలో ఉన్న స్వయంభూ మాతృశ్రీ గండి పోచమ్మ తల్లి ఆలయాన్ని రక్షిస్తూ అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతలు తెలుపుతూ పి. గొందూరు గ్రామస్తులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవీపట్నం మండలంలోని మాతృశ్రీ గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఆలయ పాలకమండలి చైర్మన్ మలుగుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే అతి పెద్ద బహుళార్ధ సాధక ప్రాజెక్టులలో ఒకటైన పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపుకు గురయ్యే పరిస్థితుల్లో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం పి. గొందూరు గ్రామంలో వెలసిన స్వయంభూ మాతృశ్రీ గండి పోచమ్మ తల్లి ఆలయాన్ని గిరిజనుల మనోభావాలు, భక్తుల మత విశ్వాసాలను గౌరవిస్తూ ముంపు నుంచి రక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసి ప్రభుత్వం జీఓలు జారీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దేవాలయాన్ని కాపాడేలా నిర్ణయం తీసుకున్నందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, పర్యాటక%-%సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, పోలవరం ప్రాజెక్టు ఉన్నతాధికారులకు పాలాభిషేకం ద్వారా కృతజ్ఞతలు తెలియజేశామని తెలిపారు. జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు ప్రారంభం నుంచి గండి పోచమ్మ తల్లి ఆలయం సంవత్సరంలో సగం కాలం నీట మునిగే పరిస్థితి ఉండేదని, దీనిని గుర్తించిన కూటమి ప్రభుత్వం ఆలయ రక్షణ గోడ నిర్మాణానికి జీఓ జారీ చేసి నిధులు విడుదల చేయడం ద్వారా గిరిజనులు, భక్తుల మనోభావాలను కాపాడిందన్నారు. ఈ ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు రాజకీయాలకు తావులేకుండా అన్ని పార్టీలూ కలసి సహకరించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గోళ్ళ చంటి బాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టును శరవేగంగా ముందుకు తీసుకెళ్తూ గోదావరి ఒడ్డున స్వయంభుగా వెలిసిన శ్రీ గండి పోచమ్మ తల్లి ఆలయ రక్షణకు రూ.207 కోట్ల 58 లక్షలు మంజూరు చేసి జీఓ జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఇందుకు కూటమి ప్రభుత్వం, జలవనరుల శాఖ, దేవదాయ శాఖ అధికారులు, ఏపీ జెన్కో, ఈవోలకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కారం రామన్న దొర మాట్లాడుతూ, గండి పోచమ్మ తల్లి ఆలయ రక్షణ గోడ దేశ చరిత్రలో ఒక విశిష్ట అధ్యాయంగా నిలిచిపోతుందని, తమ పార్టీ తరఫున అన్ని శాఖలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు మాట్లాడుతూ, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల భక్తులకు ప్రసిద్ధిగాంచిన తమ గ్రామ ఇలవేల్పు దేవత మాతృశ్రీ గండి పోచమ్మ తల్లి ఆలయ రక్షణకు కేబినెట్ తీర్మానం చేసి నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి గ్రామం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ, పనులు సజావుగా జరిగేందుకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల నాయకులు, ఆలయ పాలకమండలి సభ్యులు, గ్రామ కమిటీ ప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అభివృద్ధి చేయడమే టిడిపి లక్ష్యం.

ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ బాబు.



**తుగ్గలి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల లో అభివృద్ధి పనులు చేయడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ అన్నారు. బుధవారం మండలం పరిధిలోని మారెళ్ళ? బొందిమడుగుల గ్రామాల మధ్యన నూతనంగా రూ 49.50 లక్షల తో నిర్మించిన బ్రిడ్జి ను, బొందిమడుగుల గ్రామంలో రూ 9.00 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చౌడప్ప, సింగల్ విండో డైరెక్టర్ మోహన్, సర్పంచు సలహాదారుడు ప్రతాప్ యాదవ్, టిడిపి నాయకులు వెంకటరాముడు, జిన్నా మాబు, ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఎం రమేష్, వడ్డే రంగస్వామి, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కు మేళతాళాలు, డ్రమ్స్ వాయిద్యాల మధ్య బాణా సంచులు కాల్చుతూ ఘన స్వాగతం పలికి, శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. మారెళ్ళ ,బొందిమడుగుల గ్రామాల మధ్య ఉండే బ్రిడ్జి కూలిపోవడంతో ఈ గ్రామాల మధ్య ప్రజలు రాకపోకులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అన్నారు.5 సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణ పనులు ను గత వైసిపి ప్రభుత్వం చేపట్టలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో రవాణా సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి గ్రామం లో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం, పాఠశాలలకు ఎంతమంది విద్యార్థులు వెళుతుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ15 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఉచిత, సిలిండర్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హత బట్టి రూ4 వేలు, రూ 6 వేలు,రూ 10 వేలు,రూ 15 వేలు కు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సహకార సంఘం అధ్యక్షులు వై ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, పి ఆర్ డి ఈ శేషయ్య, ఈ వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ దేవనబండ దశరథ రామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం అగ్నిప్రమాద బాధితులకు కంబాల శ్రీనివాసరావు ఆర్థిక చేయూత



**గోకవరం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయి నిరాశ్రులైన బాధిత కుటుంబాలకు కంబాల శ్రీనివాసరావు మానవీయ చేయూతను అందించారు. ఈ ఘటనలో రెండు తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమై ఐదు కుటుంబాలు రోడ్డున పడిన విషయం తెలిసిందే. ముమ్మన గంగరాజు, ముమ్మన పెద్దకాపు, యల్లంశెట్టి వీర్రాజు, యల్లంశెట్టి వెంకటరమణ, కర్ణం నూక రత్నం కుటుంబాలకు చెందిన ఇళ్లు కాలిపోగా, సుమారు రూ.15 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తీవ్రంగా చలించిపోయి బాధితులకు తన వంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి రూ.6,000 నగదు, 25 కిలోల బియ్యం అందించనున్నట్లు ప్రకటించారు. ఆయన వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేకపోవడంతో, రామసేన సభ్యులు మరియు బీజేపీ నాయకులు బుధవారం మల్లవరం గ్రామానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి భరోసా కల్పించిన అనంతరం, కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన మేరకు ఒక్కో కుటుంబానికి రూ.6,000 నగదు, 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ సహాయం తమకు ఎంతో ఊరటనిచ్చిందని బాధితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, గని రాజు, మండే గౌతమ్, అంబటి శ్రీను, ధార శ్రీను, నందూరి దుర్గారావు తదితరులు పాల్గొని సహాయక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నసమారాధనకు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళం



**గోకవరం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ గ్రామంలోని శ్రీ వల్లిదేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయం వద్ద ఈనెల 23వ తేదీన నిర్వహించనున్న అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి రూ.25 లక్షల వ్యయంతో వేలాయుధం తయారు చేయించడం జరుగుతోందని తెలిపారు. అలాగే కోరుకొండ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఆలయాల అభివృద్ధికి ఇప్పటికే లక్షల రూపాయలు విరాళాలుగా అందజేశామని పేర్కొన్నారు. ఇటీవల కోరుకొండలో నిర్వహించిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు భక్తుల విశేష భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా సాగాయని ఆయన తెలిపారు. షష్టి మహోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 23న నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి తన వంతు సహకారంగా లక్ష రూపాయల విరాళం అందించడం ఆనందంగా ఉందని కంబాల శ్రీనివాసరావు అన్నారు. భక్తుల సౌకర్యం, ధార్మిక కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు అచ్చారావు, మధు, శ్రీను, గణేష్, నాగు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి "డివిడి ప్రసాద్"




**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబీకులను దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ చుట్టుబంద గ్రామంలో సంబంధించిన అగ్ని ప్రమాదంలో పొట్టిక నూకాలమ్మ తాటాకిల్లు దగ్ధమై బాధిత కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాద్ పరామర్శించి ట్రస్ట్ తరపున 3 వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు దాతలు తాళ్ళ గంగాధరన్, చింతపల్లి కి చెందిన సాయి, విశాఖకు చెందిన శ్రీదేవి, నాగేంద్ర ప్రసాద్ ను అందజేసిన విరాళం 3500 రూపాయలు కలిపి మొత్తం 6,500 రూపాయల విరాళాన్నిబాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని, కోవ్వూరు రైల్వే స్టేషన్‌లో సంబంధిత రైళ్ళను తిరిగి నిలుపుదల చేసేందుకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా రైల్వే శాఖ మంత్రి

అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకువెళ్లిన ఎంపీ పురందేశ్వరి,



DR. D. PURANDESWARI
Member of Parliament (Lok Sabha)
BJP State President - Andhra Pradesh
CHAIRPERSON–
• PARLIAMENTARY COMMITTEE ON EMPOWERMENT OF WOMEN
• COMMONWEALTH WOMEN PARLIAMENTARIANS (INDIA REGION)

Member:
• Parliamentary Standing Committee on Education, Women, Children, Youth and Sports
• House Committee, Lok Sabha
• Parliamentary Consultative Committee on Ministry of Consumer Affairs, Food & Public Distribution
• CWP International Steering Committee

-2-

Further, due to good industrial development in and around Anaparthi town, there is a huge demand from the industrial workers, commuting by road between Rajahmundry - Anaparthi and Anaparthi - Samalkota for providing a halt at Anaparthi Railway station. Providing stoppage to Train No. 12806/12805 Janmabhoomi express at Anaparthi will benefit the economically weaker section people of the area who are working in the small scale industries in and around Anaparthi, to commute safely at economical cost.

Hence, it is requested to issue suitable instructions to the concerned authorities to restore the halt at Kovvur for Train Nos. 17644/17643 & 17656/17655 Circar Express, Train No. 13352/13351 Bokaro Express, Train No. 18521/18522 Tirumala Express & Tr.no.17239/17240 Simhadri express and to arrange to provide halt for the Train No. 12806/12805 Janmabhoomi express at Anaparthi.

Regards

Yours sincerely,
(Dr. D. Purandeswari)

Office Add.: Room No. 201, 'B' Block, Parliament House Annexe Extension Building, New Delhi-110001
Telephone: 011-23035738, 011-21410273
E-mail: purandeswari.mp@mpls.sansad.in, purandeswari@gmail.com
Residence: 9, Talkatora Road, New Delhi-110001

**రాజమహేంద్రవరం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్థికంగా చౌకైన, సురక్షితమైన ప్రయాణ మాధ్యమాన్ని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికుల సౌకర్యార్థం పార్లమెంట్ హౌస్‌లో రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారిని కలిసి, విజయవాడ%-% రాజమహేంద్రవరం, విజయవాడ సెక్షన్‌లోని కోవ్వూరు రైల్వే స్టేషన్‌లో గతంలో ఆగి, కోవిడ్%-%19 మహమ్మారి అనంతరం నిలుపుదల రద్దు చేసిన పలు రైళ్ళను ఆయన దృష్టికి తీసుకువచ్చాను.

17644/17643 %ఽ% 17656/17655 సర్కార్ ఎక్స్‌ప్రెస్

13352/13351 బొకారో ఎక్స్‌ప్రెస్

18521/18522 తిరుమల ఎక్స్‌ప్రెస్

17239/17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్

పై రైళ్ళ నిలుపుదలలు రద్దు కావడంతో గత 6 సంవత్సరాలుగా ప్రయాణికులుముఖ్యంగా రైతులు, ఉద్యోగులు, భక్తులు తదితరులురైల్వే అనే ఆర్థికంగా చౌకైన, సురక్షితమైన ప్రయాణ మాధ్యమాన్ని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ?? కావున, రానున్న పుష్కరాలను కూడా దృష్టిలో పెట్టుకొని, కోవ్వూరు రైల్వే స్టేషన్‌లో సంబంధిత రైళ్ళను తిరిగి నిలుపుదల చేసేందుకు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా మంత్రి గారిని కోరడమైనది.మంత్రి గారు సానుకూలంగా స్పందించారు.

# ఏజెన్సీ ఖనిజ సంపదపై మైనింగ్ మాఫియా

# దాడి చట్టాలకు తూట్లు, ప్రజారోగ్యానికి ముప్పు








**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఐదవ షెడ్యూల్ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల హక్కులను కాలరాస్తూ మైనింగ్ మాఫియా విచ్చలవిడిగా ఖనిజ సంపదను దోచుకుంటోందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్ర ఆరోపణలు చేశారు. రాజ్యాంగం ప్రత్యేకంగా గుర్తించిన ఐదవ షెడ్యూల్ భూభాగం అనేది ఆదివాసుల పరిరక్షణ, అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడినదని, ఈ ప్రాంతాల్లో భూమి, అడవి, నీరు, ఖనిజ సంపదపై సంపూర్ణ హక్కులు స్థానిక ఆదివాసులకే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఆ హక్కుల రక్షణ కోసమే 1874 షెడ్యూల్ డిస్ట్రిక్ట్ చట్టం, 1917 ఏజెన్సీ ట్రాక్ట్స్ చట్టం, 1/59 ఎల్‌టిఆర్ చట్టం, 1/70 చట్టం, పీసా చట్టం వంటి అనేక చట్టాలు రూపొందించబడ్డాయని గుర్తు చేశారు. బిర్సా ముండా, కొమరం భీమ్, కారం తమన్న దొర, పూరెం సింగరాజు దొర వంటి మహనీయుల పోరాటాల ఫలితంగానే ఈ హక్కులు ఆదివాసులకు దక్కాయని తెలిపారు. అయినప్పటికీ పాలకవర్గాలు, రాజకీయ పార్టీలు, నాన్ ట్రైబల్స్ కలిసి ఆదివాసుల సంపదను దోచుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో నల్లరాయి, గ్రానైట్ క్వారీలు బినామీల పేర్లతో సాగుతూ వాస్తవ లాభాలు నాన్ ట్రైబల్స్‌కే చేరుతున్నాయని ఆయన ఆరోపించారు. మైనింగ్ కారణంగా పంట పొలాలు దెబ్బతింటున్నాయి, నివాస గృహాలు పగిలిపోతున్నాయి, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. గంగవరం మండలం ఓజు బంద గ్రామ ప్రాంతాల్లో కొనసాగుతున్న నల్లరాయి క్వారీల వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికార యంత్రాంగం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. నర్సాపురం, చుప్పరిపాలెం ప్రాంతాల్లో కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నా, క్వారీలు మారుతున్నా గ్రామాభివృద్ధి మాత్రం శూన్యంగా ఉందని తెలిపారు. క్వారీల్లో పనిచేస్తున్న కూలీలు మృతి చెందిన సంఘటనలను డబ్బులతో మేనేజ్ చేస్తున్నారని, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, ఆదివాసి గ్రామాల అభివృద్ధి అంశాలపై ఎవరికీ పట్టింపులేదని విమర్శించారు. పీసా చట్టం ప్రకారం గ్రామసభల ఆమోదంతోనే మైనింగ్ జరగాల్సి ఉండగా, అమాయక ఆదివాసులను మభ్యపెట్టి తప్పుడు గ్రామసభలు నిర్వహించి లీజులు పొందుతున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన సమతా తీర్పు ప్రకారం ఖనిజ సంపదపై హక్కులు ఆదివాసులకే చెందుతాయని, మైనింగ్ లాభాల్లో గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అయితే ఆ ఆదేశాలు ఎక్కడా అమలవ్వడం లేదన్నారు.



ఏజెన్సీ ఖనిజ సంపద ప్రస్తుత తరాలకే కాక భవిష్యత్ తరాల హక్కు అని, తాత్కాలిక అవసరాల కోసం దానిని నాన్ ట్రైబల్స్‌కు అప్పగిస్తే ఆదివాసుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని కుంజ శ్రీను హెచ్చరించారు. మైనింగ్ వల్ల పర్యావరణ కాలుష్యం, అడవుల నాశనం, ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. అందువల్ల ఆదివాసీలు తమ హక్కులపై అవగాహన పెంచుకుని మైనింగ్ మాఫియాకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, ఏజెన్సీ సంపదను కాపాడుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపునిచ్చింది.

# కడియం మండలంలో రూ.8.50 కోట్లతో పంచాయతీ రహదారుల అభివృద్ధి పనులు

## కడియపులంకలో నూతన పీహెచ్‌సీ భవనం ఏడాది లోపే ప్రజలకు అందుబాటులోకి

## ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి...

**రాజమహేంద్రవరం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కడియం మండలంలో రూ.8.50 కోట్ల వ్యయంతో పంచాయతీ రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు రాజమండ్రి రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. బుధవారం కడియపులంక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కడియం మండలంలో రూ.8.50 కోట్లు, వేమగిరిలో రూ.80 లక్షలతో డ్రైనేజ్ పనులు, దామిరెడ్డి పల్లెలో రూ.1.50 కోట్లతో రహదారి పనులు, కడియం%-%వేమగిరి రహదారి అభివృద్ధికి రూ.1.90 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. అలాగే కడియం మండల పరిధిలో మొత్తం రూ.10 కోట్ల విలువైన ఆర్ అండ్ బి (%=ఒదీ%) పనులు మంజూరు అయ్యాయని, త్వరలో ఆయా పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గతంలో మంజూరైన కొన్ని పనులు శంకుస్థాపన దశలోనే నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పునఃప్రారంభించి వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కడియపులంక గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%భాఒజ%) భవనం మంజూరు చేయడం జరిగిందని, ఈ భవనం ద్వారా చుట్టుపక్కల ఐదు నుంచి ఆరు గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. గతంలో పీహెచ్‌సీకి అనుమతి ఇచ్చినా పనులు ప్రారంభం కాలేదని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా ప్రైవేటు భవనంలో సేవలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు నూతన పీహెచ్‌సీ భవనాన్ని ఒక్క సంవత్సరం లోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ భవన నిర్మాణానికి అదనంగా మరో రూ.50 లక్షల నిధులు సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం కడియపులంక గ్రామంలో దోసలమ్మ కాలనీ సమీపంలో నూతన ప్రభుత్వ హాస్పిటల్ (పీహెచ్‌సీ) భవన నిర్మాణానికి, అలాగే కడియపుసావరం గ్రామంలో పంచాయితీ నిధులతో నూతనంగా నిర్మించనున్న షాపులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అన్నం దేవుల రామ సూర్య సీతామహాలక్ష్మి వారి పేరు మీద స్థలం మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నందేవుల గంగాధరం, పార్వతి, దినేష్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారిని అభినందించారు. అనంతరం కడియపుసవరం గ్రామంలో పంచాయతీ నిధులు ఆరు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే రెండు షాపులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమాల్లో ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, సర్పంచ్ మారిశెట్టి పద్మావతి, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గని సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య, అన్నందేవుల చంటి, గట్టి సుబ్బారావు, కలిదిండి గోవిందు, బొరుసు సుబ్రమణ్యం, గెద్దం శివ, వారా రాము, మార్గాన్ని ఏడుకొండలు, తోరాటి శ్రీనివాస్, పాఠంశెట్టి రాంజీ, ఆదిమూలం సాయిబాబా, పుల్ల రామన్న, గట్టి వెంకన్న బాబు, గుర్రపు సత్యనారాయణ, సురపు రెడ్డి భరత్, వరగోగుల వెంకటేశ్వరరావు, రుద్రయ్య, సత్యనారాయణ, డి.ఈ సాయి సురేష్, ఎమ్మార్వో సునీల్, ఎంపీడీవో రమేష్, జే.ఈ సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దశాబ్దల రహదారి కళను మోక్షం కలిగించిన టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు

**పుల్లల చెరువు డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం కవలకుంట్ల గ్రామంలో ప్రధాన ఆర్%ఒ% బి రహదారికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు బుధవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. దశాబ్ద కాలంగా గ్రామంలో సమస్యగా మారిన రహదారిని గత ప్రభుత్వం పట్టించుకున్న నాథుడే లేకుండా పోయింది. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రధాన రహదారికి 80 లక్షల నిధులను కూటమి ప్రభుత్వం మంజూరు చేయడంతో వెంటనే ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన . 18 నెలల్లోనే పుల్లలచెరువు మండలంలో 4 కోట్ల 80 లక్షల విలువైన సిమెంట్ రోడ్లు వేశాం. ఇప్పుడు బుధవారం పుల్లలచెరువు మండలంలోని కవలకుంట గ్రామంలో 80 లక్షల కాంట్రాక్ట్ తో సిమెంట్ రోడ్ మంజూరు చేసాం ఒక్క ఐటివరం గ్రామంలోనే 2 కోట్లతో సిమెంట్ రోడ్లు, గుంతలు లేని రోడ్లు నిర్మించాం. ప్రతి తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి 'వందనం' ఇచ్చాం. వృద్ధులకు 4,000 రూపాయల, వికలాంగులకు 6000 పెన్షన్ అందిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించాం అని వివరించారు. అలాగే పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు మాట్లాడుతూ బుధవారం పుల్లలచెరువు మండలంలోని కవలకుంట్ల గ్రామాన రహదారి కి సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేయడం అనేది పుల్లల చెరువు మండలప్రజల కలను అభివృద్ధి మెరుగు పంచేందుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలుస్తోంది. అలాగే 2025లో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం (టిడిపి ,జనసేన, బీజేపీ) అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టింది, ముఖ్యంగా పెన్షన్ల పెంపు (రూ.4000), 'తల్లికి వందనం' (రూ.15,000), 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాలు ప్రవేశపెట్టాయి, గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు





చేయడంతో పాటు, పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగాల కల్పన, అమరావతి రాజధాని అభివృద్ధిపై దృష్టి సారించింది, 2025-26 బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది, గత ప్రభుత్వంలో ఆగిన పనులను పూర్తి చేస్తోంది. కూటమి ప్రభుత్వమే .మొత్తంగా, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది అని గోవిందు ప్రజలకి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం పరిధిలో శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. ఖ^కస్తులం శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# వేణు మాధవస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రారంభ పూజలు




**శంఖవరం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర ధనుర్మాసం పురస్కరించుకొని నగర సంకీర్తన మహోత్సవం వేణు మాధవస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. శంఖవరం మండలంలోని కత్తిపూడిలో గల సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గల వేణు మాధవస్వామి వారి ఆలయంలో ధనుర్మాసాన్ని పురష్కరించుకుని ఆలయ చైర్మన్ కేళంగి నూకరాజు ఆధ్వర్యంలో ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ, త్రినాధ శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నగర సంకీర్తన ప్రారంభించారు. ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ వేణుమాధవస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నూకరాజు మాట్లాడుతూ నెల రోజుల పాటు స్వామి వారి ఉత్సవమూర్తిని పల్లకీలో ఆశీనులు గావించి, హారే రామ హారే రామ, రామ రామ హారే హారే, హారే కృష్ణ హారే కృష్ణ, కృష్ణ కృష్ణ హారే హారే అనే నామంతో గ్రామ పుర వీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. సూర్యోదయానికి ముందుగానే నగర సంకీర్తన ముగించుకోవడం జరుగుతుందన్నారు. గత పదేళ్ళుగా ఈ మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. చలిని సైతం లెక్కచేయకుండా పిల్లలు, పెద్దలు, మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు పెరుగుతున్నాయనడానికి నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తుల సంఖ్యే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో కేళంగి జనార్ధన్, జీలకర్ర త్రిమూర్తులు, కేళంగి పేర్రాజు, జీలకర్ర చక్ర కామేశ్వరరావు, కరణం వీరబాబు, సామినేడి గంగారావు, గాబు వెంకటరమణ, కేళంగి శివాజీ, గాబు చిన్ని, ఓరుగంటి స్వామి మహిళలు, గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదిత్య హాస్పిటల్ లో జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం




**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం జెడ్ రాగంపేట శివారు ఆదిత్య హాస్పిటల్ నందు జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ విపత్తుల స్పందన, అగ్నిమాపక కేంద్రం ఎస్సై చెల్లె అనిల్ కుమార్, ఎల్ ఎఫ్. జి జగదీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు స్పందించే అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. ముఖ్యంగా డీసీపీ సిలిండర్, సి ఓ 2 సిలిండర్ వినియోగం గురించి, ఆదిత్య హాస్పిటల్ సిబ్బంది కి ఫైర్ సిబ్బంది క్లాసులు చెప్పి వారికి పూర్తి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పేషెంట్లను ఏ విధంగా రక్షించాలో సవివరంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య హాస్పిటల్ అధినేత డాక్టర్ బాలగంగాధర్ రావు, అగ్నిమాపక అధికారులు చెల్లె అనిల్ కుమార్, కే వి వి శేఖర్, ఎన్ వి వి సత్యనారాయణ, ఫైర్ మాన్ డి నానాజీ, ఎం సురేష్, ఆదిత్య హాస్పిటల్ సిబ్బంది. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో సింహాద్రిపురంలో పొలం పిలుస్తుంది



**డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి పిలుపునిచ్చారు.బుధవారం కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాగం సుధామాధురి మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా గ్రామంలో అపరాల ప్రదర్శనా క్షేత్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులకు సూచించడం జరిగిందన్నారు.అదే విధంగా ట్రైకో డెర్మా విరిడితో అపరాల విత్తనశుద్ధి చేయడం గురించి వివరించారు.అదేవిధంగా ఇక మీదట యూరియా కార్డు ద్వారానే రైతులకు దఫ దఫాలుగా యూరియా అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నంది బాలకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు సునీత, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా




**ప్రత్తిపాడు డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రత్తిపాడు యూనిట్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో పెన్షనర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరై పలువురు విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు సమాజాన్ని లోతుగా అర్థం చేసుకున్న మేధావులని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితం ఎన్నో ఒత్తిడులు, సమస్యలతో కూడుకున్నదని, వాటిని దాటి ఈ స్థాయికి చేరుకోవడం గొప్ప విషయమని అభినందించారు. ప్రభుత్వ పెన్షన్ ద్వారా కనీస ఆర్థిక భరోసా లభించడం అదృష్టమని తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం జీవితాన్ని ఆనందంగా గడపాలని, అనవసరమైన ఒత్తిడిని వదిలి మనవళ్లతో సమయం గడపాలని సూచించారు. పెన్షనర్ల కోసం ఒక సామాజిక భవనం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చివరగా అందరికీ పెన్షనర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాఉషాశివ డాన్సు అకాడమీ, మహబూబ్‌నగర్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకస్తుతి, శివతాండవం, నాగేంద్రహారాయ, శివస్తుతి తదితర గీతాలకు వైష్ణవి, కోమలి, సహస్ర, సంధ్య, స్నిగ్ధ, దీపిక, హేమంత్ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

## అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాటూరు మండలం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన సెల్ ఫోన్లు బుధవారం మంజూరు చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగనవాడి సెంటర్లో గల ప్రతి విషయాన్ని గతంలో నెట్ సెంటర్ కెళ్ళి అప్లోడ్ చేసుకునే విధంగా ఉండేది కావున అటువంటి సమస్యలను పరిష్కరించ కావడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో గల అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ హెల్పర్స్ ప్రతిరోజు చేసే పని విభజనలో భాగంగా గర్భిణీ స్త్రీలు బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం అంగన్వాడి సెంటర్లో ఉన్నటువంటి పిల్లలు నమోదు ప్రక్రియ నమోదు చేసుకోవడం కోసం ఈ యొక్క మొబైల్ఈ యొక్క మొబైల్ ఉపయోగించుకోవాలని ప్రతి పక్కా బాలింతలు మహిళలు గర్భవతులు యొక్క డేటాను సులభతరముగా ఇదే గొంచుకోవడానికి ఈ యొక్క మొబైల్ను వినియోగించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా ఈరోజు పంపిణీ చేస్తున్నందున ప్రతి ఒక్కరు దీనిని చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజన్న వీర చంద్ర ఐసిడిఎస్ అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మూడవ దశలో పోలింగ్ 80 62 శాతం...

ప్రశాంతంగా ముగిసిన మూడు విడతల్లో నిర్వహించిన సర్పంచ్ వార్డు సభ్యుల 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు..

కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి..

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో బాన్సువాడ నియోజక వర్గంలోనీ 8 మండలాలు అయిన బాన్సువాడ, బిచ్కొండ, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్ మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్ద కోడ్ పగల్ మండలాల్లో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు . ఈ సందర్భంగా నస్రుల్లాబాద్ మండలం దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డోంగ్లి మండలం మాదన్ హిప్పార్గ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల , డోంగ్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద కోడ్ పగల్ మండలాల్లో పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలించారు ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు వివరించారు. దివ్యాంగులు, వృద్ధుల కొరకు వీల్ చైర్ లు, ర్యాంప్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన మూడవ విడత లో 80 62 శాతం పోలింగ్ జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మోరంపల్లి బంజర,వేపలగడ్డ మరియు నకిరిపేట పంచాయితీల్లో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్'లతో కూడిన కాంగ్రెస్ యంత్రాంగం నేడు మణుగూరు వేదికగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్న నూతన ప్రజాప్రతినిధులు. ఈ సందర్భంగా వారు సభ్యులందరినీ ఘనంగా సత్కరించి,ప్రత్యేక శుభాభినందనలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు లో.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కైపు రామ చంద్రా రెడ్డి,చేతుల చిన్న వీర్రాజు,మూల నాగిరెడ్డి, యారం నాగిరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు పెరుమల్ల అజయ్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సమాచార కమిషనర్ గా సుధారాణి రేలంగి నియామకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర సమాచార కమిషనర్ గా ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుధారాణి రేలంగి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె పెట్రోలియం, సహజవాయువుల రెగ్యులేటరీ బోర్డు సభ్యురాలిగా ఉన్న ఆమెను సమాచార కమిషనర్ గా నియమిస్తూ ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని నియామక కమిటీ సిఫార్సు చేసింది.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వాహనంలో ఆసుపత్రికి తరలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...

మానవత్వం చాటిన జిల్లా కలెక్టర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నిజాం సాగర్ %-% మాగి మధ్యలో జరిగిన ఆటో, బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మానవత్వంతో స్పందించి వాహనంలో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు వివిధ మండలాల్లో కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ వెళ్తుండగా, మార్గమధ్యలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద కోడ్‌పగల్‌లో ఓటు వేసి తిరిగి వస్తున్న సమయంలో ఆటో, బైక్ ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. ప్రమాదాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా వాహనంలో సమీప ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.

# ఎవరు గెలిచి, ఎవరు ఓడారు....

**ఆలేరు డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పూర్తిగా నిర్వీర్యం అయింది అనుకున్న బిఆర్ఎస్ పార్టీ అనుహ్యంగా ఊహించని విజయాలు సాధించడంతో అధికారపక్షంలో భయాందోళనలు మొదలయ్యాయి. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సొంత మండలం అయిన వలిగొండలో 37 స్థానాలు ఉండగా 18 స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. భువనగిరి మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉండగా 18 స్థానాలలో గులాబీ పార్టీ గుబాయించింది. బీబీనగర్ మండలంలో 34 స్థానాలకు గాను నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా 12 స్థానాలలో గులాబీ దళం గెలిచింది. భూధాన్ పోచంపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలకు గాను ఒకచోట ఏకగ్రీవం కాగా 9 స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం గమనార్హం. ఇప్పటివరకు రెండు విడతలుగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ పార్టీ అవా కొనసాగింది కన్నడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నియోజకవర్గ వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను ఓడించి సగానికి పైగా పంచాయతీలను బిఆర్ఎస్ అభ్యర్థులను దక్కించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కోల్పోయింది. ఊహించని రీతిలో స్థానాలను కైవసం చేసుకుని భువనగిరి నియోజకవర్గంలో గులాబీ దళానికి తిరుగు లేదని మరోసారి నిరూపించుకుంది. కొన్ని మండలాల్లో సగానికి పైగా కైవసం చేసుకోవడం గులాబీ దళం ఊహించని పరిణామం. భారీ గెలుపుతో నిశ్శబ్దతదగా ఉన్న బిఆర్ఎస్ శ్రేణులలో నూతన ఉత్తేజ నింపింది. భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి, భూదాన్ పోచంపల్లి, వలిగొండ, బీబీనగర్ మండలాలలో మొత్తం 126 గ్రామపంచాయతీ స్థానాలు ఉన్నాయి. వీటిలో 8 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 118 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ పోటీలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు సగం స్థానాలలో జయకేతనం ఎగురవేశారు. ఈ పంచాయతీ ఎన్నికలలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎదురు దెబ్బ తగిలిందని చెప్పవచ్చు. ఏకంగా సొంత మండలంలోని ఎదురుగాలి వీచిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. భువనగిరి నియోజకవర్గంలో రెండు విడతలు జరిగిన పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అధికార పార్టీ ఎమ్మెల్యేతో పాటు సీనియర్ నాయకులు పట్టించుకోకపోవడంతోనే తాము ఓటము పాలయ్యామని ఓడిపోయిన అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఎన్నికలను మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతోపాటు భువనగిరి నియోజకవర్గంలో ఆయన వేసిన వ్యక్తులు ఫలించడంతో బిఆర్ఎస్ పార్టీ భారీ ఫలితాలను సాధించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల షెడ్యూల్డ్ విడుదలైనప్పటినుండి ఫలితాల వరకు ప్రతి అడుగు మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఆచితూచి వేశారు. అభ్యర్థుల ఎంపిక, ప్రచార పర్వం, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం, ఫలితాలు రాబట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. నిత్యం గ్రామాలలో తిరుగుతూ ఆయన ఓటర్లను ఆకర్షించారు. బిఆర్ఎస్ మద్దతుదారులకు ఎందుకు ఓటు వేయాలో వివరిస్తూ, ఓటర్లను ఆలోచింపజేసి ఆయన సఫలీకృతులు అయ్యారు. ఇంత జరుగుతున్నా అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మాత్రం తమ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే తాము బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తాయని అతి విశ్వాసం వల్ల నియోజకవర్గంలో భారీ స్థాయిలో పంచాయతీ స్థానాలను కోల్పోవచ్చు వచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే సిద్ధమవుతుందని సంకేతాలు విడుదల చేసింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రెస్ పార్టీ నాయకుల లో






మార్పు రాకపోతే మున్సిపల్ ఎన్నికలలో ఘోర పరాజయం తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఆలేరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఏకైక సర్పంచ్ ఉండగా ప్రస్తుతం మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ, మేజర్ గ్రామపంచాయతీ అయిన కొలనుపాక, రాఘవాపురం, శ్రీనివాసపురం, టంగుటూరు, శర్బనాపురం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచి, పార్టీ శ్రేణులకు కొండంత ఉత్సవాన్ని నింపారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను ఎదుర్కొని విజయం సాధించిన సంఘటనలు సైతం ఉన్నాయి. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న పార్టీ శ్రేణులను పట్టించుకోకపోవడంతోనే ఈ పరిణామాలు జరిగాయని పలువురు ఆరోపిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటూ, పార్టీ నాయకులను సమన్వయం చేసుకొని ముందుకు సాగకపోతే ఎదురు దెబ్బలే తగిలే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.....

## గురుకులాల్లో ప్రవేశాలకు 2026-2027 విద్య సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం

వచ్చే ఏడాది జనవరి 21వ తేదీ వరకు గడువు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** విద్యా సంవత్సరానికి గురుకుల పాఠ శాలలో చేరేందుకు ప్రభుత్వం ప్రక టన విడుదల చేసింది. ఎస్సీ ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో అయిదు(5%ష్ట్ర%) నుంచి (9%ష్ట్ర%) తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నారు. 5వ తరగతికి నూతన విద్యార్థులు, ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయను న్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బాల బాలికలకు చెందిన %TGSWREIS, TGTWREIS, TGMJP-WRREIS, TGWREIS% పాఠశాలల్లో ప్రవే శాలు పొందవచ్చు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొంటున్నారు.

**ఆన్లైన్లోనే దరఖాస్తు..**

ప్రవేశాలు పొందాలంటే ప్రస్తుతం చదువు తున్న బోనా ఫైడ్, ఆధార్కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. ముందు కావా ల్సిన తరగతిని ఎంపిక చేసి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు రుసుం రూ.100 చెల్లించాలి. అనంతరం ఆధార్, పుట్టిన తేదీ వివరాలతో అంతర్జాలంలో లేదా మీ-సేవ కేంద్రాల్లో దర ఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో దరఖాస్తుకు ఒక్కో చరవాణి నంబరు మాత్రమే పనిచే స్తుంది. ఒకే ఇంట్లో ఇద్దరు. విద్యార్థులకు దరఖాస్తు చేయాల్సి వస్తే వేర్వేరు చర వాణి నంబర్లు తప్పనిసరి.

**ఎల్లారెడ్డి గురుకుల పాఠశాల, ఫిబ్రవరి 22న పరీక్ష..**

ఈనెల 11న దరఖాస్తులు ప్రారంభమ య్యాయి. 2026 జనవరి 21వ తేదీ వరకు దర ఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం 2026 ఫిబ్ర వరి 22 రోజున ఎంపిక చేసిన పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఒక విద్యార్థికి బదులు మరొకరి ఫొటో, ఇతర వివరాలను సమర్పిస్తే చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

**విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..**

అయిదు నుంచి తొమ్మిదో తరగతి విద్యా ర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకో వాలి. ప్రవేశ ప్రకటనపై అవగాహన. కల్పిస్తున్నాం. దరఖాస్తు చేసుకునే ముందు ఏ పాఠశాలలో చేరాలనుకుంటే దానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవే శాలు పొందవచ్చు. విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలి. - జి.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు,ఎల్లారెడ్డి.

## ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న డాక్టర్ బాలు...

తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న రక్తదాన సేవలకు గుర్తింపు..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2023-24,2024-25 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కిందని తెలియజేశారు.భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ గుర్తింపు రావడం జరిగిందని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్...



**యాదగిరిగుట్ట డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డుకు చెందిన సుర్పంగా మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత బుధవారం నాడు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మల్లేష్ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బీర్ల ఫౌండేషన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లు వేరువేరుగా మల్లేష్ కుటుంబానికి బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు కొసరి బాలరాజు గౌడ్, కలకుంట్ల శేఖర్ గౌడ్, గ్యాదపాక బాల నరసయ్య, గంధమల్ల నరసింహ గౌడ్, గ్యాదపాక చంద్రయ్య, సుర్పంగా ఐలయ్య, పాండు, క్రాంతి, గోపి, కృష్ణ స్వామి, కొన్నే ముత్యాలు, లక్ష్మయ్య, సుర్పంగా స్వామి, ఇటుకల బన్నీ, మల్లేష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## పాంచజన్య మిల్లెట్ మాల్ట్...!

పాంచ జన్య మిల్లెట్ మాల్ట్ సద్వినియోగం చేసుకోవాలని

చండూరు ఆర్.సి.ఎం స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ జావిద్...







**నల్గొండ జిల్లా డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పాంచ జన్య ప్రతి గింజ మీద... మీ పేరే సుపీరియర్ క్వాలిటీ మిల్లెట్ మాల్ట్ చిరు, సిరి ధాన్యాల మాల్ట్ డాక్టర్ ఖాదర్ వాలి ఆశీస్సులతో మన ఆహారమే మనకు ఔషధం కావాలి అని మిల్లెట్ మాల్ట్ మార్కెట్లోకి కొత్తగా వచ్చింది కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఆర్.సి.యం స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ జావిద్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఇలాంటి ఆరోగ్య సమస్యలకు ఇబ్బందులు పడుతున్న వారికి తప్పకుండా ఫలితం ఉంటుందని తెలిపారు...

## తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు...




**హైదరాబాద్ డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారంతో ముగియడంతో మండల ప్రాదేశిక సభ్యులు, జిల్లా ప్రాదేశిక సభ్యుల ఎన్నికలు నిర్వహించి, నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కసరత్తులు ప్రారంభించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదిస్తే డిసెంబర్ 29న ఎన్నికల షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. ఎన్నికలను జనవరిలో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం పూర్తిస్థాయిలో కసరత్తులు పూర్తి చేసింది...

## అప్పుకోసం కిడ్నీని అమ్మించిన రుణ దాత....



**చంద్రపూర్ డిసెంబర్ 17.(అఖండభూమి న్యూస్):** తను ఇచ్చిన అప్పు తిర్చేందుకు ఓ యువ రైతుతో కిడ్నాప్ చేయించిన వడ్డీ వ్యాపారి. వివరాలలోకి వెళ్తే మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రపూర్ జిల్లాకు చెందిన రోషన్ సదాశివ్ అనే రైతు తాను చేస్తున్న వ్యవసాయంలో వరుసగా నష్టాలు రావడంతో డైరీ ఫామ్ పెట్టేందుకు ప్రయివేట్ వ్యక్తుల నుండి లక్ష రూపాయలు అప్పుగా తీసుకున్నారు. ఆ అప్పులు వడ్డీ చెల్లించేందుకు మళ్లీ అప్పులు చేయడంతో అప్పులు మొత్తం 78 లక్షలకు చేరాయి. దీంతో రైతు చేసేది ఏమీ లేక తన వ్యవసాయ భూమిని, ట్రాక్టర్ ను విక్రయించి అప్పులు చెల్లించారు. ఇంకా అప్పులు ఉండడంతో రుణదాత బలవంతంగా అతడి కిడ్నీని ఎనిమిది లక్షలకు విక్రయించి, తన అప్పుడు తీర్చుకున్నారు. ఈ విషయమై రోషన్ సదాశివ్ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పోలీసులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## నేడు బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన అభ్యర్థులకు సన్మానం

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....



**ఆలేరు డిసెంబర్ 17.(అఖండభూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ చెప్పారు. బుధవారం నాడు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చిన అభ్యర్థులను ఆయన అభినందించారు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజమేనని అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అన్ని ఆస్త్రాలను ఉపయోగించినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చి, స్వల్ప ఓట్లతో ఓటమిపాలు అయ్యారని తెలిపారు. ప్రజలలో గులాబీ పార్టీకి ఇప్పటికీ చెక్కుచెదరని అభిమానం ఉంది అనడానికి పంచాయతీ ఎన్నికలు నిదర్శనం అని అన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలను ఆదర్శంగా తీసుకొని రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలలో మరిన్ని విజయాలు సాధించి, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమానికి జిల్లాలోని నూతనంగా ఎన్నికైన అభ్యర్థులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు....

# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బిల్లును ఉపసంహరించుకోవాలి

**డిసెంబర్ 19, ఇరువైన గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం బిల్లుల ప్రతులను దగ్ధం చేయాలి...**

**సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్....**



**ఆలేరు డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** నాటి యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాలు పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ నూతనంగా తీసుకువచ్చిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ, మండల కమిటీల సంయుక్త సమావేశం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దుచేసి, 2025 పేరుతో 1977 బిల్లును తీసుకువచ్చారని అన్నారు. ఈ బిల్లు చట్టం అయితే ఉపాధి హామీ చట్టం తలలేని మొండంగా తయారు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత భారత్ 2047లో భాగం చేస్తూ, గ్యారంటీ రోజగార్, అజీవక మిషన్ (గ్రామీణ) విబి, జి రామ్ జి 2025 బిల్లు తెచ్చారని చెప్పారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చేస్తున్నారో, ఈ చట్టం ఉపయోగం లేదా అనుకుంటున్నారా అని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నూతన బిల్లు ఉన్న ఉపాధి హామీని లేకుండా చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పని దినాలు 125 రోజులు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజుల పని నిషేధం విధించారని అన్నారు. వ్యవసాయ సీజన్లో రైతులకు కూలీల కొరత లేకుండా అని రైతుల మూసుకు తగిలించారని ఆరోపించారు. ఉపాధి హామీ పనులు ప్రారంభం 20 నుండి జూన్ 20 వరకు 75% పైగా జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని గుర్తు చేశారు. వ్యవసాయ పనులు పెద్దగా లేని సమయంలో రైతులకు ఎంఎస్పి, పంట పెట్టుబడి నుండి తప్పించుకోవడానికి కాదా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు 90 శాతం ఉపాధి హామీ పనుల నిధులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 10% వాటా దళం ఉండేదని అన్నారు. నూతన బిల్లు ద్వారా నలబై శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పటం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ఎత్తివేయాలనే కుట్రలో భాగంగానే రాష్ట్రాలపై భారం వేయడం జరుగుతుందని వివరించారు. పనులను నాలుగు రకాలుగా విభజించి కోట్ల రూపాయల పనులను చేర్చాలని అంటే యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చడమే కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వేతనాల కంటే రాష్ట్రాలలో ఎక్కువ వేతనాలు ఉంటే అవే కనీస వేతనాలుగా ఉండాలని గతంలో ఉంటే, కొత్త బిల్లులో రద్దు చేశారని తెలిపారు. ద్రవయోల్బనం ఆధారంగా వేతనాలు పెరగాలని ఉన్న నిబంధనలను సైతం నూతన బిల్లులో తొలగించారని చెప్పారు. ఆధార్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం లేదని సుప్రీంకోర్టుకు స్పష్టం చేసి, ఇప్పటికే ఉపాధికి ఆధార్ లింక్, కొలతలతో వేతనాలు ఇస్తూ రెండు పూటలా హాజరు, కేవైసీ చట్టవిరుద్ధంగా పెట్టారని ఉపాధి హామీ కూలీలు ఆందోళన చేస్తుంటే ప్రస్తుతం బయోమెట్రిక్, ఏఐ, జిపిఎస్ ను చట్టబద్ధం చేయడం పేదలను ఉపాధి హామీ నుండి పూర్తిగా తొలగించడం తప్ప మరొకటి కాదని ఆరోపించారు. ఇప్పటివరకు పంచాయతీలు ప్రధాన పాత్ర ఉన్నదని, ప్రస్తుత బిల్లులో అన్ని అధికారాలు కేంద్రం కొవ్వు ఉంటాయని అన్నారు. సోషల్ ఆడిట్ కూడా మనుషులు కాకుండా టెక్నాలజీతో చేస్తామని ప్రభుత్వం చెప్పడం వలన ఉపయోగం ఎవరికి ఉంటుందని నిలదీశారు. ఉపాధి హామీ నిధులతో ఎస్సీ, ఎస్టి, ఇతర వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం ఇస్తున్న భూముల అభివృద్ధి, కాలనీల అభివృద్ధి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నివాస ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఉపాధి హామీ నిధులు మంజూరు చేస్తూ పనులు చేపట్టడం జరిగేదని గుర్తు చేశారు. ప్రస్తుతం వాటి ప్రస్తావనే లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అనేక అంశాలు ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా అనేకం ఉన్నాయని ఆరోపించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మౌలిక స్ఫూర్తికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ, కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. జీవిత అవసరాలు ఆజీవికగా మార్చడం ఉపాధి హామీ లక్ష్యంపై దాడి చేయడం తప్ప మరేది కాదని అన్నారు. గ్రామాల్లో పడిపోతున్న ఉపాధి పని దినాల వలన పేదలు బ్రతకలేరని ప్రభుత్వ బాధ్యతగా భావించి వందరోజుల ఉపాధి చట్టంగా తీసుకువచ్చిందని గుర్తు చేశారు. నూతన బిల్లు ఉపాధిని హరించే విధంగా ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కొత్తిమీర కు ఉన్న ఉపాధి అవకాశాలు కూడా నూతన బిల్లు వల్ల లేకుండా పోతుందని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టమే ఉండాలని, 2025 బిల్లు వద్దే వద్దని, ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేదలు ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 19, 20 తేదీలలో నూతన బిల్లు ప్రతులను ప్రతి గ్రామాలలో దగ్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, పట్టణ, మండల నాయకులు మోరిగాడి రమేష్, సుదగాని సత్య రాజయ్య, మోరిగాడి చంద్రశేఖర్, జూకంటి పౌల్, పిక్క గణేష్, వడ్డేమాన్ బాలరాజు, తాళ్లపల్లి గణేష్, దాసి శంకర్, బొప్పిడి యాదగిరి, ఘనగాని మల్లేశం, కాసుల నరేష్, చౌడబోయిన యాదగిరి, గ్యార భాస్కర్, శాంతా, తదితరులు పాల్గొన్నారు....

# మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకంలో తొలగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు



**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం హెచ్చరిక....**

**ఆలేరు డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** దేశంలోనే వ్యవసాయ కూలీలకు కనీసం వందరోజుల ఉపాధి చూపించే పథకానికి నాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో తీసుకువచ్చిందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని అన్నారు. మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహనీయులు అని అలాంటి మహనీయుని పేరును లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేయడం సమంజసం కాదని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంజిఎన్ఆర్ఐజిఏ ప్రజల ఉద్యమాల ఫలితంగా రూపుదిద్దుకొందని గుర్తు చేశారు. ప్రతి చేతికి పని కల్పించి, పూర్తి వేతనం అనే హామీని తీసుకువచ్చిందని తెలిపారు. గ్రామీణ భారతదేశంలో పని కోరుకునే వారికి చట్టబద్ధమైన హక్కును ఈ పథకం ద్వారా కల్పించిందని చెప్పారు. దేశవ్యాప్తంగా వందరోజుల ఉపాధి హామీ ఇచ్చి, కేంద్రీకృత పాలనలను బలోపేతం చేసి, మహిళలు, భూమిలేని పేదలను ఆర్థికంగా బలోపేతం చేసి, శక్తివంతం చేసిందని అన్నారు. ఆచరణ సాధ్యమయ్యే హక్కుల ద్వారా శ్రమ గౌరవాన్ని నిలబెట్టింది మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకం అని వివరించారు. అంతటి గొప్ప పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పూర్తిగా భావాజాలమైనదిగా అభివర్ణించారు. గాంధీజీకి శ్రమ, గౌరవం, సామాజిక న్యాయం, పేదల పట్ల అపారమైన నమ్మకం ఉండేదని గుర్తు చేశారు. గాంధీజీ విలువల పట్ల ఉన్న దీర్ఘకాల పనమ్మకాన్ని ప్రతిబింబించేలా బిజెపి ప్రభుత్వం కుట్టలు చేస్తుందని ఆరోపించారు. ప్రజా కేంద్రీకృత సంక్షేమ చట్టంలో జాతిపితకు ఉన్న అనుబంధాన్ని తొలగించేందుకు ప్రయత్నం చేయడం మానుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడానికి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా అత్యంత ఆందోళనకరమైన, ఉద్దేశపూర్వకమైన అడుగు వేసిందని చెప్పారు. చారిత్రాత్మకమైన హక్కుల ఆధారిత ప్రజల చట్టాన్ని బలహీనపరచడం భారతదేశంలో అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరు, విలువలను తొలగించేందుకు చేసిన రాజకీయ ప్రయత్నాన్ని ఆమె తప్పు పట్టారు. అనాలోచితం నిలయంతో కేంద్రం వ్యవహరించడం ప్రజా వ్యతిరేకమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.....

# మణుగూరు పీకే ఓసీ,2,డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్ ను వేలం పాటల నుండి మినహాయించి సింగరేణికే బేషరతుగా కేటాయించాలి

**సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక(బెల్లంపల్లి రీజియన్) డిమాండ్**






**బెల్లంపల్లి డిసెంబర్ 17(అఖండ భూమి న్యూస్):** సింగరేణి పరిరక్షణ కోసం,సేవ్ సింగరేణి పిలుపుతో తొమ్మిది కార్మిక సంఘాలు,అక్టోబర్ 2025 నుండి దాదాపు4,5,దఫాలుగా కలిసి వచ్చే కార్మిక సంఘాలతో,సింగరేణి గనుల వేలం పాటలు ఆపాలని,నాలుగు లేబర్ కోడ్, రద్దు చేయాలని,నూతన భూగర్భ ఘనలు ఏర్పాటు చేయాలని,తదితర కార్మిక వర్గం దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమావేశాలు నిర్వహించడం జరిగింది. సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను,బీ ఎం ఎస్,మినహాయించి నాలుగు జాతీయ కార్మిక సంఘాలను ఈ పోరాటాలకు పెద్దన్న పాత్ర పోషించాలని సమావేశాలకు వచ్చి చర్చించాలని సింగరేణి పరిరక్షణకు ఐక్య పోరాటాలు శరణ్యమని కోరాయి.అయినప్పటికీ ఏఐటియుసి ఉలుకు పలుకు లేకుండా, రాసిన లేఖలకు వస్తామని గాని,రామని గాని చెప్పకుండా దాటవేత ధోరణి అవలంబించింది.ఓవైపు 9,సంఘాలతో ఏర్పడ్డ సేవ్ సింగరేణి జేఏసీ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సింగరేణిలో ఉద్యమాలు చేస్తుండగా,అందరితో కలిసి రాకుండా వేరు కుంపటి పెట్టుకుని యజమాన్యం మెప్పుకోసం పోరాటం ఫోజులు కొట్టారు.వాస్తవానికి దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ లను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయి. పైగా చిన్న సంఘాలతో మేము కలవడం ఏమిటని వాళ్లతో మేము ఉద్యమాల్లో పాల్గొనడం ఏమిటని విర్రవీగడం ప్రైవేటీకరణ కాంట్రాక్టుకరణ పట్ల సింగరేణి పరిరక్షణ పట్ల వీరకున్న చిత్తశుద్ధి ఏపాటిదో కార్మిక వర్గం అర్థం చేసుకోవచ్చు,చిన్న కార్మిక సంఘాలని ఏ సంఘాలనైతే చులకన చేస్తున్నారో అవే కార్మిక సంఘాలు సమ్మెలు చేయిస్తే ఒప్పందాలు చేసుకున్న చరిత్రను జాతీయ సంఘాల నేతలు ముఖ్యంగా ఏఐటియుసి నేతలు మరిచినట్టున్నారు. సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం పాటలను వ్యతిరేకిస్తూ ఈ చిన్న సంఘాలే ఆందోళన కార్యక్రమాలు చేస్తుండగా సీ%ఒ%ఎండి, పిలుపునందుకొని సింగరేణి భవన్ కు చేరిన ఈ నాయకులు సింగరేణి భవిష్యత్తు,కొత్త గనులు పాత గనుల మూత లాంటి విషయాలతో స్టేటస్ రిపోర్టు చేతిలో పెడితే బసవన్నల్ల తలలూపి వచ్చిన ఈ జాతీయ సంఘాల నేతలు,తెలంగాణ డిప్యూటీ సీఎం కు సింగరేణి బొగ్గు గనుల వేలంపాటలకు మేం వ్యతిరేకం కాదు అని ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపించుకున్న మహానటులు ఏఐటీయూసీ తో పాటు మిగతా కార్మిక సంఘాల నాయకులు లేరా?ఎలాగూ వీటిని అడ్డుకునే దమ్ము మాకు లేదని చెప్పుకోలేక రేపు వేలం పాటలు జరిగే అవకాశం ఎలాగూ ఉంటుంది గనుక,మణుగూరు పీకే.ఓసీ,2, డిప్ సైడ్,కేంద్ర ప్రభుత్వ విధానాలకు లోబడి వేలంలో పాల్గొంటే,సింగరేణితో సహా ఆదాని,మెగా కృష్ణారెడ్డి,ఏ ఎమ్మార్, తెలంగాణ జెన్కో కూడా పాల్గొంటాయి. ఎలాగూ పోరాడుతున్న సంఘాలతో వీళ్ళు కలవలేరు కనుక ఆపను లేరు కనుక ఇప్పుడు విశాఖ తరహాలో ఐక్యంగా ఉద్యమాలు చేయాలని పిలుపునివ్వడం విడ్డూరంగా ఉంది. ఎందుకంటే మేము పెద్ద పోరాటం చేశాం అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినలేదు ఆ గనులను ఆపలేకపోయాం మేమే పోరాట వీరులం అని కార్మిక వర్గానికి చెప్పుకొని కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టించడానికి,పబ్బం గడుపుకోవడం కోసం చేసే ప్రయత్నమే ఇది.తప్ప సింగరేణి పరిరక్షణ పట్ల వీరికి ఏ కోశానా చిత్తశుద్ధి లేదు ఉంటే గనక 9 కార్మిక సంఘాలు లేఖలు రాసినప్పుడే స్పందించేవారు సింగరేణి వ్యాప్తంగా ఒక మహోద్యమం నడిచేది.ఒంటెత్తు పోకడలతో,చిన్నవైన పెద్దవైన సింగరేణి పరిరక్షణ కోసం కలుపుకొని పోవాలనే నైతికత,జాతీయ కార్మిక సంఘాలకు ముఖ్యంగా ఏఐటియుసి లాంటి వారికి లేకపోవడం విచిత్రం.ఈరోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మికు ఉద్యమం అవసరమై ఉన్నది.చిన్న పెద్ద అనే ఈగోలకు పోకుండా మిలీ టెంట్ కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాల్సినటువంటి అవసరం ఉన్నది. దీనికి అన్ని కార్మిక సంఘాలకు పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే ఒక బలమైన నిర్మాణం అవసరమై ఉన్నది.జాతీయ కార్మిక సంఘాలు ముఖ్యంగా ఏఐటియుసి సిఐటియు లు,లెఫ్ట్ ఓరియంటేషన్ కలిగిన కార్మిక సంఘాల పట్ల, పెద్ద సంఘాల మని వివక్ష విడనాడి ఇప్పటికైనా సింగరేణి పరిరక్షణ కోసం కలిసి రావాలని కోరుతున్నాం.ఎన్ని పాలకవర్గ పార్టీలతో ఓట్లు సీట్లు పంచుకున్న పొత్తులు పెట్టుకున్న దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను విధానాలను మార్పులను ఏఐటీసీతో పాటు జాతీయ సంఘాలు ఏవి కూడా అడ్డుకోలేకపోయాయి అనేది వాస్తవ సత్యం.రాష్ట్ర ప్రభుత్వం కూడా బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను,రాష్ట్రంలో రద్దు చేయాలని,సింగరేణి ఎక్స్ప్లోరేషన్ చేసిన బొగ్గునిక్షేపాలున్న అన్ని బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో టీ. మణి రామ్ సింగ్ (టిఎన్టియూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ.చాంద్ పాషా, (ఐఎఫ్టియూ)రాష్ట్ర కార్యదర్శి అంబాల మహేందర్ రాష్ట్ర నాయకులు (ఎస్జీకేఎస్) సింగరేణి గని కార్మిక సంఘం నీరేటి రాజన్న రాష్ట్ర గౌరవ అధ్యక్షులు (టిఎస్యూఎస్)ఎం.పోచమల్లు(ఏఐఎఫ్టీయూ)రాష్ట్ర కార్యదర్శి గోగర్ల శంకర్ రాష్ట్ర నాయకులు (టీయూసీఐ) తదితరులు పాల్గొన్నారు...



# ఇంటింటి సర్వే నిర్వహించిన హోమియోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు

**రాజపేట డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మొలుగు హస్మ హోమియోపతి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎక్కలదేవి ఉమేష్ కోరారు. బుధవారం నాడు రాజపేట మండల కేంద్రంలో మా హోమియోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు ఇంటింటి సర్వే నిర్వహించి, ఉచిత వైద్య శిబిరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ రోగాలకు తమ శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మండల ప్రజల సద్వినియోగం చేసుకొని, మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.....

# విజయం సాధించగానే వానరాల సమస్యను పరిష్కరించిన నూతన సర్పంచ్.....



**ఇల్లంతకుంట డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తనను గెలిపిస్తే గ్రామంలో వానరాల (కోతుల) సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో నూతన సర్పంచిగా ఎన్నికైన చింతపల్లి విజయమ్మ వానరాల సమస్య పరిష్కరించి తన నిజాయితీని, చిత్తశుద్ధిని చాటుకున్నని గ్రామ ప్రజలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె నన్ను గెలిపిస్తే కోతుల సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు ఆమెను గ్రామస్తులు గెలిపించడంతో చిన్న హామీ ప్రకారం గెలిచిన మరుసటిరోజే ఆమె తన సొంత ఖర్చులతో రంగంలోకి దిగారు. కోతులను పట్టే నిప్పులను పిలిపించి గ్రామంలోని వందకు పైగా కోతులను బంధించి అడవి ప్రాంతానికి తరలించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఇచ్చిన మాట ప్రకారం పనిచేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు....

# చండూరులో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం...!



**చండూరు మండలం డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** చండూరులోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు జనవరి 15 వరకు కొనసాగనున్నాయి. ప్రతిరోజూ తిరుప్పావై పారాయణం, గోదాదేవి కుంకుమార్చనలు, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య అర్చకులు కందాళ కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, చక్రాచార్యులు, శ్రీమన్నారాయణాచార్యులు తెలిపారు...

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన కొవ్వూరు సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, దడిగే అనిల్, జెట్ట సిద్దులు, బరిగే శ్రీనివాస్, ఆలేటి పాండు, జూకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, గడ్డమీది సాయినాథ్, మోరిగాడి రాము, సత్తయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు వార్డులను గెలుచుకున్న సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ





**మోటకొండూర్ డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో బుధవారం నాడు జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరిచిన నమిలే విజయ నాలుగో వార్డ్ నుండి, చీరబోయిన భద్రమ్మ ఆరవ వార్డు నుండి విజయం సాధించారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సాదుల శ్రీకాంత్ తెలిపారు. నాలుగవ వార్డు నుండి నమిల విజయ, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఐల హేమలతలు పోటీ పడగా ఇద్దరికీ సమానంగా ఓట్లు రావడంతో ఎన్నికల అధికారులు డ్రా తీయడంతో నమిల విజయ విజయం సాధించిందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఆరో వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి పై 14 ఓట్ల తేడాతో చీరబోయిన భద్రమ్మ గెలుపునిందని చెప్పారు. ఈ విజయం ప్రజా పోరాటాలకు గుర్తింపు అని అన్నారు. ఈ విజయం ద్వారా గ్రామ అభివృద్ధిలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాత్ర మరింత పెరిగిందని తెలిపారు...

# బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్లో అన్ని రైళ్ళను ఆపాలి

**కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ చామల....**

**ఆలేరు డిసెంబర్ 17.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి సమీపంలోని బొమ్మాయిపల్లి రైల్వేస్టేషన్లో అన్ని రైళ్ళను నిలపాలని కోరుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి సమీపంలో రెండవ రైల్వే స్టేషన్గా ఉన్న బొమ్మాయిపల్లి సికింద్రాబాద్ నుండి నడికుడి మీదుగా గుంటూరు వెళ్ళే రైళ్లకు ముఖ్యమైన జంక్షన్ అయినప్పటికీ ప్రస్తుతం అక్కడ ఏ ప్రధాన రైలును ఆపకపోవడంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్ కు సమీపంలోనే రోజుకు సుమారు లక్ష మంది భక్తులు దర్శించుకునే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమైన స్వర్ణగిరి ఆలయం ఉన్నదని తెలిపారు. ఏఐఐఎంఎస్, బీబీనగర్ కేవలం 8 కిలోమీటర్ల దూరంలోనే ఉందని అన్నారు. బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్లో ప్రధాన రైళ్ళను ఆపడం వలన ప్రయాణికులు, భక్తులు, ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు. రైళ్లను నిలపడం ద్వారా ఆధ్యాత్మిక, పర్యటక, చేనేత, వస్త్ర వ్యాపారం, వ్యవసాయ మార్కెటింగ్, స్థానిక వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశ భావం వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారులతో చర్చించి, రైలను ఆపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు....



CHAMALA KIRAN KUMAR REDDY
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
MEMBER - HOUSING AND URBAN AFFAIRS
MEMBER - CONSULTATIVE COMMITTEE FOR MINISTRY OF TEXTILE

501, Kaveri Apartment, Dr. B.D. Marg, New Delhi-110001
Cell : 9908355699, 9499100398, 9000788822
Villa No.36, Aparna Shangrila Gachibowli, Hyderabad-32

15th December, 2025

Respected Sir,

Sub: Request to make Bommaipalli railway station as Halting Station, near Bhongir, Telangana State under SCR - Reg.

I am forwarding herewith a copy of the representation received from Dr. Merugu Madan Mohan, President, Bhongir Development Forum, Bhongir District, Telangana State regarding the need to provide halt for main trains passing through Bommaipalli Railway Stationas the 2nd railway station, near Bhongir, Telangana State which falls in my Bhongir Parliamentary Constituency, which is self-explanatory.

From the enclosed representation, it is seen and whenever I toured my Constituency, it is observed that several trains passes through Bommaipally while going from Secunderabad to Guntur, and touches Bommaipally, but there is no stoppage for even main trains at Bommaipally, which is just a junction for trains passing towards Andhra Pradesh.

It is also to bring to your kind notice that a temple called 'Swarnagiri', famous for Lord Venkateswara – with a visit of about 1 lakh pilgrims per day – is just besides this Bommaipalli railway station and also Bommaipalli railway station is just 8 kms. from AIIMS, Bibinagar and also famous Yadadri Temple-Lord Narasimha is called as Telangana Tirupati is also situated nearby only.

Considering the importance and the local development of Bommaipalli, If a halt is provided for main trains at Bommaipally railway station for the trains going towards Andhra Pradesh by entering into Guntur via Nadikudi, I can confidently say that passengers will be more benefitted as a result of which the Bhongir area will be more developed in terms of daily business goers, temple tourism, textile business, office/college goers, agricultural marketing purpose, etc.

To ensure this, modernization / upgradation of Bommaipalli railway station with increased passenger facilities like-rest rooms, clean toilets, drinking water, shopping with retail stalls, vehicle stands/parking and other developmental works are also required and revenue will be generated.

Hence, I request your good-self to kindly look into the matter positively to take steps to provide halt for main trains at Dommaipalli railway station as the 2nd station in addition to Bhongir station for which we shall ever be grateful to you, Sir.

With kind regards,

Yours sincerely,

(CHAMALA KIRAN KUMAR REDDY)

Encl: as above

Shri Ashwini Vaishnaw Ji,
Hon'ble Minister of Railways,
Rail Bhawan,
New Delhi.

CHAMALA KIRAN KUMAR REDDY
MEMBER OF PARLIAMENT-LOK SABHA
BHONGIR (398), TELANGANA
Member-Standing Committee on Housing & Urban Affairs
Member-Consultative Committee on Textiles



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**కొండు బానేష్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్)**




**బెల్లంపల్లి డిసెంబర్ 17(అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త గ్రామీణ ఉపాధి బిల్లును తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యను ఉపసంహరించుకోవాలని,కొండూబాణేష్ మాట్లాడుతూ...ఈ చారిత్రాత్మక చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగా తొలగించడం కేవలం పరిపాలనా మార్పు మాత్రమే కాదు, గాంధీజీ విలువలు అలాగే వారసత్వం పట్ల బిజెపి ధిక్కరణను బహిర్గాతం చేసే లోతైన ఫాసిస్ట్ సైధ్యాంతిక మార్గదర్శకులు నిజంగా గాడ్సే నిజమైన శిష్యులు అని భారత ప్రజలకు ఇప్పటికే తెలిసిన విషయాన్ని ఈ చర్య ధృవీకరిస్తుందన్నారు.హక్కుల ఆధారిత చట్టాన్ని రద్దుచేసి,దానిని విచక్షణ పథకం గా మార్చడం ద్వారా ప్రభుత్వం హామీ ఇవ్వబడిన ఉపాధి ఆలోచనను అణగదొక్కు తోంది గ్రామీణ కార్మికులను అధికారిక కోటలు కాంట్రాక్టర్ నడిచే యంత్రంగాలా దయకు గురిచేస్తుందన్నారు.వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం అమలు చేసిన ఎంజి ఎన్ అర్ ఇ జి ఎ.మన రిపబ్లిక్ చరిత్రలో ఒక ప్రధాన మైలురాయి పని హక్కు అనే రాజ్యాంగ భావనకు మూల స్తంభమన్నారు.ఇది పౌరులందరికీ జీవనోపాధి మార్గాలను అందించడానికి కృషి చేయమని రాష్ట్రాన్ని ఆదేశించే రాష్ట్ర విధాన మార్గదర్శక సూత్రాల నుండి నేరుగా ప్రవహిస్తుంది.ఈ చట్టం గ్రామీణ భారతదేశంలో కనీస వేతనాన్ని సంస్థ గతీ కరించింది మరియు దాని నిబంధనాలను బలహీనపరచడం తప్పనిసరిగా గ్రామీణ కార్మికుల దోపిడీకి దారితీస్తుందన్నారు. ఆర్టిపిషి యల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ పట్టణ ప్రాంతాలలో, విద్యావంతులలో ఉద్యోగాలను నాశనం చేస్తున్న సమయంలో గ్రామీణ భారతదేశంలో దాని దృష్టి,రక్షణలను నాశనం చేయకుండా,పట్టణ ప్రాంతాలకు ఎంజి ఎన్ ఆర్ ఇ జి ఎ పరిధిని విస్తరించడం ఈ సమయంలో ఎంతో అవసరమని ఆయన అన్నారు...

## నేడే బిఆర్ఎస్ పార్టీ నూతన ప్రజాప్రతినిధుల సన్మానం...



మండల అధ్యక్షులు వెంకటయ్య....

**యాదగిరిగుట్ట డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గురువారం నాడు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య అన్నారు. బుధవారం నాడు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ, మండల కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....

## సింగరేణి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ బాధ్యతల స్వీకరణ



**కొత్తగూడెం, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో, సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత చైర్మన్ ఎన్. బలరామ్ నుండి ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. డి. కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్‌కో సీఎండీగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యుల స్పెషల్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## అబ్బా ఒక్కటి కాదా..?

5 పులులే..!



5 పులుల సంచారం.. అదిరిపోతున్న గ్రామీణ ప్రజలు..

పులుల జాడ తెలియక ప్రజలు, రైతులు అయోమయం..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా లో పెద్దపులిల సంచారంతో ప్రజలు, రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ, మాచారెడ్డి అటవీ ప్రాంతం, పాల్వంచ మండలం, బిబిపేట్, భిక్కనూరు మండలల్లో పులులు ఆవు, గేదెలపై దాడి చేసి చంపుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. రైతులు ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాలకు వెల్లడానికి జంకుతున్నారు. ద్విచక్ర వాహనదారులు దూర ప్రాంతాలకు వెళ్లడానికి జంకుతున్నారు. మొత్తానికి ఒక్కటి కాదు 5 పులులు సంచరిస్తున్నాయని ఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారం జరగడంతో క్షణం క్షణం భయం భయంగా మారింది. జనావాసాల్లో గ్రామాల చివరలో ఉన్న కాలనీలు సైతం పులి ఎప్పుడు వచ్చి దాడి చేస్తుందో అని తెలిసి బయటకు వెళ్లడానికే నిరాకరిస్తున్నారు. మొత్తానికి పెద్దపులిల సంచారంతో ఆయా మండలాల్లో నాయనా పులి వచ్చే కథ మేరకు పులి కనిపించిందని, ఈ ప్రాంతంలో తిరుగుతుందని, జనావాసాల వైపు వస్తుందని? జోరుగా ప్రచారం గ్రామాల్లో జరగడంతో భయాందనాలకు గురవుతున్నారు. మొత్తానికి ఒకటి కాదు 5 పులులు తిరుగుతున్నాయని జోరు ప్రచారం జరగడంతో గ్రామాల్లో క్షణక్షణం భయం భయంగా మారింది. ఫారెస్ట్ అధికారులు పెద్దపులను పట్టుకొని గ్రామాల ప్రజలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

కల నెరవేర్చిన కాంగ్రెస్,కాంగ్రెస్ తోనే అభివృద్ధి...



**బూర్గంపహాడ్, డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కొర్స గాంధీ మరియు గుగులోత్ నాగేశ్వరావుల స్లాబ్ పూజా కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వర్స మంగమ్మను అలాగే వార్డు సభ్యులతో పాటు ఉప్పుసాక పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. నూతన గృహన్ని నిర్మాణంలో లబ్దిదారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి"స్లాబ్" పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ...అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టే విధంగా రానున్న మూడు సంవత్సరాలలో దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు తెచ్చి గ్రామ అభివృద్ధి చేద్దాం అని మాట ఇస్తూ...ఉప్పుసాక పంచాయతీలో 33 ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ అని,కొన్ని పూర్తి కావడం జరిగిందని,మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ వర్స మంగమ్మ,మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు,ఉప్పుసాక కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కందుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలువర్స లక్ష్మయ్య,ఎడమ రామారావు,ఉపాధ్యక్షులు కొర్స వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు కోర్స వెంకట్,సోడె చంట్టి,తాటి దానియేలు,పట్టాబి,జారే లక్ష్మయ్య, ముర్రం రాంబాబు,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బైరాం నగర్ ఉప సర్పంచ్ ప్రభాకర్ ను సన్మానించిన గొంగిడి



**ఆలేరు డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని బైరాం నగర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన గవ్వల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం నాడు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో నుండి పార్టీకి సేవలందించిన ప్రభాకర్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్గా ప్రజాసేవ చేయడంలో భాగంగా ప్రజల మన్ననలను పొందారని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పడిన బైరాం నగర్ గ్రామపంచాయతీకి యువ నాయకత్వం కోసం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభపరిణామం అని అన్నారు. ప్రభాకర్ నేతృత్వంలో గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు నంద మహేందర్, తదితరులు పాల్గొన్నారు....

## రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి



**బెల్లంపల్లి,డిసెంబర్ 17(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు హాజరై వారు మాట్లాడుతూ...రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. గతంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా రజక వృత్తిదారులకు ఉచిత విద్యుత్ మీటర్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రజక వృత్తిదారుల సంఘం కోరిన మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో మోడ్రన్ దోబిగాట్లు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జీవో విడుదలైందని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సంఘం డిమాండ్ చేయగా ప్రభుత్వం ప్రకటించిన పథకం మేరకు అర్బన్ డెవలప్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా 141 మున్సిపాలిటీల్లో రూ.2 కోట్ల వ్యయంతో మోడ్రన్ దోబిగాట్లు నిర్మించేందుకు జీవో ఆర్‌టీ నం.94 జారీ చేసినట్లు వివరించారు. జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో దోబిగాట్లు ఏర్పాటు చేసే వీలుందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అలాగే 50 సంవత్సరాలు పైబడిన రజక వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలని,జీవనోపాధి కోసం మోపెడ్ వాహనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముష్కే చెందర్,తోటపల్లి రమేష్,లావణ్య,శైలజ తదితరులు పాల్గొన్నారు...

## మొండి చుండ్రు... వదలగొట్టేది ఎలా...?



సేకరణ...

చుండ్రు సమస్య చాలామందిని వేధిస్తుంటుంది. ఈ సమస్యను వదిలించుకునేందుకు ఈ క్రింది చిట్కాలను పాటిస్తే సరిపోతుంది. నిమ్మరసాన్ని మాడుకి పట్టించి పావుగంట తరువాత తలస్నానం చేస్తే చుండ్రు పోయి జుట్టు మెరుస్తుంది. సుభి ఒక గిన్నెలో బీట్‌రూట్ ముక్కలు వేసి నీళ్లు చిక్కటి రంగులోకి మారే వరకు ఉడికించాలి. ఈ నీళ్లతో మాడుపై మర్దనా చేసి అరగంట తరువాత తలస్నానం చేస్తే చుండు పోతుంది (మర్దనా చేసేటప్పుడు చేతులకు గ్లౌజ్‌లు వేసుకోవాలి. నుదుటి మీదకి నీళ్లు కారకుండా చూసుకోవాలి. మాడుపై ఉండే చర్మం పొడి బారడం వల్ల కూడా చుండ్రు వస్తుంది. ఇలాంటప్పుడు ఆయిల్ ట్రీట్‌మెంట్ బాగా పనిచేస్తుంది. కొబ్బరి, ఆలివ్, రోజ్‌మేరీ, లావెండర్ నూనెల్లో నచ్చిన నూనెని వేడిచేసి మాడుకి మర్దనా చేసి వేడి నీళ్లలో ముంచిన తుండుని తలకు చుట్టుకుని అరగంట తరువాత తలస్నానం చేయాలి. టీ ట్రీ ఆయిల్ సహజసిద్ధమైన యాంటీసెప్టిక్, యాంటీబాక్టీరియల్. అందుకని ఇది కూడా చుండ్రుని పోగొట్టడంలో బాగా పనిచేస్తుంది. టీట్రీఆయిల్‌ని మాడుకు పట్టించి పావుగంట తరువాత తలస్నానంచేయాలి. లేదా షాంపూలో కొన్ని చుక్కల టీట్రీఆయిల్‌ని కలుపుకున్నా ఫలితం ఉంటుంది. బీర్‌లో విటమిన్ బి, ఈస్ట్‌లు మెండుగా ఉంటాయి. ఈ రెండూ చుండ్రు కారకాలకు బద్ధశత్రువులు. అంతేకాదు ఫంగల్ ఇన్ఫెక్షన్ కూడా దీంతో మటుమాయమవుతుంది. ప్రతిరోజూ రాత్రి కొద్దిగా బీరుని తలకు పట్టిస్తే మాడుకి పట్టిన చుండ్రు వదులుతుంది. పైన చెప్పినవన్నీ చుండ్రు వచ్చాక దాన్ని పోగొట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. చుండ్రు అసలు రాకుండా ఉండాలంటే నీళ్లు సరిపడా తాగాలి. సమతులాహారాన్ని తినాలి. బి విటమిన్, జింక్‌లను ఆహారంలో ఎక్కువగా చేర్చాలి. ఈ జాగ్రత్తలు పాటిస్తే చుండ్రు పోవడంతో పాటు చర్మం నిగారింపు సంతరించుకుంటుంది.

## రంగారెడ్డి జిల్లా శంకరపల్లి సర్పంచ్ పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు.

**డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఒక్కో అభ్యర్థి 40 వేలు, 50 వేలు, 55 వేలు చొప్పున ముగ్గురు అభ్యర్థులు ఓటర్ల కు పంచారు. ఈ లెక్కన ఒక్కో ఓటరుకు 1,45, 000 రూపాయలు ముట్టింది ముగ్గురు అభ్యర్థులు చివరలో డబ్బులు తక్కువ వచ్చి భూములు కూడ అమ్ముకున్నట్టు తెలుస్తోంది న్యూట్రల్ ఓటర్ల కోసం ముగ్గురు అభ్యర్థులు బంగారు నగలు పంపిణి చేశారు మద్యం పంపిణికి నాలుగు కోట్ల పైనే డబ్బు ఖర్చు చేశారు ఇద్దరు నాటు కోడి, చికెన్ ఓటర్ల కు పంపిణి చేస్తే మరో అభ్యర్థి మటన్ పంపిణి చేసాడు ఈ గ్రామం లో సర్పంచ్ గా ఓడిపోయిన ఇద్దరు పోలింగ్ కేంద్ర వద్ద ఏడుస్తారు గెలిచిన సర్పంచ్ ఇంటికి పోయి ఏడుస్తాడు. గెలిచిన వాడికి, ఓడిపోయిన వాడికి అంతే తేడా

## మా ప్రమేయం లేకుండానే ఉపసర్పంచ్ ఎన్నిక....

ఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు....



**రాజపేట డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** మా ప్రమేయం లేకుండానే, మమ్ములను సంప్రదించకుండానే ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, దౌర్జన్యంగా ఉపసర్పంచ్ ఎన్నిక చేశారని వార్డు సభ్యులు ఎన్నికల అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బంధువుల వార్డు సభ్యులు మాట్లాడుతూ బిజెపి నుండి నలుగురు వార్డు సభ్యులు, ఇండిపెండెంట్ అభ్యర్థి గా గెలుపొందిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తమకు ఏమాత్రం సమాచారం లేకుండానే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించారని ఆరోపించారు. వెంటనే విచారణ చేయాలని వార్డు సభ్యులు మర్ల శ్రీను, గొల్లూరు పుష్ప, ముక్క శ్రీధర్, పుట్ట చంద్రశేఖర్, గోపగాని వెంకటేశం, శీలం గాలమ్మలు కోరారు. వెంటనే విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే న్యాయస్థానాలను ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు....

## మూడో విడతల గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల....



**ఆలేరు డిసెంబర్ 17.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడో విడుదల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను బుధవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అభినందించారు. ప్రతిపక్షాల వ్యక్తులను చిత్తు చేస్తూ, ప్రజల మద్దతుతో విజయం సాధించడం శుభ పరిణామం అని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు....

## రాజు అండ్ రాజు అసోసియేట్స్ కు లక్షల రూపాయలను దోచిపెడుతున్న అధికారులు,...

పాలకవర్గానికి అందుతున్న ముడుపులు....

కోట్లకు పడగలెత్తుతున్న ఎండి కృష్ణ, ఇతర అధికారులు....

పాలకవర్గం సమావేశంలో చర్చించాలి....

రైతుల డిమాండ్....

**రాజపేట డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** నార్మాక్స్ యూనియన్ 192 వ పాలకవర్గ సమావేశం గురువారం నాడు హైదరాబాదులోని హయత్ నగర్ మదర్ డైరీ కార్యాలయంలో జరుగుతుండగా పలు మోసాలు, కుంభకోణాలపై పాలకవర్గం చర్చించి, పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించే విధంగా తీర్మానాలు చేయాలని పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం నాడు పలువురు రైతులు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. స్కిమ్డ్ పాలపొడి కొనుగోలు, స్కిమ్డ్ పాల విక్రయం కేవలం రాజు అండ్ రాజు అసోసియేట్స్ కు కట్టబెట్టడం వెనక ఎండి, పాలకవర్గం కుట్రగుందని అనుమానం వ్యక్తం చేశారు. అధికారులు, పాలకవర్గం వ్యక్తిగత కమిషన్ల కోసం డైరీ ని మోసంతో అప్పుల్లోకి, నష్టాల్లోకి నెట్టు వేస్తున్నారని ఆరోపించారు. రైతుల విక్రయించిన పాల బకాయి బిల్లులు సకాలంలో చెల్లించకుండా, రాజకీయాలు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు, పాలకవర్గం స్పందించి, డైరీ ని అప్పుల భూమిలో నుండి రక్షించి, పాటి రైతుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు....

## మోట కొండూరు సర్పంచ్ గా జయమ్మ శ్రీనివాస్ విజయం



**మోటకొండూర్ డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ విజయకేతనం ఎగరవేశారు. ఆమె తన ప్రత్యర్థి (బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన) పై 1000 ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకు అధికంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు...

## సర్పంచు, వార్డు సభ్యులను సన్మానించిన ప్రభుత్వ విప్



**రాజపేట డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని వసంతపురం గ్రామ పంచాయతీకి జరిగిన ఎన్నికలలో సర్పంచ్ గా ఎన్నికైన మెండు రత్నమాల ఆధ్వర్యంలో బుధవారం నాడు ఉపసర్పంచ్ గుల్లపల్లి రాజు, వార్డు సభ్యులు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ రాములమ్మ, మాధవి, గంధ మల్ల కవిత, ములకలపల్లి రమేష్ లు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించి, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బసంతపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వసంతపురం గ్రామ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి కృషిచేసిన మెండు భాస్కర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి, మిఠాయిలు తినిపించారు....

## సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహణ...

ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి



**మణుగూరు,డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని విప్పలగుంపులో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ మాట్లాడుతూ...సర్వ మానవాళి శ్రేయస్సుకోసం ఏసుక్రీస్తు బోధించిన సందేశాలను వివరించారు. మానవాళి రక్షణ కోసం దేవుడు మానవ రూపంలో అవతరించి క్రీస్తుగా జన్మించారని తెలిపారు. క్రీస్తు బోధించిన ప్రేమ,క్షేమ,త్యాగ గుణాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి,సౌభ్రాతృత్వం కోసం ఏసుప్రభువు బోధించిన మార్గంలో నడవాలని,సన్మార్గాన్ని అనుసరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన జెతురం తండ గ్రామపంచాయతీ పాలకవర్గం....




**తుర్కపల్లి తంబర్ 17. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని జేతురామ్ తండా గ్రామపంచాయతీలో నూతనంగా విజయం సాధించిన గ్రామ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్, పాలకవర్గ సభ్యులు భూక్య శ్రీనివాస్ నాయక్, సునావత్ మంజుల రవి నాయక్, భూక్య నరేందర్ నాయక్, బద్రి నాయక్, బానోత్ విజయ నాయక్ లు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సన్మానించి గ్రామ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, కార్యనిర్వహక అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సునావత్ బాలు నాయక్, నాయకులు మహేందర్ నాయక్, భాస్కర్ నాయక్, నవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు....

## నేడు జరిగే సన్మాన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి....



**ఆలేరు డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...పాల్గొనే బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మీయ సమావేశం ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు మరియు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గారు మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## పడిపూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల



**ఆలేరు డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బుధవారం నాడు నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశాను. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో మహా పడిపూజను ఘనంగా నిర్వహించి, విజయవంతం చేశారు. కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప స్వామిని దర్శించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. భక్తులు స్వామియే శరణమయ్యప్ప అనే శరణుఘోషతో ఆలేరు పట్టణం భక్తిమయం అయింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మలదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## 22న నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి స్వీకరణ

జిల్లా ఎన్నికల అధికారి వెల్లడి...



**భువనగిరి డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 22న యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మూడు విడుదల లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి ప్రమాణ స్వీకారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతరావు చెప్పారు. బుధవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ మేరకు ఆయన స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు....

## పుతిపూరులోనూ హస్తం హవా....




**ఆలేరు డిసెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** ం నాడు గ్రామపంచాయతీ మూడోదశ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మధ్యాహ్నం పొంది గంట వరకు 80.8 శాతం ఓటింగ్ నమోదయింది. 3752 సర్పంచ్ స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. 28,410 వార్డులకు గాను 75 మంది పోటీలో నిలిచారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఎన్నికల లెక్కింపు ప్రారంభం అయింది. ప్రస్తుతానికి అధికార పార్టీని ఆదిత్యంలో ఉంది. మూడు విడతల పోటీలలో 12727 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 4,930 ఆదిక్యంలో ఉండగా, 2,453 మంది బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు, 479 మంది బిజెపి బలపరిచిన అభ్యర్థులు, ఒక వెయ్యి 1,249 మంది అభ్యర్థులు ఆదిత్యంలో ఉన్నారు. రెండు విడతలలో 60 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. మూడో విడతలను హస్తం పార్టీతే హవా కొనసాగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని దిలావర్పూర్, మాటూరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు....

## చలికాల వ్యాధులకు నారింజే సహజ రక్షణ: వైద్య నిపుణుల సూచన



**హైదరాబాద్ డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** చలికాలంలో విస్తృతంగా కనిపించే దగ్గు, జలుబు, జ్వరం, కఫం, గొంతు నొప్పి వంటి సీజనల్ వ్యాధులను తగ్గించుకోవడానికి నారింజ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నారింజలో సమృద్ధిగా ఉండే విటమిన్%-జ%, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా పనిచేస్తాయని తెలిపారు. అలాగే ఇందులో ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ వైరల్ లక్షణాలు శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయని స్పష్టం చేశారు. నారింజను తరచు తీసుకోవడం వల్ల గుండె సంబంధిత రోగాల ముప్పు కూడా తగ్గుతుందని, రక్త ప్రసరణ మెరుగుపడుతుందని వైద్యులు చెప్పుతున్నారు. అంతేకాకుండా, బరువు నియంత్రణకు కూడా నారింజ ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. చలికాలంలో మందులపై మాత్రమే ఆధారపడకుండా, సహజ ఆహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నిపుణులు ప్రజలకు సూచిస్తున్నారు.

## ఐపీఎల్‌కు కరీంనగర్ యువకుడు ఎంపిక



**కరీంనగర్ జిల్లా డిసెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** సైదాపూర్ మండలం వెన్నంపల్లికి చెందిన పేరాల అమన్‌రావు మంగళవారం అబుదాబిలో జరిగిన ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ.30 లక్షలకు ఎంపికయ్యాడు. టాప్ ఆర్డర్ అటాకింగ్ బ్యాట్స్‌మెన్ అయిన అమన్‌రావు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, అండర్-19, అండర్-23లో అద్భుత ప్రతిభ కనబరిచాడు. వేలంలో పాల్గొనేందుకు పాస్‌పోర్టు లేకపోవడంతో బండి సంజయ్ తక్షణమే స్పందించి పాస్‌పోర్టు జారీ చేయించారని సునీల్ రావు తెలిపారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559